ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

అమరావతి
గుంటూరు

శనివారం 6 జనవరి 2018 | 20 | 1, 2 ★



వైభవంగా మంగళ కలశ శోభాయాత్ర

అఖిల విశ్వగాయత్రి పరివార్ ఆధ్వర్యంలో జరగనున్న అశ్వమేధ గాయత్రి మహాయజ్ఞం సందర్భంగా శుక్రవారం మంగళగిరి పట్టణంలో వైభవంగా మంగళ కలశ శోభా యాత్ర నిర్వహించారు. మంగళగిరి దేవస్థానం నుంచి యజ్ఞ ప్రాంగణం ఎన్‌ఆర్‌ఐ వరకు యాత్ర సాగింది. 8



ప్రకృతి సేద్యానికి

శాస్త్రీయత

- ఇది సైన్స్‌లో భాగమే...
- మెరుగైన సమాజం కోసం కలిసి రావాలి
- శిక్షణ తరగతుల్లో సుభాష్ పాలేకర్

7

లే అవుట్లు ఇలా..



15

- ఆరు నెలల్లో ప్రతి ఎల్పీఎస్ జోన్‌లో కొంత అభివృద్ధి
- ఆయా పనులపై ఫెసిలిటేషన్ సెంటర్ల ద్వారా రైతులకు అవగాహన
- త్వరలోనే ఎల్పీఎస్ లేఅవుట్ల డిజైన్లకు ఆమోదం, పీఎంసీల నియామకం
- మార్చి 10లోగా ప్రతి ప్రభుత్వ హౌసింగ్ ప్యాకేజీల్లో స్టిల్ట్ శ్లాబ్ సిద్ధం
- మరిన్ని రిగ్‌లను సమకూర్చుకోవాల్సిందిగా నిర్మాణ సంస్థలకు ఆదేశాలు
- ఏప్రిల్ 15కల్లా సీఆర్డీయే ప్రాజెక్ట్ కార్యాలయ భవనం పూర్తి చేయాలి
- రాజధానిలో పేదలకు నిర్మించే గృహాల షెడ్యూల్ సమర్పించండి
- ఎల్పీఎస్ జోన్ల అభివృద్ధి, ప్రభుత్వ గృహ సముదాయాల నిర్మాణంపై శ్రీధర్ సమీక్ష



కిడ్నీ ఉదంతంపై

సందేహాలెన్నో?

- ధ్రువపత్రాలు జారీ చేసిన అధికారుల హడావుడి
- పోలీసుల అదుపులో ఒకరు.. మరొకరి కోసం గాలింపు
- అక్టోబరులో వెలుగుచూసినా ముందుకు సాగని దర్యాప్తు

సర్వమత సమైక్యత వర్ధిల్లాలి

- మతోన్మాదశక్తులను దేశం నుంచి తరిమి కొట్టాలి
- ముస్లిం మైనార్టీల భారీ శాంతి ర్యాలీ... తరలి వచ్చిన మహిళలు



16



- తాడేపల్లి పరిధిలో గ్రామీణ రోడ్ల పరిస్థితి ఇది..

రహదర్‌లు

- అధ్వాన రోడ్లపై అవస్థల ప్రయాణం
- భయంగొల్పుతున్న గ్రామీణ రహదారులు
- గోతులతో ప్రమాదాలకు నెలవు
- మూణ్ణాళ్ల ముచ్చటగా మరమ్మతులు

తూలుతూ.. తోలొచ్చు

- మద్యం తాగే డ్రైవర్లపై ఆర్టీసీ కరుణ
- బ్రీత్ ఎనలైజర్‌లో 29 పాయింట్లున్నా ఓకేనట
- మారిన నిబంధనలతో ఊతం
- యాజమాన్యం నిర్ణయంపై ప్రయాణికుల్లో ఆందోళన

20 లో..



నాటక రంగంతో సమాజంలో గుర్తింపు

- పురస్కార గ్రహీత పాటిబండ్ల ఆనందరావు

19

నిస్వార్థసేవ చేయాలంటే ప్రభుత్వ ఉద్యోగాల్ని ఎంచుకోండి

- ఏపీపీఎస్సీ చైర్మన్ డాక్టర్ పిన్నమనేని ఉదయభాస్కర్

6

11న మెగా గ్రౌండింగ్ మేళా

- బ్యాంకర్లు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశాలు

16

మన హాస్పటల్ స్పెషాలిటీ





హెచ్ఐవీ బాధితులకు..

భరోసా

● గుంటూరు ఏఆర్‌టీ సెంటర్‌లో చక్కటి సేవలు
● ఫస్ట్‌లైన్‌తోపాటు సెకండ్, థర్డ్‌లైన్ చికిత్సలు
● చికిత్సలతోపాటు రూ.వెయ్యి ఫించన్ కూడా

గుంటూరు ప్రభుత్వ సమగ్రాస్పత్రి ఆవరణలోని ఎయిడ్స్ చికిత్స కేంద్రం 'ఏఆర్‌టీ ప్లస్ సెంటర్' బాధితులకు చక్కటి వైద్యసేవలు అందిస్తోంది. ఈ సెంటర్‌లో సుమారు ఆరు వేల మంది ఎయిడ్స్‌తో జీవించేవారు యాంటీ రెట్రోవైల్ థెరపీ చికిత్సలు పొందుతున్నారు. జిల్లా మొత్తానికి ఇది ఏఆర్‌టీ ప్లస్ థెరపీ సెంటర్‌గా సేవలు అందిస్తోంది. ఫస్ట్ లైన్ ఏఆర్‌టీ మందులు విఫలమైన రోగులకు ఈ కేంద్రంలో సెకండ్ లైన్‌థెరపీ చికిత్సలు ప్రారంభిస్తారు. ఇవి కూడా విఫలమైన రోగులకు థర్డ్ లైన్ ఏఆర్‌టీ థెరపీకి సిఫార్సు చేస్తారు.

గుంటూరు (మెడికల్), జనవరి 5 : గుంటూరు జీజీహెచ్‌లో 15 ఏళ్ల కిందట ప్రారంభించిన ఈ ఎయిడ్స్ చికిత్స కేంద్రం బాధితుల సేవలో తనవంతు పాత్ర పోషిస్తోంది. హెచ్ఐవీ పాజిటివ్ వ్యక్తులు ఇక్కడ వైద్యచికిత్సలతో చక్కటి ఆరోగ్యం సంతరించుకొంటున్నారు. తద్వారా వీరు సాధారణ జనజీవన స్రవంతిలో కలిసిపోయి తమ దైనందిత కార్యక్రమాలు చేసుకొనేందుకు భరోసా కల్పిస్తోంది. గతంలో సీడీ-4 కౌంట్ 400 కంటే తక్కువగా ఉండే వారికి ఎయిడ్స్ చికిత్సలు ప్రారంభించేవారు. మారిన మార్గదర్శకాలతో నేడు హెచ్ఐవీ పాజిటివ్ అని తెలియగానే వెంటనే ఏఆర్‌టీ థెరపీ ప్రారంభిస్తున్నారు. దీనివల్ల బాధితులు శారీరకంగా బలహీనంగా మారక ముందే వైద్యచికిత్సలు లభిస్తున్నాయి. ఫలితంగా బాధితులు మందులు వాడుతూ ఆరోగ్యంగా తమ దైనందిన కార్యక్రమాల్లో పాల్గొనవచ్చని వైద్యవర్గాలు చెబుతున్నాయి.

● రక్తపరీక్షలు.. వెంటనే ఫలితాలు

ప్రభుత్వాస్పత్రిలో ఓపీ విభాగంలోని 11వ నెంబరు వార్డులో (వాలంటరీ కౌన్సెలింగ్ అండ్ టెస్టింగ్ సెంటర్) హెచ్ఐవీ/ఎయిడ్స్ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తారు. పరీక్షలు చేసిన రోజే పరీక్ష నివేదికలు అందజేస్తారు. వ్యక్తికి హెచ్ఐవీ సోకినట్లు నిర్ధారణ అయితే వెంటనే ఏఆర్‌టీ చికిత్సల కోసం ఎయిడ్స్ చికిత్స కేంద్రానికి సిఫార్సుచేస్తారు. ఈ కేంద్రంలో ముందుగా బాధితులకు రిజిస్ట్రేషన్



జీజీహెచ్‌లో చికిత్స కేంద్రం

చేస్తారు. బాధితులు తమ ధ్రువీకరణ పత్రాలు అందజేయాల్సి ఉంటుంది. ఏఆర్‌టీ చికిత్సలు ప్రారంభించడానికి ముందు బాధితులకు సీడీ-4, కిడ్నీ, లివర్ ఫంక్షన్, హెపటైటిస్-బీ,సీ వంటి ఐదు రకాల పరీక్షలు చేయిస్తారు. ఏవైనా ఇన్‌ఫెక్షన్లు ఉంటే వాటిని చికిత్స చేసి తగ్గించిన తర్వాత ఏఆర్‌టీ వైద్యం ప్రారంభిస్తారు. ఇన్‌ఫెక్షన్లను తగ్గించకుండా ఎయిడ్స్ చికిత్సలు చేస్తే ఇమ్యునో రీకాన్సుస్టిట్యూట్ ఇన్‌ఫ్లమేటరి సింద్రోమ్ (ఐరిస్) అనే సమస్య ఏర్పడి బాధితులు అనారోగ్యానికి గురవుతారు. దీనిని నివారించేందుకు ఇతర ఇన్‌ఫెక్షన్లు లేవని నిర్ధారించాక, ఏఆర్‌టీ చికిత్స మొదలుపెడతారు. ఒకసారి ఏఆర్‌టీ చికిత్సలు ప్రారంభిస్తే జీవితాంతం వీటిని కొనసాగించాలి.

● కౌన్సెలింగ్ సేవలు ముఖ్యం...

ఎయిడ్స్ చికిత్స కేంద్రంలో సీనియర్ మెడికల్ ఆఫీసర్, ఇద్దరు మెడికల్ ఆఫీసర్లు, స్టాఫ్ నర్స్, కౌన్సెలర్లు, ల్యాబ్ టెక్నీషియన్, డేటా మేనేజర్ పని చేస్తుంటారు. ఏఆర్‌టీ చికిత్సలు ప్రారంభించేందుకు ముందు, రోగులకు, వారి కుటుంబ సభ్యులకు మూడుసార్లు కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. మందులు వాడాల్సిన ఆవశ్యకత, తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరిస్తారు. చికిత్సలు మధ్యలో మానేయకుండా వాటిని కొనసాగించాల్సిన ఆవశ్యకత వివరిస్తారు. బాధితులు డిప్రెషన్‌కు గురికాకుండా నివారించేందుకు ఈ కౌన్సెలింగ్ ఉపయోగపడుతుంది. చికిత్స వాడుతున్న బాధితులకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి సీడీ-4 పరీక్షలు చేస్తారు. చికిత్సలకు రోగ నిరోధక వ్యవస్థ ఏ విధంగా స్పందిస్తుందో వీటి ద్వారా తెలుస్తుంది.

● కమిటీ సూచనలు...సలహాలు !

ఎయిడ్స్ చికిత్స కేంద్రంలో ప్రతి వారం, పది రోజులకు క్లినికల్ ఎక్స్‌పర్ట్ ప్యానల్ సభ్యులు సమావేశమై అవసరమైన కేసులపై చర్చిస్తారు. ఈ కమిటీలో జనరల్ మెడిసిన్, పీడియాట్రిక్, డెర్మటాలజీ, గైనకాలజీ విభాగాలకు చెందిన వైద్యనిపుణులు ఉంటారు. ఫస్ట్ లైన్ ఏఆర్‌టీ మందులు పనిచేయని బాధితుల వివరాలను పరిశీలిస్తారు. వీరికి ప్లాస్మా వైరల్ లోడ్ తదితర పరీక్షలను పరిశీలించి అవసరమైతే సెకండ్ లైన్ ఏఆర్‌టీ థెరపీకి సిఫార్సు చేస్తారు. ప్రస్తుతం ఆరు వేల మంది ఫస్ట్‌లైన్ ఏఆర్‌టీ చికిత్సల్లో ఉండగా, 500 మంది బాధితులు సెకండ్‌లైన్ థెరపీలో ఉన్నారు. ఇవి కూడా పని చేయని బాధితులను థర్డ్ లైన్ ఏఆర్‌టీకి సిఫార్సు చేస్తారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సంబంధించి హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిని నోడల్ సెంటర్‌గా ఎంపిక చేశారు. థర్డ్ లైన్ అవసరమైన రోగులను గాంధీ ఆసుపత్రికి పంపుతారు.

● 4744 మందికి పెన్షన్ సౌకర్యం...

జిల్లాలో అందుబాట్లో ఉన్న ఆరు ఎయిడ్స్ చికిత్సా కేంద్రాల్లో ఏఆర్‌టీ థెరపీ పొందుతున్న 4744 మంది ఎయిడ్స్ బాధితులకు ప్రతి నెల రూ.1000 ఫించను పొందుతున్నారు. ఏఆర్‌టీ చికిత్సలు పొందుతూ ఆరు నెలలు దాటిన వారిని ఫించను కోసం సిఫార్సు చేస్తారు. ప్రభుత్వం అందజేసే నగదుతో బలవర్ధకమైన ఆహారం తీసుకొనేందుకు బాధితులకు ఉపయోగపడుతుంది. చాలా మంది బాధితులు ప్రభుత్వాస్పత్రుల్లో ఎయిడ్స్ చికిత్సలు పొందుతున్నప్పటికీ సామాజిక వివక్ష కారణంగా ఫించను తీసుకొనేందుకు ముందుకురావడం లేదు. హెచ్ఐవీ/ఎయిడ్స్‌తో జీవించే వారికి అంత్యోదయ అన్నయోజన పథకం కార్డులు అందజేస్తున్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణ సదుపాయం అందిస్తున్నారు. బాధితులకు న్యాయపరమైన సాయం కోసం ఉచితంగా లాయర్ సేవలను అందిస్తున్నాయి. మహిళా శిశు సంక్షేమ శాఖ హెచ్ఐవీ పాజిటివ్ పిల్లలకు చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ నుంచి ప్రతి నెల రూ.500 చదువు కోసం అందజేస్తుంది.



ఆందోళన కలిగిస్తున్న డ్రాపౌట్స్ సంఖ్య

● ఏఆర్‌టీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రభాకరరావు



డాక్టర్ ప్రభాకరరావు

గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో ఎయిడ్స్ చికిత్సలు మధ్యలో మానేస్తున్నవారి సంఖ్య ఆందోళన కలిగిస్తోందని ఏఆర్‌టీ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తమలపాకుల ప్రభాకరరావు తెలిపారు. క్రమం తప్పకుండా బాధితులు ఏఆర్‌టీ చికిత్సలు వాడితే శరీరంలో హెచ్ఐవీ వైరస్ పెరగదని ఆయన వివరించారు. ప్రతిరోజూ రాత్రి ఒక ట్యాబ్లెట్ వేసుకొంటే సరిపోతుందని, చికిత్స ఇంత సులువుగా ఉన్నా పలువురు బాధితులు చికిత్సలను మధ్యలోనే మానేస్తున్నారని ఆయన వివరించారు. 30శాతం మంది బాధితులు డ్రాపౌట్స్‌గా నమోదు కావడం ఆందోళన కలిగిస్తోందన్నారు. డ్రాపౌట్ బాధితుల వివరాలను హెచ్ఐవీ పాజిటివ్ నెట్‌వర్క్ సభ్యులకు ఇచ్చి వారిని తిరిగి జీజీహెచ్‌లో చికిత్సలకు తెచ్చేలా వైద్యాధికారులు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం జిల్లాలో విహాన్ అనే ప్రాజెక్ట్‌ను అమలు చేస్తున్నట్లు డాక్టర్ ప్రభాకరరావు తెలిపారు.



● సదస్సులో జ్ఞాపిక అందుకుంటున్న డాక్టర్ నాగేశ్వరమ్మ

చికిత్సలు మరింత సులువు!

● ఇంజెక్షన్‌ల రూపంలో ఏఆర్‌టీ మందులు
● నాలుగు వారాలకు ఒక ఇంజెక్షన్‌తో సరి

ఎయిడ్స్ వైద్య చికిత్సలు మరింత సులువుగా మారనున్నాయి. ఇప్పటివరకు బాధితులకు యాంటీ రెట్రోవైరల్ థెరపీ (ఏఆర్‌టీ) మందులను ట్యాబ్లెట్ల రూపంలో చికిత్సకు వినియోగిస్తున్నారు. ఇకపై ఇవి ఇంజెక్షన్ల రూపంలో మార్కెట్‌లోకి రానున్నాయి. లాంగ్ యాక్టింగ్ ఏఆర్‌టీ ఇంజెక్షన్స్‌గా ఇవి దేశీయ ఔషధ మార్కెట్‌లోకి అడుగు పెట్టేందుకు రంగం సిద్ధమైంది. బాధితుల ఆరోగ్యస్థితిని బట్టి 4 వారాలకు /8 వారాలకు ఒక పర్యాయం ఇంజెక్షన్‌గా (ఒకేసారి రెండు ఇంజెక్షన్లు) ఇస్తారు. ప్రతిరోజూ మాత్రలు తీసుకోవాల్సిన అవసరం ఉండదు. నెలకు లేదా రెండు నెలలకు ఒకసారి ఇంజెక్షన్ తీసుకోడం ద్వారా బాధితులు పూర్తి ఆరోగ్యంగా జీవించే అవకాశం లభిస్తుంది. కొత్తగా హెచ్ఐవీ బారిన పడ్డవారికి స్టార్టింగ్ ప్యాక్ కింద ఏఆర్‌టీ ఇంజెక్షన్స్ ప్రారంభించేందుకు వైద్యవర్గాలు నిర్ణయించాయి. ప్రస్తుతం ఏఆర్‌టీ చికిత్సలు పొందుతున్న బాధితులు కూడా వైరల్ లోడ్ బాగా నియంత్రణలో ఉన్న వారికీ ఈ ఇంజెక్షన్స్‌ను ఇవ్వొచ్చని.. గుంటూరు ప్రభుత్వ సమగ్రాస్పత్రి చర్మ, సుఖవ్యాధుల వైద్య విభాగాధిపతి డాక్టర్ ఎస్.నాగేశ్వరమ్మ తెలిపారు. మరో ఆరు నెలల్లో ఏఆర్‌టీ ఇంజెక్షన్లు మార్కెట్‌లోకి వస్తాయని ఆమె పేర్కొన్నారు. కోవెటా గ్రామిన్, డిల్‌ప్రివెలిన్ అనే రెండు రకాల ఏఆర్‌టీ మందులు ఇంజెక్షన్‌ల రూపంలో రానున్నట్లు చెప్పారు. 'హెచ్‌పీటీఎన్ 052' పేరిట ప్రపంచవ్యాప్తంగా 35 దేశాల్లో 215 ఆసుపత్రుల్లో నిర్వహించిన శాస్త్రీయ అధ్యయనంలో హెచ్ఐవీ పాజిటివ్ వ్యక్తులకు వెంటనే ఏఆర్‌టీ చికిత్సలు ప్రారంభిస్తే మెరుగైన ఫలితాలు ఉంటాయని నిర్ధారణ అయిందని డాక్టర్ నాగేశ్వరమ్మ తెలిపారు. ఈ చికిత్సలు ప్రారంభించే ముందు రోగుల్లో క్షయ, ఫంగల్ మెనింజైటిస్ వంటి జబ్బులు ఉండకూడదన్నారు. ఇవి ఉంటే వాటికి చికిత్సచేసిన తర్వాత ఏఆర్‌టీ చికిత్సలు ప్రాంభించాలని ఆమె సూచించారు. యాంటీ రెట్రోవైరల్ థెరపీ వాడుతూ వైరల్ లోడ్ తక్కువగా ఉన్న వారికి త్రీ డ్రగ్ కాంబినేషన్‌ను తగ్గించి డ్యుయల్ డ్రగ్ కాంబినేషన్‌లోకి వెళ్లవచ్చని అంతర్జాతీయ అధ్యయనాలు వెల్లడించినట్లు ఆమె తెలిపారు.

ద్విచక్ర వాహనాలు అపహరిస్తున్న నిందితుడి అరెస్టు

గుంటూరు, జనవరి 5 : ద్విచక్ర వాహనాలు అపహరిస్తున్న పెదకాకాని మండలం తక్కెళ్ళపాడుకు చెందిన అంబటి హరిబాబును సీసీఎస్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి నుంచి నాలుగు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు శుక్రవారం సీసీఎస్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సీసీఎస్ స్టేషన్‌లో వివరాలు వెల్లడించారు. మాయాబజారు సెంటర్‌లో హరిబాబు అనుమానాస్పదంగా తిరుగుతుండగా సీసీఎస్ ఏఎస్ఐ కృష్ణమూర్తి, కానిస్టేబుల్ సాగర్, పాతగుంటూరు ఏఎస్ఐ షేక్ అస్లామ్ నిందితుడిని అదుపులోకి తీసుకుని వాహనాలు స్వాధీనం చేసుకున్నారు.



నిందితుడి వివరాలు తెలుపుతున్న సీఐ రత్నస్వామి

సెల్‌ఫోన్ చోరీ చేశాడని హత్య

● మిస్టరీ వీడిన హత్య కేసు

గుంటూరు(సంగడిగుంట), జనవరి 5: తురకపాలెం వద్ద బుధవారం హత్యకు గురైన కారంపూడికి చెందిన ఇరిగిబండ్ల రామాంజనేయులు కేసును పోలీసులు ఛేదించారు. రామాంజనేయులు తండ్రి రామస్వామి ఒంటరిగా గుంటూరు స్వర్ణభారతి నగర్‌లో పదేళ్లుగా ఉంటున్నాడు. కారంపూడిలోనే తల్లి వద్ద ఉంటున్న రామాంజనేయులు అక్కడ చిల్లర దొంగతనాలకు అలవాటుపడి పలుమార్లు జైలుకు వెళ్లి వచ్చాడు. మూడు నెలలుగా తండ్రితో ఉంటున్నాడు. స్వర్ణభారతి నగర్‌లో మణికంఠ క్యాటరింగ్స్ పేరుతో హోటల్ నడుపుతున్న పలకలూరుకు చెందిన గాజుల శ్రీనివాసరావుకు నాగరాజు అనే వ్యక్తి సప్లయర్లను పంపుతాడు. ఈ సప్లయర్‌లలో ఒకడిగా రామాంజనేయులు చేరాడు. వారి వద్ద పని చేస్తుండగా శ్రీనివాసరావు సెల్ పోయింది. దీంతో అనుమానంతో రామాంజనేయులను ఓర్సు నాగరాజు, వంట మాస్టర్ శ్రీను, మస్తాన్, కృష్ణుడు, వెంకటప్పయ్య అర్జున్‌కుమార్, శీలంవారివీధికి చెందిన కుంచాల రవి, మిద్దె బాలస్వామిలు బుధవారం గోరంట్ల సమీపంలోని ఓ ఖాళీ ప్రదేశానికి తీసుకెళ్లి కొట్టారు. అతడు మృతి చెందాడని తురకపాలెం రోడ్డులో పడేసినట్లు నల్లపాడు పోలీసుల విచారణలో తేలినట్లు సమాచారం.



ధ్యానంతో పరిపూర్ణ ఆరోగ్యం : పత్రీజీ

తాడేపల్లి టౌన్, జనవరి 5: ధ్యానులకు శ్వాస మీద ధ్యాస అవసరమని ప్రపంచ పిరమిడ్ ధ్యానకేంద్రాల వ్యవస్థాపకుడు బ్రహ్మర్షి పత్రీజీ అన్నారు. శుక్రవారం తాడేపల్లి సుందరయ్యనగర్ కృష్ణానది తీరంలో నిర్మించిన మానససరోవర ధ్యాన ఆశ్రమం 5వ వార్షికోత్సవాల్లో పత్రీజీ హాజరై సంగీత ధ్యానం చేశారు. పత్రీజీ మాట్లాడుతూ ధ్యానం తో ఏకాగ్రత, పరిపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు. ఫ్లూట్‌తో సంగీత ధ్యానం నిర్వహించారు. ఆశ్రమ వ్యవస్థాపకుడు కళ్ళం రామిరెడ్డి మాట్లాడుతూ ప్రతి నెలా పౌర్ణమి, అమావాస్య రోజులలో ఉచిత జ్ఞాన శిక్షణతో పాటు సత్సంగాలు నిర్వహిస్తున్నామని చెప్పారు.

గృహకల్ప దారిలో.. అందరికీ ఇళ్లు

- తొలిదశ తరువాత మలిదశలేని రాజీవ్ గృహకల్ప
- అందరికీ ఇళ్లు కింద 2,592 మందికి గృహాలు మంజూరు
- ఎంపిక చేసిన స్థలం 1,664 ఇళ్లకేనంటున్న సీఆర్‌డీఏ
- తేలని మిగిలిన 928 మంది భవితవ్యం

మంగళగిరి: అందరికీ ఇళ్లు పథకం మళ్లీ గృహకల్ప దారి పట్టింది. 2007లో గృహకల్ప కోసం వేయి మందికిపైగా దరఖాస్తు చేసుకోగా వారిలో 500 మందికే గృహాలను నిర్మించి ఇచ్చారు. మిగిలిన వారికి మొండిచేయే మిగిలింది. ఇపుడు కూడా కఠినమైన నిబంధనల కారణంగా అందరికీ ఇళ్ల కోసం ఎంపిక చేసిన స్థలం చాలడం లేదంటున్నారు. 2,592 గృహాలకుగాను 1,664 మందికే గృహాలు నిర్మించడం వీలవుతుందని లెక్కచెబుతున్నారు. ఈ పరిస్థితులలో మిగిలిన 928 మంది భవితవ్యం తేలకుండా ఉంది. అసలు 1,664 మందిని ఏ ప్రాతిపదికన ఎంపిక చేయాలో అర్థంకావడం లేదని మునిసిపల్ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఈ విపత్కర పరిస్థితి వార్డు కౌన్సిలర్లకు పెద్ద తలనొప్పిగా మారనుంది. ఎంకి పెళ్లి సుబ్బి చావుకు అన్నట్టు.. వారికిది అగ్ని పరీక్షగా పరిణమించింది.

ముఖ్యమంత్రి మంగళగిరి నియోజకవర్గంలోనే నివాసముంటున్నారు. సచివాలయం మంగళగిరి పక్కనే ఉంది. అయినా కీలక సమస్యలేవీ ప్రభుత్వం దృష్టికి వెళ్లడం లేదు. నియోజకవర్గంలో ఏ ఒక్క ప్రధాన సమస్యకూ పరిష్కారం దొరకడం లేదు. ప్రస్తుతం మంగళగిరి పట్టణం ఎదుర్కొంటున్న కీలకమైన సమస్య అందరికీ ఇళ్లు పథకం. ఈ పథకం వచ్చి మూడేళ్లు కావొస్తున్నా మంగళగిరి పట్టణంలో మాత్రం పథకం తీరు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. పథకానికి అడుగడుగునా అడ్డంకులే. ఈ అడ్డంకులను ఛేదించి పథకాన్ని పట్టాలెక్కించే నాథుడే కరవయ్యారు. ప్రధానంగా స్థల సమస్య ఎంతకూ వదలడం లేదు. మంగళగిరి ప్రాంతంలో స్థలాలు అందుబాటులో ఉన్నా వాటిని వినియోగించుకోవడానికి నిబంధనల పేరుతో ప్రభుత్వాధికారులే అడ్డం పడుతున్నారు. ప్రభుత్వ యంత్రాంగం మొత్తం మంగళగిరి పరిసరాల్లోనే కేంద్రీకృతమై ఉన్నా స్థల సమస్య మాత్రం తెగని సమస్యగా పరిణమించింది.

పట్టణంలో పది వేలకు పైగా కుటుంబాలు అద్దెలకు నివశిస్తున్నాయి. వీరందరూ.. అందరికీ ఇళ్ల పథకం కింద సొంతిళ్లను పొందేందుకు దరఖాస్తు చేసుకోగా అధికారులు 5,250 మందిని అర్హులుగా తేల్చారు. కానీ పథకం కింద మంగళగిరికి 2,592 గృహాలు మాత్రమే మంజూరయ్యాయి. వీరికైనా ఇళ్లు నిర్మించి ఇస్తారనుకుంటే స్థలం సమస్య తేలడం లేదు. ఇటీవల గృహకల్ప కింద మిగిలి ఉన్న 17 ఎకరాలను పథకం కోసం ఖరారు చేసి సీఆర్‌డీఏకు ప్రతిపాదించారు. రివైజ్డ్ లేఅవుట్లు, అదీ ఇదీ అంటూ అనేక సిగపట్లు పడ్డాక చివరికి ఆ స్థలంలో 1,664 మందికి మాత్రమే గృహాలు నిర్మించి ఇవ్వడం సాధ్యపడుతుందని సీఆర్‌డీఏ లెక్క తేల్చింది. ఆ మేరకు లేఅవుట్‌ను కూడా ఆమోదించింది.

ఎంపిక చేసిన 17 ఎకరాల స్థలంలో పది శాతం స్థలం 1.7 ఎకరాలు రిజర్వుడు స్థలం పోనూ మిగిలిన 15.3 ఎకరాలలో 60 అడుగులు, వంద అడుగుల రహదారులతో అందరికీ ఇళ్లు కాలనీ రూపుదిద్దుకుంటుంది. పథకం మార్గదర్శకాల ప్రకారం జీ+3 బ్లాకులను మాత్రమే నిర్మించాల్సి ఉంది. అంటే అంతస్తుకు ఎనిమిదేసి ఫ్లాట్ల వంతున ఒక్కో బ్లాకుకు 32 ఫ్లాట్లను నిర్మించవచ్చు. ఇలా మొత్తం 52 బ్లాకులను మాత్రమే నిర్మించవీలవుతుందని సీఆర్‌డీఏ స్పష్టం చేసింది. దీని ప్రకారం మొత్తం 1,664 ఫ్లాట్‌లు మాత్రమే వస్తాయి. కానీ మంగళగిరికి 2,592 ఫ్లాట్‌లు మంజూరయ్యాయి. ఇంకా 928 మంది దరఖాస్తుదారులు మిగిలిపోతారు. సీఆర్‌డీఏ ఆమోదించిన లేఅవుట్ ప్రకారం సొంతిళ్లు లభించే అవకాశాలు లేవు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో అదృష్టవంతులయ్యే 1,664 మందిని ఏ ప్రాతిపదికన ఎంపిక చేయాలో అవగతం కాకుండా ఉంది. ఫ్లాట్‌లు చేతికిరాని 928 మంది దురదృష్టవంతులను ఎలా సమాధానపరచాలో తెలియని పరిస్థితి.

అందరికీ ఇళ్ల భవితవ్యం ఇదే అయితే పట్టణంలో గందరగోళం నెలకొనే అవకాశాలున్నాయి. గతంలో రాజీవ్ గృహకల్ప కోసం వేయిమందికిపైగా దరఖాస్తు చేసుకోగా అప్పట్లో తగినంత స్థలం ఉన్నప్పటికీ ప్రభుత్వం దశలవారీ పేరుతో 500 మందికి మాత్రమే గృహాలను నిర్మించి రెండో దశ లేకుండా ఫైలు చుట్టేసింది. ఆ అనుభవాన్ని ఇపుడు పట్టణ ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. పట్టణంలో అర్హులైన దరఖాస్తుదారుల సంఖ్యే ప్రభుత్వ లెక్కల ప్రకారం 5వేల మందికిపైగా ఉంటే మంజూరైన 2,592 గృహాలను నిర్మించలేక చేతులెత్తేయడం ఆత్మహత్యాసదృశంగా ఉంది.

మిగిలిపోతున్న 928 మందికి గృహాలను నిర్మించేందుకు వేరే ప్రత్యామ్నాయ స్థలాలను వెదకాలని ప్రభుత్వ పెద్దలు స్థానిక నేతలకు ఉచిత సలహాలు ఇస్తున్నట్టు భోగట్టా! పట్టణంలో రత్నాల చెరువు ఏరియా సర్వేనెం. 132లో యాభైకు పైగా ఎసైన్డు స్థలం ఖాళీగా ఉంది. అమరావతి టౌన్‌షిప్ ఏరియాలో ఖాళీగా ఉన్న మరో వందెకరాలు సీఆర్‌డీఏ స్వాధీనంలో కళ్లెదుట కనబడుతూనే ఉంది. ఈ రెండు ప్రాంతాలలో ఏదోకదానిని ప్రభుత్వ పెద్దలు ఎంపిక చేసి అందరికీ ఇళ్లు ఇప్పించేవిధంగా కృషి చేస్తే దీర్ఘకాల సమస్యకు స్వాంతన చేకూరినట్టవుతుంది.



అందరికీ ఇళ్ల పథకం కోసం ఎంపిక చేసిన స్థలమిదే..

జన్మభూమి - మా ఊరు

సమస్యల పరిష్కార వేదిక జన్మభూమి



రేషన్‌కార్డులు అందజేస్తున్న జడ్పీటీసీ ఆకుల జయసత్య తదితరులు

మంగళగిరి రూరల్, జనవరి 5: గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించుకునేందుకే జన్మభూమి కార్యక్రమమని జడ్పీటీసీ ఆకుల జయసత్య అన్నారు. మండలంలోని నూతక్కిలో శుక్రవారం జరిగిన జన్మభూమి-మా ఊరు సభలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ప్రజా సమస్యలను తెలుసుకునేందుకే సభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గ ప్రత్యేకాధికారి, ఆత్మ పీడీ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు సమాచారం సకాలంలో చేరవేయాలన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపై స్థానికులు అర్జీలు అందజేశారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేశారు. సర్పంచ్ గోపిరెడ్డి, తహసీల్దార్ వసంతబాబు, వైస్ ఎంపీపీ ఉపాధ్యక్షుడు మొసలి ఫకీరయ్య, మండల ప్రత్యేకాధికారి భాగ్యలక్ష్మి, ఈవోపీఆర్డీ రవికుమార్, ఎంఈవో విల్సన్ వినోద్, అధికారులు పాల్గొన్నారు.

వడ్డేశ్వరంలో స్వచ్ఛభారత్ ర్యాలీ



విద్యార్థుల ర్యాలీ

తాడేపల్లి, జనవరి 5: మండలంలోని వడ్డేశ్వరం జడ్పీ హైస్కూల్ విద్యార్థుల ఆధ్వర్యంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విద్యార్థులు గ్రామంలో స్వచ్ఛభారత్ ర్యాలీ నిర్వహించారు. విద్యా వికాసం సందర్భంగా విద్యార్థులకు పాటలు, నృత్యాలు, వ్యాసరచన, డిబేటింగ్, బృంద చర్చల పోటీలు నిర్వహించారు. కార్యక్రమాల్లో స్మార్ట్ విలేజ్ పార్ట్‌నర్ కత్తిక మల్లికార్జునరావు, హెచ్‌ఎం కె.కాంతారావు, ఈవో అమరేష్, ఉపాధ్యాయులు కాకుమాను జోజప్ప, సాయిబాబు, నాంచారయ్య, రమణమ్మ, బుజ్జిబాబు, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు. తాడేపల్లి పట్టణంలోని సీతానగరంలో మాగంటి అన్నపూర్ణాదేవి ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు శుక్రవారం స్వచ్ఛతే సేవ ర్యాలీ నిర్వహించారు. హెచ్‌ఎం పి.లక్ష్మి, ఉపాధ్యాయులు అనిత, నాగలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజలందరికీ యజ్ఞఫలాలు అందాలి

- టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గంజి చిరంజీవి

మంగళగిరి రూరల్, జనవరి 5: భారతదేశ ప్రజలందరికీ యజ్ఞఫలాలు అందాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గంజి చిరంజీవి ఆకాంక్షించారు. మండలంలోని చినకాకాని ఎన్‌ఆర్‌ఐ వైద్యకళాశాల ప్రాంగణంలో జరుగుతున్న అశ్వమేధ గాయత్రీ మహాయజ్ఞం యజ్ఞశాల వద్ద ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రజల మధ్య సత్సంబంధాలు బలపడడానికి యజ్ఞం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. యజ్ఞం 8వ తేదీ వరకు యజ్ఞం జరుగుతుందని, రెండు రాష్ట్రాలలో ని తెలుగు ప్రజలందరూ ఇటువంటి యజ్ఞాన్ని కనులారా వీక్షించాలని కోరారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండి, ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రపంచంలో అగ్రభాగాన నిలిపేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు గాయత్రి మాత ఆశీస్సులు ఉండాలని కోరారు. అశ్వమేధ గాయత్రీ మహాయజ్ఞంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రిని ఆహ్వానించామని తెలిపారు. కార్యక్రమంలో నరసింహస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి మండేపూడి పానకాలు, మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ మన్నెం రమేష్, గోవాడ రవి, మురళి తదితరులు పాల్గొన్నారు.



కలశ శోభాయాత్రలో పాల్గొన్న చిరంజీవి, జడ్పీటీసీ జయసత్య తదితరులు

సినిమా గైడ్

గోపాలకృష్ణ	జుమాంజి
వెంకటేశ్వర	ఒక్క క్షణం
విజయ	2కంట్రీస్
అన్నపూర్ణ	ఎంసీఏ
ఊర్వశి	హలో..

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 9985411231



డ్రెయిన్ల అసంపూర్తి నిర్మాణంతో ఇబ్బందులు

మంగళగిరి టౌన్, జనవరి 5: పట్టణంలోని ఆర్‌అండ్‌బీ బంగ్లా నుంచి ఎన్‌ఆర్‌ఐ ఆస్పత్రి వరకు నిర్మించ తలపెట్టిన డ్రెయిన్ పనులు అసంపూర్తిగా మిగిలాయని, దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో సమస్యను పాలకులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పట్టణంలోని 12, 13, 14 వార్డుల్లో శుక్రవారం జన్మభూమి సభలు నిర్వహించారు. సీకే బాలికల హైస్కూల్‌లో నిర్వహించిన జన్మభూమి సభలో 12వ వార్డు కౌన్సిలర్ సంకా బాలాజీగుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా టీడీపీ నాయకులు ఎండీ ఇబ్రహీం మాట్లాడుతూ ఏళ్లు గడిచినా పట్టణంలో మురుగు సమస్య పరిష్కారం కావడం లేదన్నారు. నాయకులు కొమ్మా లవకుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రుల రేషన్ కార్డులో పేరు తొలగించే ప్రక్రియను అధికారులే చేపట్టాలన్నారు. అనంతరం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, రేషన్ కార్డులు, చంద్రన్న బీమా చెక్కులు అందజేశారు. వార్డులో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 125 మంది అర్జీలు అందజేశారు. వైద్య శిబిరాల్లో 115 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. పాఠశాలల విద్యార్థులకు వక్తృత్వ, ముగ్గులు, ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో మునిసిపల్ చైర్మన్ గంజి చిరంజీవి 13వ వార్డు కౌన్సిలర్ షేక్‌బీబీ, 14వ వార్డు కౌన్సిలర్ వింజమూరి ఆషాబాల, కోఆప్షన్ సభ్యురాలు షేక్ అమీరున్నీసా, కమిషనరు ఎన్వీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

● సమస్య పరిష్కరించాలని

జన్మభూమి-మాఊరులో స్థానికుల వినతి


లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేస్తున్న గంజి చిరంజీవి తదితరులు

తాడేపల్లి పట్టణంలో..

తాడేపల్లి టౌన్, జనవరి 5: అమరారెడ్డినగర్‌లో మరుగుదొడ్లు కట్టించుకుంటామంటూ మొత్తుకుంటున్నా మంజూరు చేయడం లేదని, మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు శుక్రవారం 4వ వార్డులో జరిగిన జన్మభూమిలో ఆరోపించారు. మున్సిపల్ కమిషనర్ శివారెడ్డి, మాట్లాడుతూ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. పట్టణంలోని 4, 16, 17 వార్డులలో స్థానిక కౌన్సిలర్లు మేకా పావని, గోలి రూపలక్ష్మి, ఓలేటి రాముల అధ్యక్షతన జన్మభూమి మా ఊరు సభలు నిర్వహించారు. కార్యక్రమాల్లో చైర్‌పర్సన్ కొయ్యగూర మహాలక్ష్మి, ఈదులమూడి డేవిడ్‌రాజు, టీడీపీ నేతలు సుందరరావు యాదవ్, వెంకట్రావు, రామారావు, బాపిరెడ్డి, ఏడుకొండలు, మురళి తదితరులు పాల్గొన్నారు.

ప్రాతూరులో ప్రోటోకాల్ రగడ

తాడేపల్లి, జనవరి 5 : మండలంలోని ప్రాతూరులో శుక్రవారం నిర్వహించిన జన్మభూమి-మా ఊరు సభలో ప్రొటోకాల్ వివాదం చోటుచేసుకుంది. ఎంపీడీవో బాలూనాయక్ అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి సభలో మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి చిరంజీవి ప్రసంగిస్తారని ఎంపీడీవో చెప్పడంతో ఆయన మాట్లాడారు. అనంతరం వెసీపీకి చెందిన తాడేపల్లి ఎంపీపీ కత్తిక రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఏ ప్రొటోకాల్ హోదాలో చిరంజీవి మాట్లాడారని, తాడేపల్లి మండలంతో ఆయనకు సంబంధం ఏముందని ఆక్షేపించారు. ఈలోగా టీడీపీ నేత జ్యోతిబసు కల్పించుకొని చిరంజీవిపై వ్యాఖ్యలు తగదని అభ్యంతరం వ్యక్తం చేయగా టీడీపీ కార్యకర్తలు కూడా మద్దతుగా నిలిచారు. వైసీపీ వర్గీయులు కూడా పైకి లేవడంతో పరిస్థితి కొంత వేడి పుట్టించింది. ఇంతలో ఎంపీపీ రాజ్యలక్ష్మి తిరిగి ప్రసంగం ప్రారంభించడంతో వివాదం సద్దుమణిగింది. జడ్పీటీసీ దండమూడి శైలజారాణి, సర్పంచ్ మేరీరాణి, టీడీపీ నేతలు మనోజ్ కుమార్, కిరణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

'యార్డు పాలకవర్గ నియామకం ఏకపక్షం'

దుగ్గిరాల, జనవరి 5: దుగ్గిరాల యార్డు పాలకవర్గ నియామకంలో మండల పార్టీ నేతలతో సంబంధం లేకుండా నియోజకవర్గ ఇన్‌చార్జి ఏకపక్ష నిర్ణయం తీసుకున్నారని యార్డు మాజీ వైస్ చైర్మన్ మొవ్వా చంద్రశేఖరరావు విమర్శించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నూతన కమిటీ నియామకంపై పార్టీలో సీనియర్ నేతల నిర్ణయాన్ని తీసుకోవాలని, జిల్లా, నియోజకవర్గ నేతల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా పట్టించు కోలేదన్నారు. ఇంటింటికీ టీడీపీ విజయవంతంగా పూర్తి చేశామని తెలిపారు. ప్రధాన కార్యదర్శి యేమినేని కోటేశ్వరరావు మాట్లాడుతూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారికి పదవులిచ్చారని అన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు గూడూరు వెంకట్రావు మాట్లాడుతూ నియోజకవర్గ, జిల్లా నేతలు, యార్డు పాలక వర్గం ఎంపికలో భిన్నమైన రీతిలో వ్యవహరించారని, పార్టీ అభివృద్ధికి సమష్టిగా తోడ్పడేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. మండల, గ్రామపార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, సీనియర్ నేతలు,ర్తలు పాల్గొన్నారు.

ప్రయాణికుల హర్షం

దుగ్గిరాల, జనవరి 5: కరకట్టపై విజయ వాడ బస్సు సర్వీసును ఎట్టకేలకు ప్రారంభించారు. కేవలం 2.30 గంటల్లో రేపల్లె నుంచి విజయవాడకు చేరుకుంటుంది. కొల్లూరు, పెదకొండూరు, రామచంద్రపురం, చిర్రావూరు, మణిపాల్ హాస్పిటల్ మీదుగా విజయవాడ చేరుతుంది. బస్సు ఏర్పాటుపై కూలీలు, గ్రామీణ ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

● అధికారుల సందర్శన..


అశ్వమేధ గాయత్రీ యజ్ఞశాలలో రాష్ట్ర పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ కేఎస్ జవహర్‌రెడ్డి ప్రదర్శన శాలను ప్రారంభించిన అనంతరం ఆయనకు పర్యవేక్షకులు బ్రిడ్జ్ మోహన్‌గౌడ్, మన్నెం రమేష్, గోవాడ రవిలు వివరాలు తెలుపుతున్న దృశ్యం. - మంగళగిరి రూరల్

● సభ్యులకు సత్కారం..


మంగళగిరి శ్రీలక్ష్మీనృసింహస్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యుల పదవీకాలం ముగిసిన సందర్భాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఆలయ ముఖమండపంలో మండలి సభ్యులకు ఆత్మీయ సత్కారం జరుపుతున్న ఆలయ సిబ్బంది. కార్యక్రమంలో దేవస్థాన ఈవో మండెపూడి పానకాలరావు తదితరులు పాల్గొన్నారు.

- మంగళగిరి



[redacted] వార్తలు

సముద్ర తాబేళ్ల సంరక్షణకు చర్యలు



మల్లికార్జునరావుకు జ్ఞాపికను అందిస్తున్న డాక్టర్ సుప్రజ ధరణి

గుంటూరు, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): సముద్ర తాబేళ్ళ సంరక్షణకు అటవీ శాఖ చర్యలు తీసుకుంటున్నదనీ, మత్స్యకారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామనీ అటవీ శాఖ ముఖ్య సంరక్షణ అధికారి (పీసీసీసీఎఫ్) పి. మల్లికార్జునరావు తెలిపారు. శుక్రవారం అటవీ శాఖ ప్రధానకార్యాలయంలో ట్రీ ఫౌండేషన్ ప్రతినిధులతో నిర్వహించిన సమావే శంలో ఆయన మాట్లాడారు. అటవీ శాఖ, ట్రీ ఫౌండేషన్ సంయుక్త అధ్వర్యం లో సముద్రతీర ప్రాంతంలో జనవరి నుంచి మే వరకు తాబేళ్ళు గుడ్లు పెట్టే సమయంలో వాటిని రక్షించి సముద్రం లో వదలడానికి ఫౌండేషన్ ప్రతినిధులు కృషి చేయాలని కోరారు. తాబేళ్లను రక్షిస్తే సముద్ర జీవులన్నిటినీ కాపాడి నట్లేనని అన్నారు. తాబేళ్ళను చంపడం, వాటిని తినడం చట్ట ప్రకారం నేరమని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న ట్రీ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ డాక్టర్ సుప్రజా ధరణి మాట్లాడుతూ సముద్ర తాబేళ్ళ సంరక్షణకు అటవీ శాఖ పూర్తి సహకా రం అందిస్తోం దన్నారు. ఇప్పటి వరకు పదహారు లక్షల తాబేళ్ళ పిల్లలను సురక్షితంగా సముద్రంలోకి వదిలామని చెప్పారు. ఈ సీజన్‌లో రెట్టింపు సంఖ్య లో తాబేళ్ళ పిల్లలను సముద్రంలో వదల డమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.

లాంచీల నిర్వహణకు అనుమతులు తప్పనిసరి

విజయపురిసౌత్, జనవరి 5: లాంచీల నిర్వహణకు పోర్టు అథారిటీ అనుమతులు తప్పనిసరి అని పర్యాటక శాఖ వాటర్ ఫీట్ జీఎం సుదర్శనరావు అన్నారు. శుక్రవారం స్థానిక లాంచీ స్టేషన్‌ను సందర్శించి విలేకరులతో మాట్లాడారు. బోట్ల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కొత్త పాలసీని తీసు కొచ్చిందన్నారు. గుంటూరు, కృష్ణ, ప్రకా శం, నెల్లూరు, రాయలసీమ జిల్లాలు మచిలీపట్నం కేంద్రంగా, విశాఖ, విజ యనగరం, తూర్పు గోదావరి, పశ్చిమగో దావరి జిల్లాలు కాకినాడ కేంద్రంగా పోర్టు రిజిస్టరింగ్ అథారిటీ ఏర్పాటు చేశారన్నారు. ప్రస్తుత పాలసీ మార్చి 31తో ముగుస్తుందన్నారు. నూతన పాలసీలో బోట్ల నిర్వహణకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్, లైసెన్సులు మంజూరు చేయాలంటే బోట్లలో అన్ని సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. అనంత రం నాగసిరి, శాంతిసిరి లాంచీలను పరిశీలించి మరమ్మతు పనులపై డీవీ ఎం బాబ్జితో చర్చించారు. ఆయన వెంట లాంచీ యూనిట్ మేనేజర్ సూర్యచం ద్రరావు, పర్యాటక శాఖ ఏఈ శ్రీనివాస యాదవ్, అసిస్టెంట్ మేనేజర్ శివారెడ్డి, సూపర్‌వైజర్ భాస్కరరావు ఉన్నారు.

నిస్వార్థ సేవకే ప్రభుత్వ ఉద్యోగాన్ని ఎంచుకోండి

- ● ఏపీపీఎస్సీ చైర్మన్ డాక్టర్ పిన్నమనేని ఉదయభాస్కర్
- ● ఆర్వీఆర్ అండ్ జేసీలో ప్రారంభమైన యూత్ ఫెస్ట్



పోటీల్లో గెలుపొందిన విద్యార్థికి బహుమతి అందజేస్తున్న డాక్టర్ ఉదయభాస్కర్

గుంటూరు (విద్య) జనవరి 5: 'డబ్బు సంపాదించాలనుకుంటే సమాజంలో ఎన్నో మార్గాలున్నాయి... నిస్వార్థసేవ చేయాలను కునే యువత మాత్రమే ప్రభుత్వ ఉద్యోగాల్ని ఎంచుకోవాలి... లేకపోతే సమా జానికి వారివల్ల ఎంతో నష్టం జరుగు తుంది... ' అని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ క మిషన్ చైర్మన్ డాక్టర్ పిన్నమనేని ఉద యభాస్కర్ పేర్కొన్నారు. చౌడవరంలోని ఆర్వీఆర్ అండ్ జేసీ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ప్రారంభమైన జాతీయ స్థాయి యూత్‌ఫెస్ట్ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమానికి కళా శాల అధ్యక్షుడు డాక్టర్ కొండబోలు బసవపు న్నయ్య అధ్యక్షత వహించారు. ఉదయభా స్కర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం అయితే సమాజంలో జీవితానికి భద్రత ఉంటుందని, ఇదే సమయంలో పోటీ ప్రపంచాన్ని తట్టుకునే సత్తా యువతకు ఉండాలనీ అన్నారు. మెరుగైన జీవితాన్ని ఇచ్చిన ప్రభుత్వ ఉద్యోగంలో ఉండి డబ్బు సంపాదనే ధ్యేయంగా పనిచేయరాదనీ, ఇది సమాజానికి తీవ్ర నష్టం కలిగిస్తుందనీ ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న 900 గ్రూపు 2 ఉద్యోగాల భర్తీకోసం ఇచ్చిన నోటిఫికేషన్‌కు 6 లక్షలు దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. ఇందులో 45 వేల మంది మాత్రమే తుది పరీక్షలకు అర్హత సా. ధించారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలంటే ఎంత కృషి అవసరమో యువత గమనించాల న్నారు. యువత ఉన్నత స్థానాల్లోకి వచ్చిన తరువాత సమాజానికి తమవంతు చేయూ త ఇవ్వాలని హితవు పలికారు. మూస విధా నంలో ఉన్న ఇంజనీరింగ్ విద్యావిధానంలో మార్పులు అవశ్యమని, మెరుగైన నైపుణ్యా లను అందిపుచ్చుకోవాలని సూచించారు.

కళాశాల అధ్యక్షుడు డాక్టర్ కొండబోలు బసవపున్నయ్య ప్రసంగిస్తూ విద్యార్థుల్లో అంతర్లీన నైపుణ్యాలను పెంపొందించడానికే యూత్‌ఫెస్ట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కళాశాలలతోపాటు ఇతర రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో యువత హాజరయ్యారని పేర్కొన్నారు. కళా శాల కార్యదర్శి రాయపాటి గోపాలకృష్ణ, ప్రి న్సిపల్ డాక్టర్ కోట శ్రీనివాస్, రిజిస్ట్రార్ నా ర్నె శ్రీనివాసరావు, డైరెక్టర్లు డాక్టర్ బి.రవీం ద్రబాబు, డాక్టర్ ఆలపాటి సుధాకర్ తదిత రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యా ర్థులు నిర్వహించిన పలు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

కిడ్నీల వ్యాపారంపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలి



ఆర్డీవో ఆర్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న ప్రజా సంఘాల నాయకులు



వినతి పత్రం అందిస్తున్న దళిత బహుజన హక్కుల పోరాట సమితి ప్రతినిధులు

నరసరావుపేట టౌన్, జనవరి 5: కిడ్నీ వ్యాపారుల ముఠాపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆర్డీవో కార్యా లయం వద్ద ధర్నా చేసి అనంతరం ఏవో లక్ష్మయ్యకు వినతి పత్రం అందజేశారు. నరసరావుపేట రెవెన్యూ డిపార్ట్‌మెంట్, పోలీసుల విచారణలో కిడ్నీ రాకెట్‌కు చెంది న వారిలో పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి, గుంటూరుకు చెందిన వేదాంత హాస్పటల్, విజయవాడకు చెందిన ఆయుష్ హాస్పటల్, నరసరావుపేట రెవెన్యూ అధి కారుల పాత్ర ఉన్నట్టు అనేక ఆధారాలు బయట పడ్డాయన్నారు. పీడీఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై వెంక టేశ్వరరావు మాట్లాడుతూ పేదల ఆర్థిక ఇబ్బందులు అవకాశంగా చేసుకుని కిడ్నీల వ్యాపారానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. సంఘం లో పెద్ద మనుషులుగా చెలామణి అవుతూ పేద ప్రజల అవయవాలను వ్యాపారంగా చేయటం దుర్మార్గమన్నారు. వేదాంత, ఆయుష్ ఆస్పత్రుల అనుమతులను రద్దు చేయాలనీ, ఈ మొత్తం వ్యవహారంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలనీ కోరారు. కార్యక్రమంలో పీడీఎం జిల్లా కమిటీ సభ్యుడు నల్లపాటి రామారావు, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు జాన్‌పాల్, ఐక్యవేదిక ప్రతినిధి పీ పూర్ణచంద్రరరావు, బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీను, ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు షేక్ మస్తాన్‌వలి, మౌలాలి, కందికట్టు కృష్ణ, కుంచాల వెంకటరావు, బుల్లెబ్బాయి, అంబేద్కర్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

కాగా నరసరావుపేట కేంద్రంగా కిడ్నీ వ్యాపారం నిర్వహిస్తున్న ముఠాను తక్షణమే అరెస్టు చేయాలని దక్షిత బహుజన హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గోదా రమేష్ కుమార్ డిమాండ్ చేశారు. ప్రజల పేదరికాన్ని ఆసరాగా చేసుకొని ఒక ప్రైవేట్ వైద్యశాలలో కిడ్నీలు విక్రయిస్తున్న రాకెట్‌ను అరెస్టు చేసి శిక్షించాల న్నారు. అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం ఆర్డీవో కార్యాల యానికి ర్యాలీగా వెళ్ళి వినతి పత్రం అంద జేశారు. ఈ కార్యక్రమంలో జీ గాబ్రియేలు, మనోహర్, వసంత్, శిఖినం కోటి, మదముత్తం రామారావు, బోరుగడ్డ అంబేద్కర్, శ్రీను సింగ్, గుంటి ప్రశాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

'కార్పొరేట్ల కోసమే మోటారు వాహనాల చట్ట సవరణ బిల్లు'

గుంటూరు(పాతగుంటూరు) జనవరి 5: రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి కాకుండా కార్పొరేట్ కంపెనీలను బాగుచేయడానికే కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాలను తీసుకొ స్తున్నదని ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జనరల్ సెక్రెటరీ ఆర్.లక్ష్మణ్ ఆరోపించారు. శుక్రవారం పాత గుంటూరులోని సీఐటీయూ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోటారు వాహనాల సవ రణ బిల్లు ప్రస్తుతం రాజ్యసభలో ఉంద న్నారు. ప్రమాదాలను అధ్యయనం చేయకుండా బిల్లు తీసుకువచ్చారని మండిపడ్డారు. ప్రమాదాలు డ్రైవర్ల వల్లే 80 శాతం జరుగుతున్నాయని ప్రభుత్వం చెబుతోందన్నారు. అయితే, ప్రమాదాల్లో 10 శాతం మాత్రమే డ్రైవర్ల వల్ల, మరో 80 శాతం వాహనాల ఫిట్‌నెస్, రోడ్ల కారణంగా జరుగుతున్నాయని ఇటీవలే ఢిల్లీలో ఓ యూనివర్సిటీ ప్రొఫెసర్ అధ్యయనంలో తేలిందని చెప్పారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకుమాను నాగేశ్వరరావు, శివాజీ, షేక్ మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్త అరెస్టుపై వైసీపీ నాయకుల ధర్నా




ధర్నా చేస్తున్న రావి వెంకటరమణ, నాయకులు

తాడికొండ, జనవరి 5: వైసీపీ కార్యకర్తను అరెస్టు చేయడంపై శుక్రవారం రాత్రి నాయ కులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ తాడికొండ పోలీస్‌స్టేషన్ వద్ద ధర్నాకు దిగారు. దీపావళి రోజు బండారుపల్లికి చెందిన గుంటుపల్లి రాంబాబు ముఖ్యమంత్రి చంద్రబాబు దిష్టి బొమ్మకు నరకాసురుడు అనిరాసి అవమా నించి, సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారని పోలీసులు అరెస్టు చేశారన్నారు. అయితే అతడిపై దొంగ కేసులు అరెస్టు చేయటం తగదని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయం జరిగే వరకు కదిలే ప్రసక్తే లేదని స్టేషన్ ఎదుట ధర్నాకు దిగారు. అర్ధరాత్రి కూడా ఆందోళన కొనసా గింది. దీంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకుడు రావి వెంకటరమణ, నియోజక వర్గ సమన్వయ కర్త కత్తెర సురేష్, మండలపార్టీ అధ్యక్షులు తియ్యగుర బ్రహ్మారెడ్డి, అవుతు శ్రీనివాసరెడ్డి, బొర్రా వెంకటరెడ్డి, రాఘవ్యారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. పరిస్థితిని మంగళగిరి రూరల్ సిఐ వై. మధుసూదనరావు సమీక్షిస్తున్నారు.

బావతో కలిసి భర్త హత్య

కేసు ఛేదించిన పోలీసులు నిందితులను పట్టించిన చెప్పు

నాదెండ్ల, జనవరి 5: వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్న భర్తను బావతో కలసి హత్య చేయించిన కేసును చిలకలూరిపేట రూరల్ సర్కిల్ పోలీసులు ఛేదించారు. స్థానిక రూరల్ సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను డీఎస్పీ నాగేశ్వర రావు తెలిపారు. ఫిరంగిపురం మండలం పొనుగుబాడుకు చెందిన నలబోతు నరేంద్ర(27)కు అదే గ్రామానికి చెందిన మేనమామ కుమార్తె శ్రీవిద్యతో నాలుగేళ్ల క్రితం వివాహమైంది. నరేంద్ర పేరేచ ర్లలోని ఆంధ్ర షుగర్ ఫ్యాక్టరీలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. శ్రీవిద్య నరసరావుపేటలోని ఓ ప్రైవేటు స్కూలులో పనిచేస్తోంది. పెళ్లికి ముందే ఆమెకు ప్రకాశం జిల్లా కురిచేడు మండలం ఆవు లమంద గ్రామానికి చెందిన అక్క భర్త గొట్టిపాటి వీరయ్య చౌదరితో సంబంధం ఉంది. వీరయ్య చౌ దరి ప్రస్తుతం నరసరావుపేటలో నివాసం ఉంటున్నాడు. శ్రీవిద్య వివాహం తరువాత కూడా సం బంధం కొనసాగించింది. భర్త తమ సంబంధానికి అడ్డుగా ఉండటంతో శ్రీవిద్య వీరయ్య చౌదరితో కలిసి అతడిని అంతమొందించేందుకు పథకం రచించింది. గత నెల 19న రాత్రి వీరయ్య చౌదరి తన స్నేహితులు గుంజి బాలరాజు, పూజల చౌడయ్యలతో కారులో బయలుదేరాడు. మద్యం తాగు దామని నరేంద్రకు మాయమాటలు చెప్పి కారులో ఎక్కించుకున్నారు. గుంటూరు-కర్నూలు రోడ్డులో కొత్తపాలెం దాటిన తర్వాత మార్కాపురం రోడ్డులో సైనేడ్ కలిపిన మద్యాన్ని నరేంద్రకు ఇవ్వడంతో అది తాగి అతడు మృతిచెందాడు. నరేంద్ర మృతదేహాన్ని కారులో తీసుకెళ్లి నాదెండ్ల మండలం సాతులూరు గ్రామ పరిధిలోని కాల్వగట్టుపై పడవేశారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. మృతుడికి చెందిన ఒక చెప్పు మాత్రమే సంఘటనా స్థలంలో ఉంది. మరొక చెప్పు ఏమయి ఉంటుందనే అనుమానంతో పోలీసులు దర్యాప్తు చేపట్టి ఆ చెప్పు వీరయ్య చౌదరి కారులో ఉండడాన్ని గుర్తించారు. ఇదే కేసు ఛేదించేందుకు ఉపయోగపడిందని డీఎస్పీ వివరించారు. శ్రీవిద్య పరారీలో ఉంది. ఆమె బావ వీరయ్య చౌదరి, అతడికి సహకరించిన గుంజి బాలరాజు, పూజల చౌడయ్యలను పోలీసులు అరెస్టు చేశామన్నారు.



శిక్షణలో పాల్గొన్న రైతులు, ఉద్యోగులు

ప్రకృతి సేద్యానికి శాస్త్రీయత

● ఇది సైన్స్‌లో భాగమే... ● మెరుగైన సమాజం కోసం కలిసి రావాలి ● శిక్షణ తరగతుల్లో సుభాష్ పాలేకర్

గుంటూరు, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): 'ప్రకృతి సేద్యానికి శాస్త్రీయత ఉంది.. శాస్త్రవేత్తలు, అధికారులు దీనిని కొట్టివేయడం మంచిది కాదు.. జీరో బడ్జెట్, ప్రకృతి సేద్యంపై ఎక్కడైన చర్చించడానికి సిద్ధంగా ఉన్నాం' అని సుభాష్ పాలేకర్ స్పష్టం చేశారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట ఆవరణలో జీరో బడ్జెట్, ప్రకృతి సేద్యంపై ఆరవ రోజు శుక్రవారం శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమానికి వ్యవసాయ శాఖ ప్రభుత్వ సలహాదారుడు పెండేకంటి విజయకుమార్ అధ్యక్షత వహించారు. సుభాష్ పాలేకర్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ సహజ వనరులను ఉపయోగించి సేద్యం చేయడమే ప్రకృతి సాగు అని తెలిపారు. జీవామృతం, ఘన జీవామృతం తయారీ సైన్స్ ద్వారా వచ్చినట్లు చెప్పారు. రసాయనిక ఎరువులు, పురుగుమందులు విచ్చలవిడిగా ఉపయోగించి భూమి ఆరోగ్యాన్ని ఇప్పటివరకు దెబ్బతీశారు. ప్రస్తుతం భూమిలో మొక్కకు పూర్తిస్థాయిలో ఆహార పదార్థాలను అందించే శక్తి లేదన్నారు. రైతులు ఉపయోగించిన రసాయనిక ఎరువులు, పురుగు మందులు భూమిలో జీవరాసులను ధ్వంసం చేసినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. భూమి లోపలకు వెళ్లే కొద్ది మొక్కలకు మేలుచేసే పోషక పదార్థాలు కుప్పలు తెప్పలుగా ఉంటాయన్నారు. పైన రసాయనిక ఎరువులు, పురుగు మందుల కలుషితాలు పొరలుగా ఉంటూ లోపల ఉండే జీవరాశులను దెబ్బతీస్తున్నట్లు చెప్పారు.


ఒంగోలు జాతి మేలు...

ప్రకృతి సేద్యంలో ఒంగోలు జాతి ఆవులు ఎంతో మేలు చేస్తాయని సుభాష్ పాలేకర్ స్పష్టం చేశారు. విదేశీ రకాలైన జెర్సీ ఆవే కాదన్నారు. గుజరాత్, సౌరాష్ట్ర, బుందేల్‌ఖండ్, రాజస్థాన్, ఉత్తర కర్నాటక, తెలంగాణలో ఆవుల సంతతి ఎక్కువగా ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఒంగోలు జాతి ఆవులు ఎంతో గుర్తింపు పొందినట్లు తెలిపారు. మన దేశానికి చెందిన ఒంగోలు జాతిని ప్రపంచంలో అందరూ గుర్తించారు. మనం మాత్రం ఒంగోలు జాతిని అభివృద్ధి చేయడం లేదని పాలేకర్ ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా 35 కోట్ల ఎకరాల భూములు ఉన్నాయి. దీనికి 4 కోట్ల ఆవులు సరిపోతాయన్నారు. ప్రస్తుతం దేశంలో 8 కోట్ల అవులు ఉన్నట్లు చెప్పారు. వ్యవసాయ రంగంలో రెండెంకెల వృద్ధిరేటు, రైతుల ఆదాయాన్ని పెంచే విధంగా ప్రధాని నరేంద్ర మోదీ, ఏపీ సీఎం చంద్రబాబులు కృషి చేస్తున్నట్లు ప్రశంసించారు.

రాష్ట్రంలో ప్రత్యేక విభాగం...

ఆంధ్రప్రదేశ్‌లో ప్రకృతి సేద్యం కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు వ్యవసాయ శాఖ స్పెషల్ కమిషనర్ డాక్టర్ హరిజవహర్‌లాల్ తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఈ విభాగానికి సీనియర్ అధికారిని ప్రాజెక్టు డైరెక్టర్‌గా (పీడీ)ని నియమించబోతున్నట్లు చెప్పారు. ప్రభుత్వ సలహాదారుడు పెండేకంటి విజయకుమార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వ్యవసాయ ఉత్పత్తులు రసాయనిక పదార్థాలతో కలుషితాలుగా మారినట్లు చెప్పారు. ప్రజలకు నాణ్యమైన ఆహార ఉత్పత్తులు అందించడానికి అందరు ప్రకృతి సేద్యాన్ని చేపట్టాలన్నారు. కార్యక్రమంలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా, వ్యవసాయ శాఖ జేడీ విజయభారతి, డీడీలు తిరుపయ్య, రామలింగయ్య, ప్రకృతి సేద్యం డీడీ సుబ్బారావు, జిల్లా అధికారి రామ్మోహన్ తదితరులు ప్రసంగించారు. ప్రధానంగా ఆవు వలన వ్యవసాయ రంగంలో కలిగే ప్రయోజనాలు, జీవామృతం, ఘన జీవామృతం తయారీ తదితర అంశాలను సుభాష్ పాలేకర్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.

శాస్త్రీయత లేదనటం అవివేకం



పెట్టుబడి లేని వ్యవసాయానికి శాస్త్రీయత లేదనటం అవివేకం. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా హైబ్రిడ్ విత్తనాలు కనిపెట్టారు. దశాబ్దకాలంగా హరిత విప్లవం ఫలితాలు అందటం లేదు. భూమి సైతం సారం కోల్పోయి కొన్ని ప్రాంతాల్లో నిస్సారంగా మారుతోంది. ఇలాంటి పరిస్థితిల్లో పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం ఎంతో మేలు. గో ఆధారిత వ్యవసాయంతో భూమికి ఎంతో మేలు. ప్రభుత్వ ప్రోత్సాహం బాగుంది. దీంతోపాటు ప్రకృతి సేద్యం చేసే రైతులకు కొన్ని రాయితీలు కల్పించి, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉంది.

- రెహమాన్, వ్యవసాయ శాఖ విశ్రాంత ఏడీ, పశ్చిమ గోదావరి

వ్యవసాయంలో ఆదాయం ఉంది



ఆరు సంవత్సరాలుగా ఇన్ఫోసిస్‌లో ఉద్యోగం చేస్తున్నా. కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయంలో కొత్త పద్ధతుల గురించి వివరాలు తెలుసుకుంటున్నా. వీటన్నింటిలో ప్రకృతి సేద్యమే సరైనదని అనిపించింది. వ్యవసాయంలో ఆదాయంతో ఆనందం ఉందని అర్థమవుతుంది. ప్రకృతిలో జీవిస్తూ మంచి వాతావరణంలో సంపాదించుకునే అవకాశం ఉంది. అందుకే ఉద్యోగం వదిలేసి వ్యవసాయం చేస్తూ ఆరోగ్యకరమైన జీవనం సాగిద్దామనకుంటున్నా.

- మణికంఠ, లచ్చన్నగుడిపాడు, తాడికొండ మండలం

దళారులను అదుపు చేయాలి



పెటుబడి లేని వ్యవసాయంలో నాణ్యమైన దిగుబడులు వస్తున్నాయని అంటున్నారు. అయితే ఆ దిగుబడులను మార్కెటింగ్ చేసుకునే అవకాశాలు లేవు. ఇప్పుడున్న మార్కెటింగ్ వ్యవస్థ పూర్తిగా దళారుల చేతిలోకి వెళ్లింది. ఈ పరిస్థితుల్లో ప్రకృతి సేద్యం ఉత్పత్తులకు అధిక ధర వస్తుందనటం అనుమానమే. రైతే నేరుగా పంటను వినియోగదారుడి వద్దకు తీసుకువెళ్లలేరు. ప్రభుత్వాలు ఈ విషయంపై దృష్టి సారించాలి.

- ముసునూరు రమేష్‌బాబు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కార్యదర్శి, గుంటూరు

ఫిబ్రవరి 9 నుంచి కాకినాడలో రెవెన్యూ ఆటల పోటీలు

ఏపీఆర్‌ఎస్‌ఏ అధ్యక్షుడు బొప్పరాజు

విజయవాడ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయిలో ఫిబ్రవరి 9, 10, 11 తేదీలలో మూడు రోజుల పాటు 'రెవెన్యూ ఆటల పోటీలు - సాంస్కృతిక ఉత్సవాలు' నిర్వహించనున్నట్టు ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి తాము ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ప్రస్తుతం ఐదవ రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని కాకినాడ పట్టణంలో నిర్వహించాలని నిర్ణయించినట్టు చెప్పారు. ఫిబ్రవరి 9న ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర భూ పరిపాలనా ప్రధాన కమిషనర్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొంటారని చెప్పారు. ఫిబ్రవరి 11న ముగింపు రోజున ముఖ్యమంత్రి చంద్రబాబునాయడు, ఉప ముఖ్యమంత్రులు నిమ్మకాయల చినరాజప్ప, కేఈ కృష్ణమూర్తి తదితరులు పాల్గొంటారని చెప్పారు. ప్రతి జిల్లా నుంచి 100 మంది క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రెవెన్యూ ఉద్యోగులంతా ఐకమత్యంతో విజయవంతం చేయాలని ఆయన కోరారు.

2వ గ్రేడ్ పురపాలక సంఘంగా తాడేపల్లి

అమరావతి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): గుంటూరు జిల్లాలోని తాడేపల్లి పురపాలక సంఘం స్థాయిని 2వ గ్రేడ్ మున్సిపాలిటీగా పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. ఇప్పటి వరకూ 3వ గ్రేడ్ మున్సిపాలిటీగా ఉన్న దీనిని తక్షణమే 2వ గ్రేడ్‌కు పెంచుతున్నట్లు వాటిల్లో పేర్కొంది. దీని వార్షికాదాయం రూ.7 కోట్లు దాటినందున ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు ప్రకటించింది.

ఓపెన్‌ఫోరంలో 15 దరఖాస్తులకు అనుమతులు

అమరావతి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): విజయవాడలోని సీఆర్డీయే ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఓపెన్‌ఫోరంలో నిబంధనలకు అనుగుణంగా ఉన్న 15 దరఖాస్తులను డెవలప్‌మెంట్ ప్రమోషన్ విభాగం డైరెక్టర్ కె.నాగసుందరి ఆధ్వర్యంలోని అధికారులు అప్పటికప్పుడే ఆమోదించి, ప్రాథమిక అనుమతి పత్రాలను అందజేశారు. మొత్తం 17 అప్లికేషన్లు రాగా, వాటిల్లో ఒకదానికి సంబంధించి అదనపు సమాచారం కోరిన అధికారులు మరొకదానిని మాత్రం తిరస్కరించారు. లే అవుట్ల కోసం 9 దరఖాస్తులు రాగా అన్నింటినీ ఆమోదించగా, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ కోసం వచ్చిన మూడింట్లో రెండింటికి మంజూరు చేసి, మరొక దానిని అదనపు సమాచారంతో సమర్పించాల్సిందిగా సూచించారు. మార్ట్‌గేజ్ ఏరియా రిలీజ్, ఫైనల్ లేఅవుట్‌కు అనుమతుల కోసం ఒక్కొక్క దరఖాస్తు రాగా రెండింటినీ ఆమోదించారు. లేఅవుట్ అభివృద్ధికి గడువు పొడిగింపు కోరుతూ ఒక దరఖాస్తు అందగా అనుమతించారు. పరిశ్రమల కోసం 2 రాగా, ఒకదానిని ఆమోదించి, ఇంకొకదానిని తిరస్కరించారు. కార్యక్రమంలో డెవలప్‌మెంట్ ప్రమోషన్ విభాగం జాయింట్ డైరెక్టర్లు కె.ధనుంజయరెడ్డి, బి.బాలాజీ, ఇతర అధికారులు కూడా పాల్గొన్నారు.

[redacted] వార్తలు

మరో ఏడు అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు నోటిఫికేషన్

ఏఎన్‌యూ, జనవరి 5: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలో మలి దఫా అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల నియామకానికి శుక్రవారం వర్సిటీ నోటిఫికేషన్ జారీచేసింది. మొదటి దఫాలో ఏఎన్‌యూలో 60 అసిస్టెంట్ ప్రొఫెసర్ల ఉద్యోగాల నియామకానికి నోటిఫికేషన్ గురువారం జారీ చేసినవిషయం విదితమే. రెండో దఫాలో ఆయా విభాగాలలో ఏడు అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల నియామకానికి నోటిఫికేషన్ జారీ అయ్యింది. శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయనున్న అసిస్టెంట్ ప్రొఫెసర్‌ల నియామకానికి ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తుల ను స్వీకరించనున్నారు. రెండో దఫా నోటిఫికేషన్‌కు సంబంధించి శుక్రవారం నుంచి ఈనెల 28వ తేదీ లోగా దరఖాస్తులను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఆన్‌లైన్‌లో పూర్తి చేసిన దరఖాస్తులను ఫిబ్రవరి ఒకటో తేదీలోగా అందజేయాల్సి ఉంటుంది. రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ గతేడాది విడుదల చేసిన జీవో 41 ప్రకారం మొత్తం 7 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు రోస్టర్ పాయింట్లను నిర్ణయించారు.

అసిస్టెంట్ ప్రొఫెసర్‌ల ఖాళీల వివరాలు..

ఇంగ్లీషు విభాగంలో 1(ఎస్సీ ఉమెన్), హిస్టరీ అండ్ ఆర్కియాలజీ 1 (ఓసీ), లా 1, (బీసీ- డి), ఎంబీఏ ఇంటర్నేషనల్ బిజినెస్ -1, (ఓసీ- మెన్), సోషియాలజీ అండ్ సోషల్ వర్క్-1 (ఎసీస), తెలుగు అండ్ ఓరియ ంటల్ లాంగేజ్ -1, (ఓసీ), స్టాటస్టిక్ విభాగంలో -1 (ఓసీ) పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేశారు. ఖాళీలు, రోస్టర్ పాయింట్లు, ఆన్‌లైన్ దరఖాస్తులు తదితర వివరాలను వర్సిటీ వెబ్‌సైట్ www.anu.ac.in, http://www. sche.ap.gov.in నుంచి పొందాల్సి ఉంటుంది.

బైబిల్ మిషన్ ఉపవాస ప్రార్థనలు ప్రారంభం



పెదకాకాని, జనవరి 5: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట బైబిల్ మిషన్ ప్రాంగణంలో ఈ నెల 27, 28, 29 తేదీల్లో జరిగే బైబిల్ మిషన్ 80వ మహోత్సవాలు విజయవంతం కావాలని శుక్రవారం బైబిల్ మిషన్ మహోత్సవాల కన్వీనర్ జె.శామ్యూల్‌కిరణ్ ఉపవాస ప్రార్థనలు ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరిగే క్రైస్తవ ఆధ్యాత్మిక సమ్మేళనం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ భక్తుల ఉపవాస, విజ్ఞాపన ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా శామ్యూల్ కిరణ్ మాట్లాడుతూ కుల, మత,వర్గ విభేదాలు లేకుం డా ప్రజలందరూ మహోత్సవాలకు హాజరు కావాలని కోరారు. మహోత్సవాలు దేశ శాంతి కోసం,ప్రజల సంక్షేమం కోరుతూ ప్రార్థనలు జరుగుతాయన్నారు. ప్రతి రోజూ ఉదయం 10నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ప్రార్థనలు భక్తిశ్రద్ధలతో కొనసాగిస్తారని మహోత్సవాలకు హాజరయ్యే ప్రతి ఒక్కరి క్షేమం, సమాధానం, సంతోషం లభించే విధంగా ప్రార్థనలు జరుగుతాయన్నారు. స్త్రీల సభల కన్వీనర్ ప్రమీలా సెల్వరాజ్, రీనా శామ్యూల్ బృందం భక్తిగీతాలను ఆలపించనున్నారు.



యజ్ఞశాలలో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులు, గాయత్రీ పరివార్ ప్రతినిధులు

వైభవంగా మంగళ కలశ శోభాయాత్ర

● పెద్దసంఖ్యలో తరలివచ్చిన మహిళా భక్తులు ● మంగళగిరి దేవస్థానం నుంచి ఎన్‌ఆర్‌ఐ వరకు సాగిన యాత్ర

మంగళగిరి రూరల్, జనవరి 5: అఖిల విశ్వగాయత్రి పరివార్ ఆధ్వర్యంలో జరగనున్న అశ్వమేధ గాయత్రి మహాయజ్ఞం సందర్భంగా శుక్రవారం మంగళగిరి పట్టణంలో వైభవంగా మంగళ కలశ శోభాయాత్ర నిర్వహించారు. మంగళగిరి శ్రీలక్ష్మీనరసింహ దేవస్థానం తూర్పు రాజగోపురం నుంచి బయలుదేరిన మంగళ శోభాయాత్ర కనుల పండువగా సాగింది. వివిధ ప్రాంతాలు, దేశ విదేశాల నుంచి వచ్చిన వేలాది మంది భక్తులు ఈ మంగళ శోభాయాత్రలో పాల్గొన్నారు. దేవస్థానం వద్ద నుంచి మెయిన్ రోడ్డు గుండా చినకాకానిలోని ఎన్‌ఆర్‌ఐ వైద్యకళాశాల ప్రాంగణంలోని యజ్ఞశాల వరకు సాగింది. భక్తులు కోలాటాలు నిర్వహిస్తూ వివిధ ప్రాంతాల నుంచి వచ్చినవారు బ్యానర్లను చేతపట్టి ప్రదర్శనగా వచ్చారు. విదేశాల నుంచి వచ్చినవారు సైతం వారి బ్యానర్లతో కలశాలను శిరస్సున ఉంచుకుని ప్రదర్శనలో పాల్గొనడం పలువురి దృష్టిని ఆకర్షించింది. యజ్ఞశాలకు చేరిన అనంతరం భక్తులు వారికి కేటాయించిన స్థానాలలో ఆశీనులై ప్రత్యేక పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. వేదికపై నుంచి గాయత్రి మాత మంత్ర శక్తి గురించి వివరించారు.

యజ్ఞశాలలో పాల్గొన్న వేలాది మంది మహిళలు, భక్తులు భక్తిపారవశ్యంతో పులకించిపోయారు. కలశ యాత్రలో 11 వేల కలశాలు, వివిధ ధార్మిక ఇతివృత్తాలు గల ప్రదర్శనలతో పాటు మంగళ శోభాయాత్ర ఆశించిన దానికంటే అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారని నిర్వాహకులు తెలిపారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. చిన్నారులు చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. యాత్రలో మునిసిపల్ చైర్మన్ గంజి చిరంజీవి దంపతులు, జడ్పీటీసీ సభ్యురాలు ఆకుల జయసత్య, శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానం ఈవో మండేపూడి పానకాలరావు, గాయత్రీ పరివార్ దక్షిణాది రాష్ట్రాల ఇన్‌చార్జి అశ్విని సుబ్బారావు, బ్రిడ్జ్ మోహన్‌గౌడ్, అశోక్ అరిర్వాల్, కచోలియా, ఉమేష్‌శర్మ, ప్రశాంతి, రమాదేవి, భోజనపల్లి ప్రసాద్, స్థానిక ప్రతినిధులు మాజేటి సూర్యవేణుగోపాలకృష్ణ, సంకా బాలాజీ గుప్తా, మన్నెం రమేష్ తదితరులు పాల్గొన్నారు.







మంగళగిరి పట్టణంలో నిర్వహించిన కలశ శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

పోర్టు భూములపై తుది కసరత్తు

● 8న సీఎంతో రైతుల ముఖాముఖి ● కొలిక్కిరానున్న భూముల సమస్య

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం)

పోర్టుభూములపై తుది కసరత్తు జరుగుతోంది. రైతులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో భేటీ కానున్నారు. ఈనెల 8న సీఎంతో రైతుల ముఖాముఖి జరగనుంది. ఈ సమావేశం సఫలీకృతమైతే భూముల సమస్య ఒక కొలిక్కివచ్చే అవకాశం ఉంది. పోర్టు నిర్మాణానికి అవసరమైన భూముల కోసం మూడేళ్ళ నుంచి కసరత్తు జరుగుతున్న విషయం విదితమే. దశాబ్దాలుగా మరుగున పడిన పోర్టు నిర్మాణంపై 2014 ఎన్నికల్లో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లో పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్నా భూముల సమస్య పరిష్కారం కాలేదు. ఈ నేపథ్యంలో పోర్టు నిర్మాణంపై దృష్టి సారించి మార్చి లేదా ఏప్రిల్‌లో పనులు ప్రారంభించాలనే సంకల్పంతో ఉన్నారు. ఈలోగా భూసమస్యలు పరిష్కారానికి చురుగ్గా అడుగులేస్తున్నారు.

పోర్టు నిర్మాణం కోసం ప్రభుత్వం 2015 నుంచే కసరత్తు ప్రారంభించింది. నిర్మాణానికి అవసరమైన భూముల కోసం ఆ ఏడాది భూసేకరణ నోటిఫికేషన్ విడుదల చేయగా, తదనంతర పరిణామాలతో భూసమీకరణ చేపట్టారు. అయినప్పటికీ లక్ష్యం నెరవేరలేదు. పోర్టుకు అవసరమైన భూముల్లో 3014ఎకరాల ప్రభుత్వ అసైన్డ్ భూములు గతేడాది మార్చిలోనే కాకినాడ పోర్టు డైరెక్టర్‌కు అప్పగించారు. పట్టా భూముల విషయంలోనే రైతులను ఒప్పించడంలో జాప్యం జరుగుతూ వస్తోంది. పోర్టు నిర్మాణానికి అవసరమైన 2282 ఎకరాల పట్టా భూముల్లో భూసమీకరణ ద్వారా ఇప్పటివరకు దాదాపు 700 ఎకరాలు సేకరించగలిగారు. ఆయా భూములకు మాత్రమే రైతుల నుంచి అంగీకారపత్రాలు రాగా, మిగిలిన భూముల సేకరణ సందిగ్ధంలోనే ఉన్నాయి. భూసమీకరణ ద్వారా పోర్టు నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు అమరావతి తరహాలో ప్యాకేజీ అమలు చేస్తున్నా భూములిచ్చేందుకు రైతులు ముందుకు రావడంలేదు. దీనిపై రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు, పోర్టు గ్రామాల రైతుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ఈ దశలో భూ సమీకరణ కాకుండా భూ సేకరణకు రైతులు మొగ్గు చూపే అవకాశం ఉందని గ్రహించి అందుకు అవసరమైన కసరత్తు మొదలు పెట్టారు. భూ సమీకరణ రైతులకు మేలైన ప్యాకేజీ అయినప్పటికీ అందుకు ఇష్టపడని రైతులకు భూసేకరణ అమలు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉన్నట్టు తెలుస్తోంది.ఈ విషయాన్ని స్వయాన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో స్పష్టం చేసేందుకు మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ కొనకళ్ళ నారాయణరావులతో పాటు 'ముడా' అధికారులు పావులు కదిపారు. దానిలో భాగంగానే ఈనెల 8న పోర్టు గ్రామాల రైతులను సీఎం చంద్రబాబునాయుడుతో భేటీకి ముహూర్తం ఖరారు చేశారు. ఈ ముఖాముఖిలో భూసమీకరణ వల్ల ప్రయోజనాలు, భూసేకరణ లాభనష్టాలు రైతులకు క్షుణ్ణంగా వివరించే అవకాశం ఉంది. అనంతరం రైతుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని వారికి అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ముఖాముఖి తరువాత పోర్టు భూముల సమస్య ఒక కొలిక్కి వస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.పోర్టు నిర్మాణానికి అవసరమైన భూములివ్వడానికి రైతులు వ్యతిరేకం కాకపోయినప్పటికీ వారిలో నెలకొన్న అనుమానాలు, అపోహలతో ముందుకు రాలేకపోతున్నారు. ముఖ్యంగా కొన్ని గ్రామాల్లో మాగాణి భూములుగా ఉన్న తమ భూములను మెట్టభూములుగా నమోదుచేశారని, తద్వారా తక్కువ లీజు పొందాల్సివస్తుందనే అభిప్రాయం రైతులలో ఉంది. భూసమీకరణ ద్వారా భూములిచ్చిన రైతులకు పదేళ్ళపాటు కౌలు చెల్లిస్తారు. మాగాణికి ఏడాదికి రూ.50 వేల వంతున,మెట్ట భూమికి 30 వేల రూపాయల వంతున ప్రతి ఏడాది10 శాతం పెంపుతో ఈ కౌలు చెల్లింపు జరుగుతుంది. దీంతో మెట్ట భూమిగా గుర్తించిన తమ భూములను మాగాణి భూములుగా పరిగణించాలనే డిమాండ్ రైతులలో ఉంది. తమ భూములకు బదులుగా తమకు కేటాయించే కమర్షియల్, రెసిడెన్షియల్ భూములు ఎక్కడిస్తారో స్పష్టం చేయాలనే అభిప్రాయంతో ఉన్నారు. భూ సమీకరణకు రైతులంతా వ్యతిరేకం కానప్పటికి అవసరాల రీత్యా భూ సేకరణ కోరుతున్న రైతుల విన్నపాన్ని ప్రభుత్వం ఆలకిస్తుందేమో చూడాల్సి ఉంది.

సానుకూలత..

పోర్టు నిర్మాణ పనులు త్వరితగతిన ప్రారంభించాలనే అభిప్రాయంతో ప్రభుత్వం ఉంది. భూ సేకరణ ద్వారా రైతులకు చేకూరే ప్రయోజనాలు వివరించి, కానిపక్షంలో భూ సేకరణ అంశాన్ని సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెళతాం. దానిలో భాగంగానే ఈనెల 8న పోర్టు గ్రామాల రైతులను సీఎంతో భేటీకి ఏర్పాటు చేశాం. ఆ రోజు సాయంత్రం 6 గంటలకు రైతులతో ముఖాముఖిలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. ఈ సమావేశం ఫలితాలు సానుకూలంగా ఉంటాయని ఆశిస్తున్నాం.

- మంత్రి కొల్లు రవీంద్ర

రేషన్‌కార్డుల సిఫార్సు అధికారం నోడల్ ఆఫీసర్లకు

గుంటూరులో ఒక్కో డివిజన్‌కు 50 చొప్పున కేటాయింపు

ఇదే రీతిన గ్రామాలకూ వర్తింపు

గుంటూరు, జనవరి 5(ఆంధ్రజ్యోతి): జన్మభూమి-మా ఊరు గ్రామసభల సందర్భంగా దారిద్ర్య రేఖకు దిగువన నివసిస్తూ రేషన్‌కార్డు అవసరం ఉన్న వారి పేర్లను సిఫార్సు చేసే అధికారం నోడల్ ఆఫీసర్లకు ప్రభుత్వం కేటాయించింది. ఒక్కో నియోజకవర్గానికి ఇంచుమించు 500 నుంచి వెయ్యి కార్డులను వారు ప్రభుత్వానికి సూచించ వచ్చు. నోడల్ ఆఫీసర్లు సూచించిన పేద కుటుంబాలకు ఈ జన్మభూమిలోనే రేషన్ కార్డులు మంజూరు అవుతాయని అధికారవర్గాలు తెలిపాయి. జనాభా సంఖ్య అధికంగా ఉన్న గుంటూరు నగరంలో ఒక్కో డివిజన్‌కు 50 కార్డులు మంజూరు చేసే అధికారాన్ని ఇచ్చారు. దీంతో గ్రామసభల వద్ద రేషన్‌కార్డుల కోసం పేద ప్రజలు పెద్దఎత్తున దరఖాస్తు చేసుకొంటున్నారు.

జిల్లాకు ఈ దఫా జన్మభూమి సందర్భంగా 20 వేల కొత్త తెల్లరేషన్ కార్డులను ప్రభుత్వం మంజూరు చేసింది. అవి ప్రస్తుతం గ్రామసభల్లో పౌరసరఫరాల శాఖ అధికారులు లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నారు. అయితే దారిద్ర్య రేఖకు దిగువన నివసిస్తూ ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోకుండా గ్రామసభల వద్దకు వచ్చే పేద వాళ్లని కూడా పరిగణనలోకి తీసుకోవాలని జిల్లా మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఇటీవలే ముఖ్య మంత్రికి నివేదించారు. ఇప్పుడు కార్డు ఇవ్వ లేకపోతే మళ్లీ సంవత్సరం వరకు నిరీక్షించాల్సి ఉంటుందని, దీని వలన పేదవాళ్లు అసంతృప్తికి గురయ్యే అవకాశం ఉందని చెప్పారు. మంత్రి ప్రత్తిపాటి సూచనను సీఎం పరిగణనలోకి తీసుకొని సానుకూలంగా స్పందించారు. గ్రామసభల వద్ద తెల్లరేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకొనేందుకు వచ్చే వారి వివరాలు పరిశీలించి అర్హులకు కొత్త కార్డులు మంజూరు చేయాలని ఆదేశించారు. ఈ బాధ్యతను జిల్లాలో ని 17 అసెంబ్లీ నియోజకవర్గాలకు నియమించిన నోడల్ ఆఫీసర్లకు కేటాయించారు.

జిల్లా కేంద్రంలో ఒక్కో డివిజన్‌కు 50 చొప్పున కేటాయించారు. దీంతో గ్రామసభల వద్ద కార్డుల కోసం ప్రజలు బారులుదీరుతోన్నారు. వారి అర్హతలను పరిశీలిస్తోన్న నోడల్ ఆఫీసర్లు అక్కడికక్కడే వారికి కార్డులు మంజూరు చేయొచ్చని ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తోన్నారు. వారందరికి జన్మభూమి పూర్తి అయ్యేలోపు కొత్త కార్డులను ప్రభుత్వం ముద్రించి పంపుతుందని అధికారులు చెబు తోన్నారు. దీనివలన అర్హతలు కలిగి రేషన్‌కార్డు లేని కుటుంబాలు జన్మభూమి ముగిసేనాటికి జిల్లాలో చాలావరకు ఉండవని స్పష్టం చేస్తోన్నారు. జిల్లా నుంచి మొత్తం 10 వేల కొత్త కార్డులకు సిఫార్సు చేసే అధికారం నోడల్ అధికారులకు ప్రభుత్వం ఇవ్వడంతో అధి కారవర్గాలు ఊపిరి పీల్చుకొంటున్నాయి.

టెయిల్‌పాండ్ ఏడీఈ సతీష్ బదిలీ

రెంటచింతల, జనవరి 5: సత్రశాలలోని నాగార్జునసాగర్ టెయిల్‌పాండ్ ప్రాజెక్టులో ఏడీఈగా పనిచేస్తున్న సతీష్‌ను విజయవాడలోని ఏపీఎస్ సీఆర్‌డీఏకు బదిలీ చేస్తూ జెన్‌కో ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. సతీష్ ప్రాజెక్టు ప్రారంభం నుంచి సుమారు 13 సంవత్సరాలుగా ఇక్కడ పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా సతీష్ విధి నిర్వహణలో సహకరించిన ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

ANDHRAJYOTHY | ANDHRA JYOTHI DAILY CLASSIFIEDS | REAL ESTATE | TO-LET | JOB WANTED

ఉద్యోగావకాశాలు

➼ **గుంటూరు సిటీలోని AGR కంపెనీలకు** సూపర్ వైజర్స్, హెల్పర్స్, ఆఫీస్ ఇన్‌ఛార్జ్, టీమ్ లీడర్స్, ITI వారు కావలెను. జీతం:- 12,000/- to 18,000/- వసతి కలదు. ఫోన్: 9989405910, 7799687165
AJG-448204

➼ **గుంటూరు ఆటోనగర్‌లోని** పెట్రోలు బంకు నందు పనిచేయుటకు పంప్ బాయ్స్, పంప్ గర్ల్స్, ' పంప్ క్యాషియర్లు కావలెను. సంప్ర॥ 8686308734, 8074546302
AJG-443050

➼ **నకరికల్లులోని టివియస్ షోరూమ్** నందు పనిచేయుటకు మెకానిక్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. Qulf: Inter ఆపైన. సంప్ర॥ 90106 66299
AJG-442505

➼ **మెడికల్ షాపులో గుంటూరులోని** 7 Hills Pharmacy నందు పనిచేయుటకు Expeirence గల Male/Female Staff కావలెను. జీతం : 10,000/- To 15,000/- సంప్ర॥ 8019974567, 9948126425.
AJG-443369

➼ **గుంటూరు సిటీలోని శుభమ్** డెవలపర్స్ నందు పనిచేయుటకు ఉత్సహవంతులు అయిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, ఏజెంట్స్ (M/F) కావలెను. Q:- 10th to డిగ్రీ. ఫోన్: 9959127008
SAAA-635

➼ **పిడుగురాళ్ళ హెచ్‌పి. గ్యాస్ ఆఫీసు నందు** గ్యాస్ సిలెండర్లు డెలివరీ చేయుటకు బాయ్స్ కావలెను. మరియు డోర్ టు డోర్ తిరిగి గ్యాస్ తనిఖీ చేయుటకు యువతి, యువకులు కావలెను. అర్హత: 10వ తరగతి. ఫోన్: 9014106777
AJG-436724

➼ **Wanted DTP Operator:** Exp.in Pagemaker, Tel, Eng, Hindi Typing. Own, Two Wheeler Maxmuller Education. Inner Ring Road, Guntur. Ph: 9494161313, 7358335826
AJG-443363

➼ **గుంటూరులో ఉన్న ప్లాజా** సొల్యూషన్స్‌లో నూతన అవకాశం కలవు. రోజు 2 గ॥ల వర్క్ ఆఫీస్ నందు సంప్రదించగలరు. అ: ఏదైనా డిగ్రీ. ఫోన్: 9030513151, 9441747935
AJG-443174

➼ **గుంటూరులో** Global Plaza, నరసరావుపేటలో Vision Solutions ఆఫీస్ నందు కొత్తవారికి P/F Time అవకాశాలు కలవు. Q: Any Degree, Age: 20+. Ph: 9618681833, 9492939816
AJG-443200

➼ **గుంటూరులోని మా ఆఫీసు నందు** పనిచేయుటకు P/T, F/T, అవకాశాలు కలవు. గృహిణులకు, రిటైర్డ్ ఎంప్లాయిస్‌కు అనువైనది. నెలకు 15000/- నుంచి 30,000/- + Incentives ఆసక్తి గలవారు సంప్ర : 7893744995
AJG-448304

➼ **లేజర్ కటింగ్ మిషన్‌కు** అనుభవం కలిగిన ఆపరేటర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం & రూమ్ సౌకర్యం ప్రభు డిజిటల్స్, 4/5 అరండల్‌పేట, GNT- సంప్ర॥8686998686, 9618888848.
AJG-443368

➼ **శ్రీరామ సిటీ యూనియన్ ఫైనాన్స్ తెనాలి** బ్రాంచి నందు రికవరీ, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (యువకులు) కావలెను. Q: ఏదైనా డిగ్రీ, 29 సం॥లోపు అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత, ఇన్ సెంటివ్స్, TA+DA (ఇంటర్వ్యూ: 10 to 5) సంప్ర : 7995385207, 8978380064
AJG-448083

➼ **ప్రముఖ MNC కంపెనీలో** పనిచేయుటకు RTD ఎంప్లాయిస్ & హౌస్ వైఫ్స్ కావలెను. అర్హత: ఇంటర్ Age: 30 సం॥లు. ఫోన్: 7799010111
RK-557

➼ **7th- డిగ్రీ పాస్/ఫెయిల్ ఐన 39 మంది** స్త్రీ/పు కావలెను. జీ.రూ॥ 9500/-+ కమీషన్ + ఫ్రీరూమ్. సంప్ర॥ 26 సం॥లోపు వారు: సింధూప్రమోషన్స్, 14/3 అరండల్‌పేట, గుంటూరు. ఫోన్: 93985 40342
IMP-12308

➼ **ప్రభుత్వంచే గుర్తించబడిన** AP G.S.T. గల SHRA సంస్థ నందు AM. BM లుగా పనిచేయుటకు 10th, ఇంటర్, డిగ్రీ P/F అయిన 28 సం॥లోపు యువకులకు ఉచిత శిక్షణ, శిక్షణ లో 6500 to 8000, శిక్షణ అనంతరం 25,000+బైక్ సదుపాయం రూం ఫ్రీ. Cont : 9000449325
AJC-439683

➼ **A.P. Govt. Reg** గల Indian H.R.B.M.C. కంపెనీ నందు పర్మినెంట్‌గా Job చేయుటకు 10th to డిగ్రీ P/F అయిన 18 -26 సం॥లోపు యువకులకు ఉచిత శిక్షణలో స్టైఫండ్ 7000+ ఫ్రీ రూం. శిక్షణ అనంతరం పర్మినెంటు చేసి 20,000 సంపాదన + బైక్ సదుపాయం కలదు. Cont : 9515153289
AJC-439686

➼ **ప్రముఖ ఫైనాన్స్ కంపెనీలలో మరియు బ్యాంకు** అనుబంధ సంస్థలలో పని చేయుటకు అకౌంటెంట్స్, ఆఫీస్‌వర్కర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ అర్జంటుగా కావలెను. రూం + భోజనం ఫ్రీ. వెహికల్ అలవెన్స్ కలదు. సం॥ సెల్: 81791 47174, 88869 84931
AJY-438673

డిజిటల్ ఇండియా పేమెంట్స్ లిమిటెడ్

➼ **RBL Bank Cash Points (ఆధార్ పేమెంట్స్)** ను జిల్లాలో ప్రతి గ్రామంలో స్థాపించి నిర్వహించుటకు మండల స్థాయి డిస్ట్రిబ్యూటర్‌లు, Agents కావలెను. ఫోన్: 7729997365, 6281175762
AJG-443359

రియల్ ఎస్టేట్

➼ **గజం : 3500, విద్యా, వైద్య,** వాణిజ్య కేంద్రంగా త్వరలో గ్రేటర్ మున్సిపాలిటి జిల్లా కాబోవుచున్న నర్సరావుపేటలో సెంటు 1,69,500/- కరెంటు, కన్వర్షన్, 30 అ॥రో॥, 11వేల రూ॥ బుకింగ్, సంక్రాంతికి రిజిస్ట్రేషన్ ఫ్రీ. సంప్ర॥ 9000679320.
AJG-442506

➼ **ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన కోటప్పకొండ** ప్రక్కన 30 ఎకరాల DTCP వెంచర్ నందు 12-36 నెలల సులభవాయిదాలలో తక్కువ ధరలో ప్లాట్‌లు అమరావతి దగ్గర CRDA అప్రూవల్ ప్లాట్లు కలవు. సెల్ : 9550695955.
SAAA-633

PLOT FOR SALE

➼ **నూతన రాజధాని దగ్గరలో, మంగళగిరి** హైవే, నూతన సాఫ్ట్‌వేర్ కంపెనీ, 11 అంతస్తుల హైరేజ్ అపార్ట్‌మెంట్ మధ్య తూర్పు ఫేసింగ్ గల 2018 చ॥గ॥ల స్థలం అమ్మకం లేదా డెవెలప్‌మెంట్‌కు కలదు. ఫోన్: 99899 99057, 88855 50507
AJG-448301

➼ **తెనాలి రైల్వేస్టేషన్ నుండి కట్టెవరం** వెళ్ళె దారిలో కొబ్బరి తోటలు దగ్గర ఇళ్ళ మధ్యలో 200చ॥గ॥ స్థలం తక్కువ రేటుకు కలదు. ఫోన్: 9676139786, 98488 88846
SAAA-636

➼ **నరసరావుపేట- కోటప్పకొండ సమీపంలో** DTCP లే అవుటులో ప్లాట్లు 133చ॥గ॥లు రూ4,80,000 మాత్రమే 36 నెలలు తరువాత ప్లాటు వద్దంటే 2రూ॥ వడ్డితో క్యాష్ బ్యాక్. ఫోన్: 8247579837
NV-167

FLAT FOR SALE

➼ **గుంటూరు విద్యానగర్ 1వ లైను** Exten వైశ్యా బ్యాంక్ కాలనీ 3వ లైనులో నూతన Super Lexuary 3BHK, 3 Flats (2112) Sft తూర్పు ఫేసింగ్ అమ్మకము. ఫోన్: 7702688899
RK-554

➼ **గుంటూరు ఇన్నర్‌రింగ్ రోడ్డు భాష్యం స్కూల్ ప్రక్కన 1250** SFT గల 2BHK ఫ్లాట్స్ 100% వాస్తు కలిగిన Bank లోన్ మరియు తీయని గ్రౌండ్ వాటర్ సౌకర్యం కలదు. శ్రీ మానస బిల్డర్స్ & డెవలపర్స్. ఫోన్: 9346441024
RK-524

అద్దెకు

➼ **గుంటూరు SP గారి బంగ్లా ఎదురు,** తూర్పు ఫేస్, రెండు గదులు మరియు ఒక గది 24 గం॥లు మంచి నీరు, అన్ని వసతులతో ఫ్యామిలీలకు, బ్యాచిలర్స్‌కు అద్దెకు కలదు. 9959125860
AJG-443062

కమర్షియల్

➼ **గుంటూరు, కాకానిరోడ్డు,** రిలయన్స్ పెట్రోలు బంకు వెనుక ఇన్నర్‌రింగ్‌రోడ్డు దగ్గరలో 7000చ॥అ॥లు గల గోడౌన్ అద్దెకు ఇవ్వబడును. ఫోన్ : 9246483681.
AJG-443042

➼ **గుంటూరు నాజ్ సెంటర్, సెంట్రల్ ప్లాజా** నందు ఎంట్రన్స్ షాపు నెం: 24, 1000Sft డూప్లెక్స్. హాస్పటల్స్, హోటల్స్‌కు, సెల్ పాయింట్‌లకు, బట్టల షాపులకు, అన్ని కమర్షియల్ పర్పస్‌లకు ఉపయోగపడు షాపు అద్దెకు ఇవ్వబడును. ఫోన్: 9394088181
AJG-443036

గోల్డ్ ఫైనాన్స్

➼ **గోల్డ్ నెటిక్- బంగారం కొనబడును, బ్యాంకులలో** తాకట్టు సంస్థలలో ఉన్న బంగారం విడిపించి కొత్త బంగారం ధరకే కొనబడును. మరియు గిఫ్ట్ కూపన్ ద్వారా బహుమతులు పొందండి. 96427 96420, 96427 96421
AJO-433414

➼ **బంగారం బ్యాంకులలో ప్రైవేట్ సంస్థలలో** తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధర ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్. సెల్ : 95813 29448
AJB-442410

➼ సంప్ర॥ సెల్ : **99515 29962** బంగారం బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్
AJB-442415

➼ **బంగారం బ్యాంకులలో & ఇతర ప్రైవేట్** సంస్థలలో వస్తువులను విడిపించి వారి కన్నా అధిక ఋణం ఇవ్వబడును & కొనబడును. సెల్ : 99487 05090, 91605 55654
AJB-442484

➼ **బంగారం బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో** తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. సెల్ : 91606 90477
AJB-442476

బిజినెస్ ఆఫర్

➼ **రూ.500 పెట్టుబడితో నెలకు** అధికంగా లాభాలను ఆర్జించే అద్భుతమైన అవకాశం కొరకు సంప్రదించండి ☎ 9100889946 / 9100889947
AJH-15888

ఎడ్యుకేషన్

➼ **జనవరి 18కే డిగ్రీ (Dis) తో ఆంధ్రా** యూనివర్శిటీ One Sitting/ పూర్వవిద్య లేకుండా 2 1/2 సం॥రాల B.Sc, B.Com, BA, B.Tech లను ఒకే సం॥లో ఇంటర్ 10th ల పాస్‌తో పొందుటకై సంప్ర॥ శ్రీ సత్యసూర్య. ఫోన్: 9346446079
AJG-443043

స్పోకెన్ ఇంగ్లీష్

➼ **చాలెంజ్ ఇంగ్లీషు 50 గళ్ళలో** 50 రోజులలో మాట్లాడు రేపటి నుండి 5 రోజులు ఫ్రీ క్లాసులుకు హాజరుకండి. ప్రామాణిక, 7/1 అరండల్‌పేట, గుంటూరు. ఫోన్ : 9440539029.
RK-560

మ్యారేజ్ సర్వీసెస్

➼ **సప్తపది మ్యారేజెస్** అన్ని కులముల వారికి 1వ & 2వ సంబంధములు చూడబడును. డాక్టర్స్ ఉద్యోగులకు NRI & రైతులకు మీడియటర్స్ కుడా 9/1 అరండల్‌పేట, మేడపైన గుంటూరు. కాపులకు మా ప్రత్యేకత ఫోన్: 9494470164. www.sapthapadhaimarriages.com
RK-555

టూర్స్ & ట్రావెల్స్

➼ **ఉజ్జయినీ, కాశీ** యాత్ర స్పెషల్, సత్రాలు+భోజనం+టిఫిన్ కలిపి పదిరోజులు ప్యాకేజి, 9559/- మాత్రమే. సంప్ర॥ ఆర్గనేజర్ యర్రం శెట్టి రాంబాబు. ఫోన్: 9908377790
AJG-448203

ఆయుర్వేదం

➼ **అల్సర్ పేగుపూత** ఎంత తీవ్రంగా ఉన్నఆపరేషన్ లేకుండా తగ్గించబడును వారం రోజులు మందు ఉచితం డా॥ V.R.K మూర్తి B-26 SVN కాలనీ మెయిన్ రోడ్ గుంటూరు. ఫోన్: 9290018792
AA-512

జ్యోతిష్యం

➼ **జ్యోతిష్య శాస్త్రం తెలిసి శాస్త్రం** మీద గౌరవం ఉండి వందల, వేల జాతకాలు రిశర్చ్ చేస్తు జీవనఉపాధి పొందాలనుకునే బ్రాహ్మణులు సంప్ర॥ C/o సప్తపది మ్యారేజెస్. ఫోన్: 7680902457
Rk-562

సినిమా ఛాన్స్

➼ **మా బ్యానర్‌లో నిర్మిస్తున్న** వెబ్‌సిరీస్ మరియు కథాబలంతో ఉన్న సినిమాకి నూతన నటీనటుల ఎంపిక జరుగుచున్నది ఆసక్తి గల సం॥ఔట్ డోర్-7730864238
AJI-15934

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.
బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు.
పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్





లైట్ అప్ 2018

ప్రపంచంలోనే అతి ఎత్తయిన బిల్డింగ్ బుర్జ్‌ఖలీఫా.. మరో రికార్డును తన ఖాతాలో వేసుకుంది. 2018 నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతూనే గిన్నిస్ రికార్డును సొంతం చేసుకుంది.

- బుర్జ్‌ఖలీఫా వేదికగా జరిగిన కొత్త సంవత్సరం వేడుకల్లో 'లైట్ అండ్ సౌండ్ షో' పర్యాటకులకు వినోదం పంచింది.
- కొత్త సంవత్సరం అనగానే ఏ దేశంలో అయినా సాధారణంగా బాణాసంచా కాల్చి వేడుకలు జరుపుతారు. దానికి భిన్నంగా యూఏఈ మాత్రం దుబాయ్‌లో అదిరిపోయే లైటింగ్‌షోను ఏర్పాటు చేసింది.

ఈ షోకు 'లైట్‌అప్ 2018' అని పేరు పెట్టారు. ఈ షోను అద్భుతంగా తీర్చిదిద్దేందుకు ఐదు నెలల ముందు నుంచే సన్నాహాలు ప్రారంభించారు. మొత్తం 300 మంది నిపుణులు అన్ని రోజుల పాటు పరిశ్రమించి అద్భుతమైన లైటింగ్ దృశ్యాలను ఆవిష్కరించారు.

- కొత్త సంవత్సరం వేడుకల కోసం దుబాయ్‌లోని బుర్జ్‌ఖలీఫా వద్ద యూఏఈ ఏర్పాటు చేసిన లైటింగ్ అండ్ సౌండ్‌షోకు అనేక ప్రత్యేకతలున్నాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)స్థాపకులు షేక్ జాయేద్ బిన్‌కు నివాళిగా ఈ లైట్ అండ్ సౌండ్ షోను ఏర్పాటు చేశారు. 2018 సంవత్సరాన్ని 'ఇయర్ ఆఫ్ జాయెద్'గా యూఏఈ ప్రకటించింది.
- ఇది ప్రపంచంలోనే అతిపెద్ద లైట్ అండ్ సౌండ్ షోగా గిన్నిస్ రికార్డులకెక్కింది.

✧ లైట్‌అప్‌షోకు అవసరమైన వస్తువులను వివిధ దేశాల నుంచి తెప్పించారు.

✧ 7 కి. మీ. పొడవైన విద్యుత్ వైర్లను, 25 కి. మీ. పొడవైన తాళ్లను వాడారు.

✧ నేపథ్య సంగీతాన్ని దుబాయ్, కైరోల్లోని స్టూడియోల్లో రికార్డు చేశారు.

✧ 80 మంది సంగీత కళాకారులు పాల్గొన్నారు.

- బుర్జ్ ఖలీఫా బిల్డింగ్ మొత్తానికి లైట్‌షోతో ఏర్పాటు చేశారు.
- ఇది విస్తీర్ణంలో 20 ఫుట్‌బాల్ మైదానాలంత (సుమారు 27 ఎకరాలు) ఉంటుంది.
- ఇంతకు ముందు ఈ రికార్డు చైనాలోని ఐసీసీ బిల్డింగ్ పేరు మీద ఉంది.

నోరు తిరుగుతోందా?

How much wood, would a woodchuck chuck if a woodchuk, could chuck wood?




పొడుపు కథ

కాళ్లు లేవు గానీ నడుస్తుంది. కళ్లు లేవు గానీ ఏడుస్తుంది. ఏమిటది?



పజిల్ పూరించండి



పద్యం

నిండునదులు పారు నిలిచి గంభీరమై
వెర్రివాగు పారు వేగఁబొర్లి
అల్పుడాడురీతి నధికుండు నాడునా?
విశ్వదాభిరామ వినురవేమ.

భావం : సెలయేరు వేగంగా ప్రవహించి అన్నింటినీ ధ్వంసం చేసినట్టే జ్ఞానం లేని వాడు ఆవేశంతో అన్ని పనులూ చెడగొడుతాడు. వివేకవంతుడు నిండు నది వలె పనులు సక్రమంగా పూర్తి చేస్తాడు.

జంతర్ మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ణపయంరి ▶..............
2. భవంవై ▶..............
3. శ్చితానిర్థం ▶..............
4. ధుబంత్రులుమి ▶..............
5. కరాపోలుక ▶..............

ఆణిముత్యం

ఓర్పు అనేది ఎంత చేదుగా ఉంటుందో, దానివల్ల లభించే ప్రతిఫలం అంత తియ్యగా ఉంటుంది.




జతపరచండి

ఈ ప్రముఖులనూ, వారి స్మారక స్థలాలనూ జతపరచండి

1. మహాత్మాగాంధీ	ఎ. శక్తిస్థల్
2. జవహర్‌లాల్‌నెహ్రూ	బి. విజయ్‌ఘాట్
3. లాల్‌బహదూర్ శాస్త్రి	సి. రాజ్‌ఘాట్
4. ఇందిరాగాంధీ	డి. శాంతివనం
5. బాబూ జగ్జీవన్‌రామ్	ఇ. చైత్రభూమి
6. బి.ఆర్. అంబేద్కర్	ఎఫ్. సమతాస్థల్

పదాలు కనుక్కోండి

shoe
duck
doll
globe
block
green



x	k	c	o	l	b
l	n	e	e	r	g
l	g	l	o	b	e
o	q	n	c	w	c
d	n	s	h	o	e
u	w	k	c	u	d

జంబ్లింగ్ వర్డ్స్



1. LICPOE ______
2. IRF ______
3. RICME ______
4. MMCOISIONRE ______
5. SPINEORCT ______

దారి కనుక్కోండి



చిత్రంలో కనిపిస్తున్న వాటిని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

ఒకటికి మూడు

1. కుక్క
2. DOG
3. कुत्ता



నీడలు గుర్తించండి



జవాబులు

పజిల్ పూరించండి : 17 (కనుక్కోవాల్సిన సంఖ్య ఎదురుగా ఉన్న రెండు అంకెలను కూడాలి 9+8=17), జతపరచండి: 1 సి, 2 డి, 3 బి, 4 ఎ, 5 ఎఫ్, 6 ఇ. జంబ్లింగ్ వర్డ్స్ : 1. POLICE, 2. FIR, 3. CRIME, 4. COMMISSIONER , 5. INSPECTOR, పొడుపు కథ : మేఘం, జంతర్‌మంతర్ : 1. పరిణయం, 2. వైభవం, 3. నిశ్చితార్థం, 4. బంధుమిత్రులు, 5. రాకపోకలు

What is myopia?



N. Sunilkumar
Senior Faculty

Sr. Inter PHYSICS

RAY OPTICS

VERY SHORT ANSWER QUESTIONS

1. Define focal length and radius of curvature of a concave lens.

Ans: Focal length of a concave lens is the distance between optical centre and principal focus of the lens.
Radius of curvature of a concave lens is the radius of the sphere from which the lens is cut.

2. What are the laws of reflection through curved mirrors?

Ans: **Laws of reflection:**
1. The angle of reflection is equal to the angle of incidence.
2. The incident ray, reflected ray and the normal to the reflecting surface at the point of incidence lie in the same plane.

3. Define 'power' of a convex lens. What is its unit?

Ans: The power of a convex lens is defined as the tangent of the angle by which a lens converges a beam of light falling at unit distance from the optical centre. It is reciprocal of focal length $P = \frac{1}{f}$

SI unit of power of lens is dioptre (D).

4. What is dispersion? Which composite colour gets relatively more dispersed?

Ans: The phenomenon of splitting of white light into its constituent colours is known as dispersion.
Violet colour is relatively more dispersed.

5. What is myopia? How can it be corrected?

Ans: When the light from a distant object get converged at a point infront of retina then the distant object is not clearly visible. This defect is called myopia or short-sightedness.
Myopia is corrected by using spectacles having divergent lens (concave lens)
(or)
If the image of a distant object is focussed before the retina then it can not be seen clearly. This defect of eye is called myopia.

6. What is hypermetropia? How can it be corrected?


Ans: When the image of near object is formed behind the retina then near objects are not clearly visible. This defect of eye is called hypermetropia. Hypermetropia can be corrected by using spectacles having convergent lens.

SHORT ANSWER QUESTIONS

7. Define critical angle. Explain total internal reflection using a neat diagram.

Ans: The angle of incidence corresponding to an angle of refraction of 90^0 is called critical angle. i.e for a given pair of media.

When light travelling from denser medium towards rarer medium is incident on the interface of two media at an angle greater than critical angle it is totally reflected back into denser medium. This phenomenon is called total internal reflection.



Explanation:

When light ray enters from denser medium to a rarer medium it bends away from normal as shown by the ray AO_1B.

The incident ray AO_1 is partially reflected (O_1C) and partially refracted (O_1B). Here angle of refraction 'r' is greater than angle of incidence (i).


As the angle of incidence increases the angle of refraction also increases and finally bacomes $\frac{\pi}{2}$ as shown for ray AO_3. Here refracted ray AO_3D grazes the interface.

Now, if the angle of incidence is further increased as shown for ray AO_4 the refraction is not possible and the incident ray is totally reflected back into denser medium which is called total internal reflection.


8. With a neat labelled diagram explain the formation of image in a simple microscope.

Ans: A simple microscope is a converging lens of small focal length.

In a simple microscope object is to be kept at a distance less than or equal to focal length of lens and eye is very close to lens. This forms an erect, magnified and virtual image between object and infinity.



When the object is at distance equal to focal length of the lens, the rays from the object after passing through the lens are parallel to each other. Hence image is formed at infinity as shown in figure (a)



When the object is at a distance less than focal length f of the lens, the rays after passing through the lens diverge away. When these diverging rays are produced back they meet between object and infinity i.e. image is formed between object and infinity (generally at near point) as shown in figure (b).


LONG ANSWER QUESTIONS

9. (a) Define snell's law. Using a neat labelled diagram derive the expression for the refractive index of the material of an equilateral prism.
(b) A ray of light, after passing through a medium, meets the surface separating the medium from air at an angle of 45^0 and is just not refracted. What is the refractive index of the medium?

Ans: **Snell's law:** The ratio of sine of angle of incidence (i) to the sine of angle of refraction (r) is a constant. This is called Snell's law.

$\frac{\sin i}{\sin r} = \text{constant}$ or $\frac{\sin i}{\sin r} = \mu_{21}$

Here, n_{21} is refractive index of second medium with respect to first medium which is a constant for a given pair of media and for a given wave length of light.



Expression for refractive index of material of prism:
Consider a triangle prism ABC
Let the angle of incidence and angle of refraction of first face AB are i and r_1
The angle of incidence at second face AC be r_2 and angle of refraction or angle of emergence be e.
Here, The angle between emergent ray RS and direction of incident ray PQ is called angle of deviation δ.
From quadrilateral AQNR

$\angle A + \angle QNR = 180^0$ ...(i) ($\because$ angles at vetices Q and R are right angles)

From triangle QNR, $r_1 + r_2 + \angle QNR = 180^0$ ...(ii)

from Eq. (i) and (ii), $r_1 + r_2 = A$ ...(iii)

As total deviation δ is external angle in triangle QMR

$\delta = (i - r_1) + (e - r_2)$

$\delta = i + e - A$ ...(iv)

From Eq.(iv) it is clear that angle of deviation depends upon angle of incidence.
From the graph between angle of incidence (i) and angle of deviation (δ) as shown in figure except for $i = e$ the ray will have same deviation for two values of i and e

At minimum deviation D_m the refracted ray inside the prism is parallel to base BC.

When $\delta = D_m$ we have $i = e$ and $r_1 = r_2$

$\therefore$ from Eq. (iii) $2r = A$ or $r = \frac{A}{2}$

from Eq. (iv) $D_m = 2i - A$ or $i = \frac{A + D_m}{2}$

The refractive index of prism material with respect to surroundings is

$$\mu_{21} = \frac{\mu_2}{\mu_1} = \frac{\sin i}{\sin r} = \frac{\sin\left(\frac{A + D_m}{2}\right)}{\sin\left(\frac{A}{2}\right)}$$

$$\therefore \mu_{21} = \frac{\sin\left(\frac{A + D_m}{2}\right)}{\sin\left(\frac{A}{2}\right)}$$


(b) Angle of incidence $i = 45^0$
angle of refraction $r = 90^0$
refractive index $n = ?$
As the ray of light is travelling from denser towards rarer (air) medium

$$\mu = \frac{\sin r}{\sin i} = \frac{\sin 90^0}{\sin 45^0} = \frac{1}{\left(\frac{1}{\sqrt{2}}\right)} = \sqrt{2} = 1.414$$

10. (a) Using a neat labelled diagram derive the mirror equation. Define linear magnification.
(b) An object is placd at 5cm from a convex lens of focal length 15cm. What is the position and nature of the image?

Ans. Mirror equation is the relation between object distance (u) image distance (v) and focal length (f)

$\frac{1}{v} + \frac{1}{u} = \frac{1}{f}$



Derivation: Consider a concave mirror MPN of focal length f
Let an object AB is kept on the principal axis at a distance 'u' from the pole 'P' of the mirror. Consider three rays from A as shown in figure.
The ray AM parallel to principal axis after reflection passes through focus F.
The ray ACN passing through centre of curvature retraces its path after reflection.
The ray AP incident at pole 'P' is reflected back following the laws of reflection.
Now the point A' where all these rays meet is in the image of point 'A'. In the same way the image of point B is at B'.
Here for the object AB image $A'B'$ is formed at a distance v from the pole.
For paraxial rays MP is almost a straight line perpendicular to CP.
From similar triangles $A'B'F$ and MPF

$\frac{B'A'}{PM} = \frac{B'F}{FP}$ or $\frac{B'A'}{BA} = \frac{B'F}{FP}$ ($\because PM = AB$) ...(i)

Also as $\angle APB = \angle A'PB'$ the triangles $A'B'P$ and ABP are also similar.

$\therefore \frac{B'A'}{BA} = \frac{B'P}{BP}$ ....(ii)

From Eq.(i) and (ii)

$\frac{B'F}{FP} = \frac{B'P}{BP}$ ....(iii)

But $B'F = B'P - FP$

$\therefore$ Eq. (iii) becomes. $\frac{B'P - FP}{FP} = \frac{B'P}{BP}$

Now taking the cartesian sign convention

$B'P = -v, FP = -f$ and $BP = -u$

$\frac{-v-(-f)}{-f} = \frac{-v}{-u}$ or $\frac{v}{f} - 1 = \frac{v}{u}$

$\frac{v}{f} = 1 + \frac{v}{u}$ $\therefore \frac{1}{f} = \frac{1}{v} + \frac{1}{u}$

This relation is mirror equation.

Linear magnification: Linear magnification is defined as the ratio of height of the image to height of the object.

$m = \frac{h'}{h} = -\frac{v}{u}$

(b) Object distance $u = -5cm$
focal length $f = 15cm$
image distance $v = ?$

from lens formula, $\frac{1}{v} - \frac{1}{u} = \frac{1}{f}$

$\frac{1}{v} + \frac{1}{5} = \frac{1}{15}$

$\frac{1}{v} = \frac{1}{15} - \frac{1}{5} = \frac{1-3}{15} = \frac{-2}{15}$ $\therefore v = -7.5cm$

Image is virtual.

సామవేదంలో 'సామ' అనే పదానికి సరైన అర్థం?

ప్రాచీన భారతదేశ చరిత్ర

పోటీ పరీక్షల ప్రత్యేకం

ఇండియన్ హిస్టరీ



ఎస్.రాజా చక్రధర్
సీనియర్ ఫ్యాకల్టీ

1. ఆర్యులు భారతదేశంలో స్థిరపడిన సంవత్సరం?
ఎ) క్రీ.పూ.2000 బి) క్రీ.పూ.1750
సి) క్రీ.పూ.1500 డి) క్రీ.పూ.1000

2. ఆర్యులు భారతదేశంలో నివసించిన తొలి ప్రాంతానికి గల పేరు?
ఎ) గంగా యమున అంతర్వేది బి) ఎగువ సింధు
సి) హిమాలయాలు డి) సప్తసింధు

3. ఆర్యులు స్థానికంగా నివాసం ఏర్పర్చుకొన్న సింధు ప్రజలను ఏ పేరుతో వ్యవహరించేవారు?
ఎ) ద్రవిడులు బి) దస్యులు
సి) పాణీలు డి) దేశీయులు

4. ఆర్యులు ఆగమనం, వారి స్వస్థలాలకు సంబంధించి, రచయితల అభిప్రాయంలో సరైనది?
ఎ) ఆర్యులు జన్మస్థలం యురేషియా - మాక్స్‌ముల్లర్
బి) ఆర్యుల తొలి నివాసం పర్షియా - రోడ్స్
సి) ఆర్యులు టిబెట్ ప్రాంతవాసులు - దయానంద సరస్వతి డి) పైవన్నీ

5. ఆర్యులు ఆర్కిటిక్ ప్రాంతం నుంచి వలసవచ్చారని పేర్కొంటూ 'ద ఆర్కిటిక్ హోమ్ ఆఫ్ ఆర్యన్స్' గ్రంథాన్ని రచించింది?
ఎ) లాసెన్ బి) బాలగంగాధర్ తిలక్
సి) రాజారామ్మోహన్‌రాయ్ డి) ఎవరూ కాదు

6. ఆర్యుల గురించి, వారి ఇష్ట దైవాల గురించి తెలిపే భోగజ్‌కోయి శాసనాన్ని ఎక్కడ కనుగొన్నారు?
ఎ) టర్కీ బి) ఇరాన్ సి) ఇండోనేషియా డి) చైనా

7. ఆర్య సంస్కృతికి ప్రతీకమైన వేదాలను 'అపౌరుషేయాలు' అనడానికి కారణం?
ఎ) ప్రపంచంలో తొలి మత గ్రంథాలు కావడం
బి) వీటిని మానవులు సృష్టించలేదు
సి) ప్రాచీన కాలానికి చెంది ఉండటం డి) పైవన్నీ

8. కర్మ, భక్తి, యోగ, జ్ఞాన మార్గాలను గురించిన చర్చలు ఉన్న వేద భాగం?
ఎ) అరణ్యకాలు బి) బ్రాహ్మణాలు
సి) ఉపనిషత్తులు డి) ఏవీకావు

9. భారత ఆధ్యాత్మిక చింతనకు మూలాధారాలు?
ఎ) ఉపనిషత్తులు బి) అరణ్యకాలు
సి) ఉపవేదాలు డి) బ్రాహ్మణాలు

10. ప్రపంచంలో అతి ప్రాచీన గ్రంథం?
ఎ) రుగ్వేదం బి) జెండ్ అవెస్తా
సి) ఓల్డ్ టెస్ట్‌మెంట్ డి) పంచ్‌జంగ్

11. రుగ్వేదానికి సంబంధించి కింది వాటిలో వాస్తవాన్ని గుర్తించండి?
ఎ) రుగ్వేదంలో మండలాలు 10
బి) రుగ్వేదంలో శ్లోకాలు 1028
సి) రుగ్వేదంలో 1028 సార్లు ప్రయోగించిన పదం 'ఓం'
డి) పైవన్నీ

12. పురుష సూక్తంలో చాతుర్వర్ణ వ్యవస్థను ప్రస్తావించిన వేదం?
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం

13. రుగ్వేదంలో ప్రస్తావించిన జంతువు, ముఖ్యనదిని పేర్కొనండి?
ఎ) ఆవు - గంగానది బి) ఏనుగు - సింధునది
సి) పులి - గంగానది డి) సింహం - సరస్వతి

14. ఆంధ్రుల ప్రస్తావన ఉన్న ఐతరేయ బ్రాహ్మణం ఏ వేదంలో ఉంది?
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం

15. సామవేదంలో 'సామ' అనే పదానికి సరైన అర్థం?
ఎ) సంగీతం బి) మధురం సి) గీతం డి) శ్రావ్యం

16. బ్రాహ్మణాల్లో పెద్దదైన శతపథ బ్రాహ్మణం ఏ వేదంలో ఉంది?
ఎ) రుగ్వేదం బి) యజుర్వేదం
సి) సామవేదం డి) అధర్వణవేదం

17. 'సత్యమేవ జయతే' అనే వాక్యం ఉన్న మండోక ఉపనిషత్తు ఏ వేదంలో ఉంది?
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం

18. కింది వాటిలో అధర్వణవేదానికి సంబంధించి వాస్తవం ఏది?
ఎ) ఆయుర్వేద వైద్యానికి నిలయం
బి) మంత్రాలు, వశీకరణ శక్తులకు నిలయం
సి) గణిత శాస్త్రానికి నిలయం డి) పైవన్నీ

19. కింది వాటిలో వేదాంగాలు, వాటి అంశాల సరిజత క్రమం.

1. కల్ప	ఎ. సక్రమ ఉచ్ఛారణ
2. శిక్ష	బి. సూత్రాలు
3. నిరుక్త	సి. స్వర ఉచ్ఛారణ
4. చందస్సు	డి. భాషోత్పత్తి
5. జ్యోతిష్యం	ఇ. భవిష్యత్ తరం

ఎ) ఎ, బి, సి, డి, ఇ బి) ఇ, డి, సి, బి, ఎ
సి) బి, ఎ, డి, సి, ఇ డి) ఎ, డి, సి, ఇ, బి

20. కింది వాటిలో ప్రాచీన కాలం నాటి నదులను నూతన పేర్లతో జతపరచండి.
ఎ) అస్కిణి - చీనాబ్ బి) సురౌపి - సరస్వతి
సి) సుతుద్రి - సట్లెజ్ డి) పైవన్నీ

21. ఆర్యుల రాజ్యాలకు గల పేరు?
ఎ) నగర రాజ్యాలు బి) తెగల రాజ్యాలు
సి) ఉన్నత రాజ్యాలు డి) వలస రాజ్యాలు

22. ఆర్య తెగల మధ్య జరిగిన చారిత్రక యుద్ధం?
ఎ) దశరాజగణ యుద్ధం బి) తెగ రాజుల యుద్ధం
సి) కురుక్షేత్ర యుద్ధం డి) ఏదీకాదు

23. దశరాజగణ యుద్ధంలో విజయం సాధించిన భరత తెగ పాలకుడు?
ఎ) సుధాముడు బి) శత్రుఘ్నుడు సి) తక్షుడు
డి) భరతుడు

24. ఆర్యుల పరిపాలనలో వివిధ స్థాయులను తెలిపే పాలన క్రమం.
ఎ) గ్రామ - విష్ - కుల - జన
బి) కుల - గ్రామ - విస్ - జన
సి) జన - కుల - విష్ - గ్రామ
డి) విస్ - గ్రామ - కుల - జన

25. ఆర్యుల కాలంలో సభ, సమితుల కర్తవ్యం?
ఎ) పన్నుల వసూళ్లు బి) సలహా సంస్థలు
సి) శాసన సంస్థలు
డి) గ్రామ పాలన సంస్థలు

26. రుగ్వేదం కాలంలో అత్యంత ప్రాముఖ్యం పొందిన ప్రభుత్వ ఉద్యోగి?
ఎ) సేనాని బి) యువరాజు
సి) పురోహితుడు డి) గ్రామణి

27. ఆర్యుల కాలంలో ప్రజాస్వామ్య విధానానికి నిదర్శనంగా నిలిచే లక్షణం?
ఎ) గ్రామ పాలన బి) రాజును ఎన్నుకోవడం
సి) స్త్రీలకు ఉన్నత అవకాశాలు ఇవ్వడం
డి) కుల వ్యవస్థ లేకపోవడం

28. తెగలోని ప్రజలందరికీ సభ్యత్వం కలిగి, రాజన్‌ను ఎన్నుకొనే సంస్థ?
ఎ) సభ బి) సమితి
సి) విధాత డి) గణ

29. రుగ్వేద ఆర్యుల ప్రధాన వృత్తి?
ఎ) వడ్రంగం బి) వ్యవసాయం
సి) పశుపోషణ డి) వాణిజ్యం

30. పశువుల మందల కోసం ఆర్య తెగల మధ్య జరిగే యుద్ధాలు?
ఎ) పాణీలు బి) గోవిష్టులు సి) గవిష్టీ డి) గణాలు

31. ఆర్యులకాలంలో పరిపాలన అధికారులు, విధులకు సంబంధించి సరైనది?
ఎ) గూఢచారి - స్పాస బి) రక్షక భటుడు - జీవగృభ
సి) పచ్చిక మైదానాల పర్యవేక్షకుడు - వ్రజపతి
డి) పైవన్నీ

32. ఆర్యుల కాలంలో సోమ, సుర అనేవి?
ఎ) గ్రామసభలు బి) రెవెన్యూ డివిజన్లు
సి) మత్తు పానీయాలు డి) న్యాయస్థానాలు

33. రుగ్వేద ప్రజలు తమ రక్షణ కోసం రాజుకు చెల్లించే పన్ను?
ఎ) బలి బి) భాగ సి) సుల్క డి) పైవన్నీ

34. రుగ్వేద కాల యుద్ధాల్లో తరచూ వాడే పదం 'పురు చరిస్ను' అంటే?
ఎ) పదాతి దళాలు బి) రథాల వరుసలు
సి) అశ్విక దళాలు డి) కదిలే కోటలు

35. ఆర్యుల కాలంలో విశ్వపర, లోపాముద్ర, గార్గి, ఘోష్ అనేవారు?
ఎ) వేద పండితులు బి) మహిళా విద్వాంసులు
సి) మహిళా పాలకులు డి) రాజు బంధువులు

36. ఆర్యులు ఎక్కువగా ధరించే వస్త్రాలు?
ఎ) పట్టు వస్త్రాలు బి) నూలు వస్త్రాలు
సి) ఉన్ని వస్త్రాలు డి) పైవన్నీ

37. ఆర్యుల ఆభరణంగా, ప్రామాణిక ద్రవ్యంగా చెలామణి అయినది?
ఎ) నిష్కం బి) శతమానం సి) కర్షాపణం డి) సువర్ణం

38. ఆర్యులు గుర్రాలను ఎక్కువగా ఏ కార్యక్రమాలకు ఉపయోగించారు?
ఎ) వ్యవసాయం బి) యుద్ధాలు
సి) రథ పందేలు డి) రవాణా

39. ఆర్యులకు సంబంధించి వస, అభివసు, నివి అనేవి దేనికి సంబంధించినవి?
ఎ) వస్త్రాలు బి) ఆహార పదార్థాలు
సి) పన్నులు డి) నాణేలు

40. ఆర్యుల ప్రధాన ఆరాధ్య దైవం?
ఎ) ఇంద్రుడు బి) బ్రహ్మ
సి) మహేశ్వరుడు డి) శ్రీరాముడు

41. రుగ్వేద ఆర్యులు ఇంద్రుడిని ఏ పేరుతో పూజించేవారు?
ఎ) విజయుడు బి) పురంధరుడు
సి) వజ్రాయుధుడు డి) సురరాజు

42. సర్వాంతర్యామిగా, నీతి పాలకుడిగా ఆర్యులు ఏ దేవుడ్ని ఆరాధించారు?
ఎ) ఇంద్రుడు బి) వరుణుడు
సి) ఆశ్విని దేవతలు డి) అగ్ని

43. ఆర్యులు మధ్యవర్తి, పథకృతి అనే పేర్లతో ఆరాధించే దైవం?
ఎ) ఇంద్రుడు బి) వరుణుడు సి) అగ్ని డి) సోముడు

44. నార్డిక్ జాతికి చెందిన ఆర్యులు అనుసరించిన మతాన్ని 'హెనోథీయిజం' అంటారు. దాని అర్థం?
ఎ) ప్రకృతి ఆరాధన బి) దేవుడు సర్వాంతర్యామి
సి) అన్ని మతాలు ఒక్కటే
సి) దేవుడు ఒక్కడే,
రూపాలు వేరు

45. రాజకీయ అంశాల్లో రుగ్వేద, మలివేద కాలాల మధ్య తేడాల్లో సరైనది.
ఎ) రాజన్ విరాట్, సామ్రాట్ బిరుదులు ధరించారు
బి) సభ, సమితులు ప్రాధాన్యం కోల్పోయాయి
సి) మహిళల స్వేచ్ఛ అడుగంటింది డి) పైవన్నీ

46. పురోహితుడికి వధువును కానుకగా ఇవ్వడాన్ని ఏ వివాహంగా పరిగణిస్తారు?
ఎ) ఆర్ష వివాహం
బి) దైవ వివాహం
సి) బ్రహ్మ వివాహం
డి) ప్రజాపత్య వివాహం

47. వరకట్నం, కన్యాశుల్కం లేకుండా జరిగే వివాహాలను ఆర్యుల కాలంలో ఏమని పిలిచారు?
ఎ) ఆర్ష వివాహం
బి) అసుర వివాహం
సి) ప్రజాపత్య వివాహం
డి) బ్రహ్మ వివాహం

48. భారతదేశంలో క్రీ.పూ. 1000లో ఇనుమును కనుగొన్న ప్రాంతం?
ఎ) గాంధార బి) తక్షశిల సి) వారణాసి డి) గిరివ్రజం

49. మలివేద కాలంలో విధులు నిర్వహించే ఉద్యోగుల్లో సరైనది.
ఎ) సంగ్రాహిత - కోశాధికారి
బి) బాగదఘ - పన్నుల వసూళ్లు
సి) అక్షవహ - జూదగృహ పర్యవేక్షణ డి) పైవన్నీ

50. భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే గ్రంథాలు వాటి సంఖ్యను తెలిపే సరైన క్రమం?
ఎ) వేదాలు 4, ఉపవేదాలు 4, ఉపనిషత్తులు 108, పురాణాలు 18
బి) వేదాలు 4, ఉపవేదాలు 5, ఉపనిషత్తులు 100, పురాణాలు 3
సి) వేదాలు 4, ఉపవేదాలు 4, ఉపనిషత్తులు 100, పురాణాలు 21
డి) వేదాలు 4, ఉపవేదాలు 6, ఉపనిషత్తులు 108, పురాణాలు 18

51. పంచమవేదం, జయసంహితగా పేరుపొందిన భారత ఇతిహాస గ్రంథం?
ఎ) రామాయణం బి) మహాభారతం
సి) భాగవతం డి) ఏదీకాదు

52. కురుక్షేత్రంలో కౌరవ పాండవుల మధ్య చారిత్రక యుద్ధం జరిగిన సంవత్సరం?
ఎ) క్రీ.పూ.800 బి) క్రీ.పూ.750
సి) క్రీ.పూ.700 డి) క్రీ.పూ.620

సమాధానాలు

1) సి	12) ఎ	23) ఎ	34) డి	45) డి
2) డి	13) డి	24) బి	35) బి	46) బి
3) బి	14) ఎ	25) సి	36) సి	47) సి
4) డి	15) డి	26) సి	37) ఎ	48) ఎ
5) బి	16) బి	27) బి	38) ఎ	49) డి
6) బి	17) డి	28) బి	39) ఎ	50) ఎ
7) బి	18) డి	29) సి	40) ఎ	51) బి
8) సి	19) సి	30) సి	41) బి	52) బి
9) ఎ	20) డి	31) డి	42) బి	
10) ఎ	21) బి	32) సి	43) సి	
11) డి	22) ఎ	33) ఎ	44) డి	

అడ్మిషన్స్

ఏపీ ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాలు

ఆంధ్రప్రదేశ్‌లోని 164 ఆదర్శ పాఠశాలల్లో 2018-19 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశానికి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ దరఖాస్తులు కోరుతోంది.

అర్హత: సంబంధిత జిల్లాలో ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2017-18 విద్యా సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు అర్హులు. ఆయా పాఠశాలల్లో 2016-17, 2017-18 సంవత్సరాల్లో నిరవధికంగా చదివి ఉండాలి.

వయసు: 01-09-2016 నుంచి 31-08-2008 మధ్య జన్మించివారై ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా

ప్రవేశ పరీక్ష తేదీ: 2018 ఏప్రిల్ 8

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా

దరఖాస్తు ప్రారంభం: 2018 జనవరి 16

చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 16

వెబ్‌సైట్: http://cse.ap.gov.in/DSE/

మ్యాట్ - ఫిబ్రవరి 2018

దేశవ్యాప్తంగా ఉన్న వివిధ మేనేజ్‌మెంట్ సంస్థలోని ఎంబిఏ, పిజిడిఎం కోర్సుల్లో ప్రవేశానికి ఆలిండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ఎఐఎంఏ) దరఖాస్తులు కోరుతోంది.

అర్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత. డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు కూడా అర్హులే.

ఎంపిక: మేనేజ్‌మెంట్ ఆప్టిట్యూడ్ టెస్ట్(మ్యాట్) ద్వారా

ప్రవేశ పరీక్ష తేదీ:
2018 ఫిబ్రవరి 4 (పేపర్ బేస్డ్ టెస్ట్), 2018 ఫిబ్రవరి 10 (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్)

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్

చివరి తేదీ: 2018 జనవరి 26

వెబ్‌సైట్: http://apps.aima.in/matfeb18/

లే అవుట్లు ఇలా...



రాజధాని ప్రాజెక్టులపై జరిగిన సమావేశంలో పాల్గొన్న శ్రీధర్, షన్మోహన్, షుకూర్ తదితరులు

- 6 నెలల్లో ప్రతి ఎల్పీఎస్ జోన్‌లో కొంత అభివృద్ధి
- ఆయా పనులపై ఫెసిలిటేషన్ సెంటర్ల ద్వారా రైతులకు అవగాహన
- త్వరలోనే ఎల్పీఎస్ లేఅవుట్ల డిజైన్లకు ఆమోదం, పీఎంసీల నియామకం
- మార్చి 10లోగా ప్రతి ప్రభుత్వ హౌసింగ్ ప్యాకేజీల్లో స్టిల్ట్ శ్లాబ్ సిద్ధం
- మరిన్ని రిగ్‌లను వెంటనే సమకూర్చుకోవాల్సిందిగా నిర్మాణ సంస్థలకు ఆదేశాలు
- ఏప్రిల్ 15కల్లా సీఆర్డీయే ప్రాజెక్ట్ కార్యాలయ భవనం పూర్తి చేయాలి
- రాజధానిలో పేదలకు నిర్మించే గృహాల షెడ్యూల్ సమర్పించండి
- ఎల్పీఎస్ జోన్ల అభివృద్ధి, ప్రభుత్వ గృహ సముదాయాల నిర్మాణంపై శ్రీధర్ సమీక్ష

అమరావతి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): రాజధానికి భూములిచ్చిన రైతులకు బదులుగా కేటాయించిన ప్లాట్లలో ఎల్పీఎస్ లేఅవుట్ల అభివృద్ధికి సంబంధించిన డిజైన్లను త్వరలోనే ఆమోదించనున్నట్లు సీఆర్డీయే కమిషనర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ వెల్లడించారు. పనులు చేపట్టిన ప్రతి ఎల్పీఎస్ జోన్‌లోనూ కొంతభాగాన్ని ఆరు మాసాల్లో పూర్తిస్థాయిలో అభివృద్ధి పరచాల్సిందిగా సంబంధిత కాంట్రాక్ట్ సంస్థలను ఆయన ఆదేశించారు. ఇలా అభివృద్ధి చేసిన భాగాలను రైతులకు నమూనాలుగా చూపుతామన్నారు. అమరావతిలోని ఎల్పీఎస్ లేఅవుట్లు, ప్రభుత్వ గృహ సముదాయాల నిర్మాణంలో పురోగతిని సమీక్షించేందుకు విజయవాడలోని సీఆర్డీయే ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఆయన అధికారులు, నిర్మాణ సంస్థలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఎల్పీఎస్ జోన్లలో 5 ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేస్తామని, ఈ కేంద్రాల్లో సంబంధిత జోన్లలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి ప్రదర్శించడంతోపాటు రైతులకు వివరించడం ద్వారా వాటిపై వారికి పూర్తిస్థాయి అవగాహన కల్పిస్తామన్నారు. ఆయా జోన్లకు ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ (పీఎంసీ)లను నియమిస్తున్నట్లు కూడా శ్రీధర్ ప్రకటించారు.

అనంతరం రాజధానిలో ప్రజాప్రతినిధులు, వివిధ క్యాటగిరీల అధికారులు, ఉద్యోగుల కోసం నిర్మిస్తున్న ప్రభుత్వ గృహ సముదాయాలకు సంబంధించిన 3 ప్యాకేజీ పనుల పురోగతిని కమిషనర్ సమీక్షించారు. మార్చి 10 లోగా ప్రతి ప్యాకేజీలోనూ స్టిల్ట్ శ్లాబ్ వేయాల్సి ఉందని చెప్పిన ఆయన తదనుగుణంగా పనుల వేగాన్ని పెంచాలన్నారు. నిర్దేశించిన మేరకు పైల్స్ ఫౌండేషన్ పనులు జరిగేందుకుగాను మరిన్ని రిగ్‌లను వెంటనే సమకూర్చుకోవాల్సిందిగా నిర్మాణ కంపెనీలను ఆదేశించారు. ఆయా సంస్థలకు గ్రావెల్ కేటాయింపులకు సంబంధించిన ఉత్తర్వులు విడుదలయ్యాయని చెప్పిన ఆయన నిర్మాణ పనులకు అవసరమైన విద్యుత్తు సరఫరాకు సంబంధించిన ఏర్పాట్లను గవర్నమెంట్ కాంప్లెక్స్ ఏరియాలోనే జరపాలని పేర్కొన్నారు. అన్ని ప్రాజెక్ట్ సైట్లలో వెంటనే సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. నిర్మాణ పనులు చురుగ్గా సాగేలా పీఎంసీలు వ్యవహరిస్తూ, ఎప్పటికప్పుడు తమకు అన్ని వివరాలు తెలియజేస్తుండాలని చెప్పారు. ఆయా ప్రాజెక్టు సైట్లలో అవసరమైన భద్రతా ప్రమాణాలన్నీ అమలయ్యేలా కూడా పీఎంసీలు చూడాలని ఆదేశించారు.

రాయపూడి సమీపంలో ప్రజాప్రతినిధులు, అఖిల భారత సర్వీస్ అధికారుల కోసం ప్యాకేజీ-1లో భాగంగా నిర్మిస్తున్న గృహాల గురించి సంబంధిత కాంట్రాక్ట్ సంస్థ ఎన్సీసీ. ప్రతినిధులు, ఎస్.ఇ.సీహెచ్ ధనుంజయ తెలిపారు. నేలపాడులో ఎన్జీవోల కోసం ప్యాకేజీ-2లో నిర్మించే గృహాల పనులు సాగుతున్న తీరుపై సంబంధిత కంపెనీ ఎల్ అండ్ టీ ప్రతినిధులు, ఎస్.ఇ. జక్రయ్య; నేలపాడులోనే ప్యాకేజీ-3గా గెజిటెడ్ అధికారులు, క్లాస్-4 ఉద్యోగులకు నివాసాలను నిర్మిస్తున్న షాపూర్జీ పల్లోంజీ సంస్థ ప్రతినిధులు ఆయా పనుల గురించి వివరించారు.

ఎఫర్డబుల్ హౌసింగ్ పథకంలో భాగంగా రాజధానిలో పేదల కోసం నిర్మిస్తున్న గృహాల పురోగతిపై టిడ్కో ప్రతినిధులతో శ్రీధర్ సమీక్షించారు. ప్రాజెక్ట్ కాలవ్యవధి పట్టిక (షెడ్యూల్)ను సమర్పించాల్సిందిగా నిర్మాణ సంస్థ కేఎంవీ ప్రతినిధులను ఆయన ఆదేశించారు.

కొండమరాజుపాలెం వద్ద నిర్మాణంలో ఉన్న సీఆర్డీయే ప్రాజెక్ట్ కార్యాలయ భవన నిర్మాణ పనులగురించి సంబంధిత కాంట్రాక్ట్ సంస్థ ప్రికా ప్రతినిధులతో సమీక్షించారు. ఏప్రిల్ 15కల్లా ఈ భవనాన్ని పూర్తి చేసే లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు.

సీఆర్డీయే అదనపు కమిషనర్ సగిలి షణ్మోహన్, సీఈలు ఎం.ఎ.షుకూర్, టి.ఆంజనేయులు, కె.రాజేంద్రప్రసాద్, జక్కా శ్రీనివాసరావు, ఇన్‌ఫ్రాస్ట్రక్చరల్ అదనపు డైరెక్టర్ ఎన్.వి.ఆర్.కె.ప్రసాద్, ఎస్.ఇ.లు ఎం.జక్రయ్య, సీహెచ్ ధనుంజయ, ఎం.ప్రభాకరరావు, ప్రాజెక్ట్ మేనేజర్ సీహెచ్ దొరబాబు, మెగా, బీఎస్ఆర్ కంపెనీల ప్రతినిధులతోపాటు జోన్ 1, 2, 3 ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీలైన ట్రాక్టబెల్, ఈజీఐఎస్ ఇండియా, దోర్ష్, సీబీఆర్ఈ ప్రతినిధులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

క్షణ.. క్షణం ఉత్కంఠ..!

- మీడియాతో మాట్లాడని బదరీనాథ్‌బాబు
- అన్నీ కమిటీకి చెప్పానన్న పార్థసారథి
- విచారణకు హాజరైన వైదిక కమిటీ సభ్యులు

విజయవాడ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): దుర్గగుడిలో డిసెంబరు 26వ తేదీ రాత్రి జరిగిన ఘటనపై ప్రభుత్వం నియమించిన ద్విసభ్య కమిటీ సభ్యులు శ్రీరామశర్మ, రఘునాథ్ కొండపైకి చేరుకున్నప్పటి నుంచి క్షణం క్షణం ఉత్కంఠగా మారింది. ఎవరు ఏమి చెబుతారో అన్నదానిపై కూడా ఆలయ అధికారులు నిఘాపెట్టడం గమనార్హం! అక్కడున్న సీసీ కెమెరాల ద్వారా అందరి రాకపోకలను అధికారులు గమనించారు. మీడియాను విచారణ జరుగుతున్న గదులలోకి అనుమతించలేదు.

మీడియాతో మాట్లాడని బదరీనాథ్‌బాబు

దుర్గగుడిలో డిసెంబరు 26వ తేదీ రాత్రి ప్రత్యేకంగా ఆలయాన్ని చేసి శుద్ధీకరణ పేరుతో తంతు నడిపించడానికి ముఖ్య కారకుడైన ఆలయ ముఖ్య అర్చకుడు బదరీనాథ్‌బాబు ప్రభుత్వం నియమించిన ద్విసభ్య కమిటీ ఎదుట హాజరయ్యారు. ఆయనను 40 నిమిషాలకు పైగా విచారించారు. చాలాసేపటి తరువాత బయటకు వచ్చిన అయన మీడియాతో మాట్లాడడానికి నిరాకరించారు. లోపల ఏమి జరిగింది. మీ వివరణ ఏమిటీ చెప్పండి అని మీడియా కోరగా, 'బాబూ నన్ను వదిలేయండి' అంటూ వెళ్లిపోయారు. ఆయన వెంటే ఉన్న పార్థసారథి అలియాస్ రాజాను కూడా మీడియా చుట్టుముట్టింది, రోజు రోజుకు ఉత్కంఠ రేపుతున్న దుర్గగుడిలో 26వ తేదీ రాత్రి జరిగిన ఘటనపై ఆయన వివరణ ఇవ్వడానికి నిరాకరించారు. అసలు లోపల పూజలు జరిగాయా? ఏం జరిగింది?అనే విషయాలపై గుచ్చి గుచ్చి అడిగినా ఆయన నోరు మెదపలేదు. చివరికి 'తాను అంతా కమిటీ ముందు చెప్పా'నంటూ ఆటో ఎక్కి వెళ్లిపోయారు. అంతకుముందు శంకర శాండిల్య, రంగావఝల శ్రీనివాసశాస్త్రి, బుజ్జి తదితరులు ద్విసభ్య కమిటీ ఎదుట హాజరై తాము చెప్పాల్సింది చెప్పారు. శంకర శాండిల్య మీడియాతో మాట్లాడుతూ, ఉన్నదే చెప్పామని, 26వ తేదీ రాత్రి గుడిలో పూజలు జరగలేదని, అదే తాము వివరించామని చెప్పారు. అయితే, లోపలికి వెళ్లిన వారంతా ఉన్నతాధికారుల ఒత్తిడి మేరకు ఒకేమాట చెప్పినట్లుగా తెలుస్తోంది. కొందరు మాత్రం నియమావళికి విరుద్ధంగా ఆలయాన్ని మూసివేసిన తరువాత మళ్లీ తెరవడం తప్పిదమేనని చెప్పినట్లుగా తెలుస్తోంది.



శంకరశాండిల్య

బదరీనాథ్ బాబుదే...

ఆలయంలో శుద్ధి చేయడానికి డిసెంబరు 23వ తేదీనే బదరీనాథ్‌బాబు ఈవోను అనుమతి కోరినట్లుగా, ఆమె అనుమతి ఇచ్చినట్లుగా కొందరు చెప్పారు. అయితే ఈ విషయాన్ని వైదిక కమిటీ సభ్యులతో గాని, ఇతర అర్చకులకు ఎవరికీ తెలియపరచలేదని, వారిద్దరి మధ్యనే వ్యవహారమంతా నడిచినట్టుగా కూడా కొందరు తెలిపారు. ఆలయంలో పూజలు జరిగాయా లేవా అన్న విషయమై ఏ ఒక్కరూ స్పష్టంగా చెప్పలేదని సమాచారం.



అంతరాలయ అర్చకులు శ్రీనివాసశాస్త్రి, బుజ్జి తదితరులు

శుక్రవారం ఉదయం ఇంద్రకీలాద్రికి విచారణాధికారులు చేరుకోవడం, ఈవో కూడా ఉదయాన్నే రావడం, వైదిక కమిటీ సభ్యులు, ఇతర అర్చకులు అందరూ అక్కడకు చేరుకోవడంతో ఏం జరుగుతుందోనన్న దానిపై ఉత్కంఠతో ఎదురు చూశారు. విచారణ జరుగుతున్న గదిలోకి వేరెవరనీ అనుమతించలేదు, మధ్యాహ్నం 2.30గంటలకు విచారణాధికారుల్లో ఒకరైన రఘునాథ్ భోజనం చేసి మళ్లీ గదిలోకి వెళ్లారు. ఆ తరువాత కొద్దిసేపటికి బయటకు వె ళుతున్న ఆయనను మీడియా ప్రశ్నించినప్పుడు తాము 40 మందిని విచారించామని, శనివారం నివేదికను ఇస్తామని తెలిపారు.

జోన్-12 అభివృద్ధికి రూ.1574 కోట్లతో అంచనాలు

'హ్యాం' విధానంలో టెండర్లను ఆహ్వానించిన సీఆర్డీయే

అమరావతి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): రాజధానిలోని ఎల్పీఎస్ లేఅవుట్లతో కూడిన జోన్ల అభివృద్ధికి ఒకదాని వెంబడి మరొకదానికి టెండర్లు పిలుచుకుంటూ వెళ్తున్న ఏపీసీఆర్డీయే అదే కోవలో మరొక జోన్ కోసం బిడ్లను ఆహ్వానిస్తోంది. రాజధాని గ్రామాల్లోని కురగల్లు, నవులూరు, నిడమర్రుల్లో రైతులకు కేటాయించిన రిటర్నబుల్ ప్లాట్లతో కూడిన ఎల్పీఎస్ లేఅవుట్లలోని కొన్ని కొన్ని భాగాలతో కలిపి ఏర్పాటు చేసిన ఎల్పీఎస్-12 జోన్‌ను 'హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ బేసిస్ (హ్యాం)' విధానంలో రూ.1573.92 కోట్ల అంచనా వ్యయంతో అంతర్జాతీయస్థాయి మౌలిక వసతులతో అభివృద్ధి పరచాలని సీఆర్డీయే నిర్ణయించింది.

ఈ జోన్‌లో అత్యుత్తమ ప్రమాణాలతో కూడిన రహదారులు, డ్రెయిన్లు, కల్వర్టులు, తాగునీరు, మురుగునీటి వ్యవస్థలు, ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, విద్యుత్తు- ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ ఇత్యాది వ్యవస్థల కోసం యుటిలిటీ డక్ట్లు,రీయూజ్ వాటర్‌లైన్,అవెన్యూ ప్లాంటేషన్ తదితరాలను ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు అనుగుణంగా ఏర్పాటు చేసేందుకు అవసరమైన పరిశీలన, డిజైన్ల రూపకల్పనతోపాటు ఆయా సౌకర్యాలను కల్పించేందుకు ఇంత పెద్దమొత్తం అవసరమని నిపుణులు అంచనా వేశారు. ఈ బిడ్‌ను దక్కించుకున్న సంస్థ ఆయా వసతులను ఏర్పాటు చేయడంతోపాటు పదేళ్ల పాటు వాటి నిర్వహణ బాధ్యతలను కూడా చూడాల్సి ఉంటుందని టెండర్ ప్రకటనలో సీఆర్డీయే పేర్కొంది. ఆసక్తి గల సంస్థలు తమ బిడ్లను సమర్పించేందుకు ఈ నెల 10నుంచి వచ్చే నెల 12వ తేదీ వరకు గడువునిచ్చింది.

సచివాలయ స్పోర్ట్స్ మీట్ విజేతలకు బహుమతులు





విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఉన్నతాధికారులు రవిచంద్ర, ముఖేష్‌కుమార్ మీనా

అమరావతి, జనవరి 5(ఆంధ్రజ్యోతి):సచివాలయం ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షిక స్పోర్ట్స్ మీట్-2007 విజేతలకు సచివాలయంలోని 3వ బ్లాకులోని సంఘకార్యాలయంలో శుక్రవారం ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిచంద్ర, టూరిజం శాఖ కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా బహుమతులు అందజేశారు. క్రికెట్, రన్నింగ్, షటిల్ తదితర పోటీల్లో పురుష, మహిళా విజేతలకు ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేశారు. ముఖేష్‌కుమార్ మీనా మాట్లాడుతూ నూతన రాష్ట్రంలో మొదటిసారిగా నిర్వహించిన సచివాలయ ఉద్యోగుల క్రీడా పోటీలను విజయవంతం చేసినందుకు అభినందనలు తెలిపారు. మరో అధికారి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. విన్నర్స్‌గా, రన్నర్స్‌గా నిలవడం కంటే పాల్గొనడం ముఖ్యమన్నారు. సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఉప్పుటూరి మురళీకృష్ణ మాట్లాడుతూ వయసుతో సంబంధం లేకుండా ఉద్యోగులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారన్నారు. ఆలిండియా సివిల్ సర్వీసెస్ స్విమ్మింగ్- 2016లో కాంస్య పతకం సాధించిన కె.వెంకట్రావు, సౌత్ ఏషియన్ వెటరన్ టేబుల్ టెన్నిస్‌లో రజత పతకం సాధించిన బి.సుజాతలను సభకు పరిచయం చేశారు. క్రీడల విభాగం సంయుక్త కార్యదర్శి ఎన్ఎస్ పవన్‌కుమార్ మాట్లాడుతూ.. సచివాలయం 6 బ్లాకుల్లోని పురుష, మహిళా ఉద్యోగులను 4 గ్రూపులుగా, 31 టీములుగా విభజించి మొత్తం 61 ఈ వెంట్లలో పోటీలు నిర్వహించినట్లు వివరించారు.

సంక్షిప్త సమాచారం

ఈ గవర్నెన్స్ ప్రాధాన్యతను గుర్తించాలి

తాడేపల్లి టౌన్, జనవరి 5: ఈ గవర్నెన్స్ ప్రాధాన్యతను ప్రతి ఒకరూ గుర్తించాలని రాష్ట్ర దేవాలయ పాలనా సంస్థ సంచాలకులు డాక్టర్ చిలకపాటి విజయరాఘవాచార్యులు తెలిపారు. శుక్రవారం తాడేపల్లి సీతా కార్యాలయంలో ఈ గవర్నెన్స్-ఈప్రగతి అనే అంశంపై రెండు రోజులు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా విజయరాఘవాచార్యులు మాట్లాడుతూ నేటి ఎలక్ట్రానిక్ యుగంలో మారిన పరిస్థితులకు అనుగుణంగా మనం, మన పనివిదానాలు మారాలని సూచించారు. రాష్ట్ర దేవాదాయ శాఖ ఐటీ విభాగం మేనేజరు పీవీడీ ప్రసాదు ఈ ప్రొక్యూర్‌మెంట్-ఈ టెండర్లు-ఈప్రగతి అంశాలపై చర్చించి అవగాహన కల్పించారు. సంస్థ ఉపసంచాలకులు చంద్రశేఖరరావు, హరిహర పీఠానికి చెందిన హరేశ్వరానంద స్వామి, ముఖ్య శిక్షణా సమన్వయకర్త భారతి పాల్గొన్నారు.

భవిష్యత్ టెక్నాలజీ ఇండియాదే

- యూనివర్సిటీ ఆఫ్ నార్త్ కోర్నోలియా ప్రొఫెసర్ డాక్టర్ జేమ్స్ కార్నాడ్

తాడేపల్లి, జనవరి 5: భవిష్యత్ టెక్నాలజీ ఇండియాదేనని యూనివర్సిటీ ఆఫ్ నార్త్ కోర్నోలియా ప్రొఫెసర్ డాక్టర్ జేమ్స్ కార్నాడ్ తెలిపారు. వడ్డేశ్వరం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డాక్టర్ జేమ్స్ కార్నాడ్

లోని కేఎల్‌యూలో సిగ్నల్ ప్రాసెసింగ్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ సిస్టమ్(స్పేసెస్-2018)పై శుక్రవారం జరిగిన అంతర్జాతీయ సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా డాక్టర్ జేమ్స్ కార్నాడ్ ఎంబెడెడ్ సిస్టమ్స్ అనే అంశంపై టెక్సాస్ ఇన్‌స్ట్రుమెంట్స్ ద్వారా కేఎల్ వర్సిటీ విద్యార్థులచే పరిశోధనలు చేయించారు. అనంతరం సావనీర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేఎల్‌యూ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ ఎల్ఎస్ఎస్ రెడ్డి, డీఆర్డీవో విశ్రాంత శాస్త్రవేత్త డాక్టర్ ఎం. లక్ష్మీనారాయణ, సదస్సు చైర్మన్ డాక్టర్ వీఎస్సీ ప్రభాకర్, డీన్ డాక్టర్ హబీబుల్లాఖాన్, కన్వీనర్ డాక్టర్ వి.రాజేష్, కో కన్వీనర్ డీవీ రత్నం, డాక్టర్ ఎం సుమన్ తదితరులు పాల్గొన్నారు. కేఎల్‌యూ అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ, వీసీ డాక్టర్ సత్యప్రసాద్, రిజిస్ట్రార్ ఉమామహేశ్వరరావు తదితరులు అభినందించారు.

స్వచ్ఛంగా.. ఆహ్లాదంగా







స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా నగరంలోని మరుగుదొడ్లను శుభ్రపరిచి రంగులు వేసి చుట్టూ మొక్కలు నాటి ఆహ్లాదకరంగా మార్చారు. అపరిశుభ్రతకు నిలయాలుగా ఉండే పరిశరాలను శుభ్రంగా మార్చారు. వివిధ రకాల మొక్కలతో తీర్చిదిద్దారు. దీంతో దారి వెంట వెళ్ళే వారి చూపరులను ఆకట్టుకుంటున్నాయి.

సిటీ ప్లస్

11న మెగా గ్రౌండింగ్ మేళా

● బ్యాంకర్లు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశాలు

గుంటూరు(కార్పొరేషన్), జనవరి 5: జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఈ నెల 11న నిర్వహించబోయే మెగా గ్రౌండింగ్ మేళాకు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలని బ్యాంకర్లను కలెక్టర్, నగరపాలకసంస్థ ప్రత్యేక అధికారి కోన శశిధర్ తెలిపారు. శుక్రవారం కార్పొరేషన్‌లోని కౌన్సిల్‌హాలులో బ్యాంకర్లతో జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్, క్రిస్టియన్ మైనార్టీ, ముస్లిం మైనార్టీ, ఫెడరేషన్ కింద దరఖాస్తు చేసుకున్న లోన్లు, అర్జీలపై పూర్తిస్థాయిలో బ్యాంకుల వారీగా మేనేజర్లతో, సంబంధిత నగరపాలక సంస్థ సీఈవోలతో సమీక్షించారు. బ్యాంకు మేనేజర్లు నిర్దేశిత లక్ష్యాల ప్రకారం ఆమోదించిన అర్జీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పురోగతి కనిపించని బ్యాంకులకు మిగిలిన అర్జీలను పరిష్కరించేందుకు రెండు రోజులు మాత్రమే ఆఖరి గడువుగా విధించారు. బ్యాంకర్లు లోన్ల మంజూరు విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. లక్ష్యాలను అధిగమించిన బ్యాంకు మేనేజర్లను ఈ సందర్భంగా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. కొందరు బ్యాంకు మేనేజర్లకు దరఖాస్తులు పంపకపోవడంపై సీఈవోలపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. లబ్ధిదారుల ఎంపిక, పథకాల మంజూరులో సీఈవోలు బ్యాంకర్ల సమన్వ



యంతో పని చేయాలన్నారు. ఇదే చివరి అవకాశంగా సీఈవోలకుఇస్తున్నామని హెచ్చరించారు. ఈ విషయంలో ప్రతిభను కనబర్చిన సీఈవోలను బెస్ట్ ఉద్యోగులుగా సిఫార్సు చేస్తామని, నిర్లక్ష్యంగా ఉన్న సీఈవోలపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. కార్యక్రమంలో జేసీ కృతిక శుక్లా, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా అనురాధ, లీడ్ బ్యాంక్ మేనేజర్ సుదర్శనరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలాజీనాయక్, బీసీ కార్పొరేషన్ ఈడీ రెడ్డమ్మ, డీసీ ఏసుదాసు, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.



శాంతి ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే ముస్తఫా, మాజీ ఎమ్మెల్యే మస్తాన్‌వలి, షౌకత్, మత పెద్దలు

సర్వమత సమైక్యత వర్ధిల్లాలి

● మతోన్మాదశక్తులను దేశం నుంచి తరిమి కొట్టాలి

● ముస్లిం మైనార్టీల భారీ శాంతి ర్యాలీ... భారీగా తరలి వచ్చిన మహిళలు

గుంటూరు, జనవరి 5: సర్వమత సమైక్యత వర్ధిల్లాలంటూ శుక్రవారం గుంటూరులో ముస్లింలు భారీ శాంతి ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎన్నడూ లేని విధంగా ముస్లిం మహిళలు భారీగా పాల్గొన్నారు. బీఆర్ స్టేడియం వద్ద ప్రారంభమైన ర్యాలీ పాతబస్టాండ్, జిన్నాటవర్ సెంటర్ మీదగా హిందూ కళాశాల కూడలి వరకు జరిగింది. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ మతోన్మాద శక్తులను దేశం నుంచి తరమి కొట్టాలని పిలుపునిచ్చారు. రాజమండ్రిలో మౌజన్ హత్య, ఆ తరువాత జరిగిన పరిణామాలను నిరసిస్తూ అక్కడ సర్వమత సమైక్యత, దేశ శాంతిని కాంక్షిస్తూ ప్రార్ధనలు నిర్వహించారు. దేశ శాంతిని కాపాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో తూర్పు ఎమ్మెల్యే ముస్తఫా, మాజీ ఎమ్మెల్యే మస్తాన్ వలి, టీడీపీ నాయకుడు షేక్ షౌకత్, కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ వహీద్, పీఎఫ్ఐ అధ్యక్షుడు షేక్ వహీద్, ముస్లిం వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు షబ్బీర్ అహ్మద్, రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ జావెద్, క్వాజీ ముఫ్తీ జావెద్, మజ్లీస్ ఉలామ అబ్దుల్ బాసిత్, ముఫ్తి ముజాహిద్, జమాయత్ ఉల్ ఉలేమా అధికార ప్రతినిధి బషీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ బీసీ సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేస్తాం

● అసోసియేషన్ అధ్యక్షుడు కేసన శంకరరావు

గుంటూరు, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ఏపీ బీసీ సంక్షేమ సంఘాన్ని రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో బలోపేతం చేసేందుకు కార్యచరణ ప్రణాళిక రూపొందించినట్లు సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు తెలిపారు. శుక్రవారం నగరంపాలెంలో సంఘం రాష్ట్ర సమావేశంలో ఆయన ప్రసంగించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని 13 జిల్లాల కమిటీలను సమర్థులైన నాయకులతో నియమిస్తామన్నారు. రాష్ట్ర స్థాయి బీసీ సంఘాలను ఐక్యం చేసి కాపులను బీసీల్లో చేర్చడంపై పోరాటాన్ని ఉద్ధృతం చేస్తామన్నారు. బీసీ సంక్షేమ సంఘంలో ఉద్యోగులు, మహిళలు, విద్యార్థుల భాగాస్వామ్యాన్ని పెంచుతామన్నారు. యువజన విద్యార్థి సంఘాల సమన్వయంతో రాష్ట్రంలో ఉన్న లక్షా 80 వేల ఉద్యోగాల ఖాళీల భర్తీకి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విధంగా కార్యక్రమాలు చేపడతామన్నారు. సంఘ రాష్ట్ర కార్యాలయాన్ని గుంటూరులో ఏర్పాటు చేసేందుకు నిర్ణయించామన్నారు. సమావేశంలో నాయకులు కేఆర్ సాల్మన్‌రాజు, అంగిరేకుల ఆదిశేష కొలగాని కిషోర్, ఎస్ఆర్ నాగభూషణం, సూరగాని నాగేశ్వరరావు, కుమ్మర క్రాంతికుమార్, చందోలు శ్రీనివాసరావుని సభ్యత్వ నమోదు, క్రమశిక్షణ కమిటీలో నియమించామన్నారు. సమావేశంలో చంద్రగిరి కరుణకుమారి, జిల్లా అధ్యక్షుడు ఈడే మురళీకృష్ణ, హన్మంతరావు, చాముండేశ్వరి, సూరగాని లక్ష్మి, రామకృష్ణగౌడ్, నరేష్‌యాదవ్, కన్నా మాష్టారు, ఎం రాజు పాల్గొన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న కేసన శంకరరావు

తాడికొండ

యువత క్రీడా స్ఫూర్తి కలిగి ఉండాలి : సర్పంచ్

తుళ్ళూరు, జనవరి 5 : యువత క్రీడా స్ఫూర్తి కలిగి ఉండాలని ఉద్దండ్రాయునిపాలెం సర్పంచ్ బత్తుల కోటేశ్వరావు అన్నారు. శుక్రవారం గ్రామంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమం సందర్భంగా యువకులకు వాలీ బాల్ పోటీలు, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన టీంను సర్పంచ్ కోటేశ్వరావు, తహసీల్దార్ పూర్ణచందరావు అభినందించారు. వారికి బహుమతులు ప్రధానం చేసారు. క్రీడలతో శారీరక ధారుఢ్యం పెంచుకోవచ్చని తహసీల్దార్ పూర్ణచంద్రరావు ఈ సందర్భంగా అన్నారు.

సంక్షిప్త వార్తలు

రేపు తాడికొండలో 5 కె పరుగు

తాడికొండ, జనవరి 5: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ఆదివారం 5 కె పరుగు నిర్వహిస్తున్నట్లు మండల నోడల్ ఆఫీసర్ ఎస్.రాధికా మాధవి శుక్రవారం ఒకప్రటకనలో తెలిపారు. స్థానిక జెండా చెట్టు నుంచి ఉదయం 6 గంటలకు ప్రారంభం అవుతుందని తెలియజేసారు. మండలంలోని యువతీ, యువకులు, పెద్దలు, పోలీసులు, మండల అధికారులు పాల్గొనలని ఎంపీడీవో నరేంద్ర, తహసీల్ధార్ అనిల్ కుమార్ తెలిపారు.

ఎస్టీయూ(డి) డైరీ ఆవిష్కరణ

అమరావతి, జనవరి 5: ఎస్టీయూ(డి) నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. స్థానిక పల్లోటి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ జోజిరెడ్డి, డాక్టర్ శ్రీధర్‌చంద్, ప్రిన్సిపాల్ కృష్ణమోహన్, యూనియన్ నాయకులు యంసాంబశివరావు పాల్గొన్నారు. క్యాలెండర్‌తో పాటు డైరీని ఆవిష్కరించారు.

లేమల్లె చెరువుకు నీరు

అమరావతి, జనవరి 5 : కొన్ని సంవత్సరాలుగా చెరువులోకి నీరు రాక భూగర్భజలాలు అంతరించిపోయి బోర్లు పనిచేయక పోవడంతో రైతులు, గ్రామస్థులు ఇబ్బందులకు గురయ్యారు. ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ చొరవతో నాగార్జున సాగర్ కుడి కాలువ ద్వారా బండారుపల్లి మైనర్ కాలువ నుంచి నీటిని లేమల్లె చెరువుకు నింపుతున్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

తుళ్ళూరు, జనవరి 5 : మంగళగిరి గుడ్ షెఫ్పర్డ్ స్వచ్ఛంద సంస్థ పెదపరిమి గ్రామంలో 67 మంది వృద్ధులకు శుక్రవారం దుప్పట్లు పంపిణీ చేసారు. అనంతరం దొండపాడు గ్రామంలో అసంఘటిత కార్మికులకు బీమా సభ్యత్వాన్ని అందజేసారు. కార్యక్రమంలో సర్పంచ్ కొమ్మినేని శివయ్య పాల్గొన్నారు. మానవ సేవే మాధవ సేవనే ఉద్దేశంతో గుడ్ షెప్పర్డ్ సంస్థ పనిచేస్తుందని సుపీరియర్ సిస్టర్ ఉషా అన్నారు. సంస్థ ప్రతినిధులు అత్తోట పోతురాజు, పుష్పాంజలి పాల్గొన్నారు.

పతాంజలి స్వదేశీ సంకల్పదీక్ష

తాడికొండ, జనవరి 5: పతాంజలి యోగ సంస్థ వారి స్వదేశీ సంకల్ప దీక్ష జరిపామని స్వాద్విమాన్ రాష్ట్ర అధ్యక్షుడు జె.శ్రీనివాస్ తెలిపారు. స్థానిక బీఎస్ఎస్‌బీ కళాశాలలో శుక్రవారం పతాంజలి యోగా సంస్థ వారి దివ్య యోగ మందిర ట్రస్ట్ స్థాపనాదినోత్సవం జరిగింది. కళాశాల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు యోగసానాలు నేర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర సంరక్షకులు బీఎస్ మూర్తి, మహిళా పతాంజలి యోగ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎస్ లక్ష్మీ, కిసాన్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు కె.తిరుమలరావు, అల్ల వెంకటరెడ్డి పాల్గొన్నారు.

వైశ్య సంఘం నాయకులకు అభినందనలు

పెదకాకాని, జనవరి 5 : మండల ఆర్యవైశ్య సంఘం మూడో పర్యాయం అధ్యక్షుడిగా ఎన్నికైన వంకా ప్రసాద్‌ను, ప్రధాన కార్యదర్శి వీరయ్య, కోశాధికారి బాలకృష్ణలను జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి వనమా వేణుగోపాలరావు, అధ్యక్షులు సాధు ప్రతాప్, పరిశీలకులు నాగేశ్వరరావు అభినందించారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి

తాడికొండ, జనవరి 5: గ్రామాలలో సమస్యల పరిష్కారానికే జన్మభూమి సభలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగ నిర్వహిస్తుందని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని రావెల, పాములపాడు గ్రామాలల్లో జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో శుక్రవారం పాల్గొని ప్రసంగించారు. మంచినీటి సమస్య ఉందని, విద్యుత్ స్తంభాల సమస్య ఉందని తెలిపారు. సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలోని పశువైద్యశాల భవన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్, ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ పీ.లక్ష్మీనరసింహం ఆదేశించారు. కార్యక్రమంలో నియోజకవర్గ కో ఆర్డినేటర్ మల్లేశ్వర కుమార్, జిల్లా కో-ఆపరేటివ్ ఆఫీసర్ ఎన్.రాధికా మాధవి, ఎంపీపీ షేక్ రిజ్వానా, మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు, సర్పంచ్ ఆదినారాయణ, తహసీల్ధార్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

పాములపాడులో జరిగిన గ్రామ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలు ఉన్నాయని, స్పెషల్ డ్రైవ్ నిర్వహించి సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఎస్సీ కాలనీ శ్మశానంకు దారి లేకపోవడంతో కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళామని త్వరలోనే శ్మశానానికి దారి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరేంద్రబాబు, సర్పంచ్ నల్లమోతు శ్రీరామాంజనేయులు, సొసైటీ అధ్యక్షుడు రంగారావు, ఎంఈఓ ఇందిరా, వ్యవసాయాదికారి నాగరాజు, విద్యుత్ ఎఈ సుబ్బారావు, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కొప్పురావూరులో...

పెదకాకాని, జనవరి 5 : సంక్షేమ పథకాలను పేదలందరికీ అందించడమే ప్రభుత్వ ఏకైక లక్ష్యమని పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ అన్నారు. పెదకాకాని మండలం కొప్పురావూరులో జరిగిన జన్మభూమి-మా ఊరు సభలో ఆయన ప్రసంగించారు. ఎమ్మెల్యే నరేంద్ర మాట్లాడుతూ కొప్పురావూరు గ్రామ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని స్పష్టం చేశారు. అనంతరం పలువురు విద్యార్థులను, డ్వాక్రా మహిళలను, అధికారులను అభినందించారు. పెన్షన్‌లు, రేషన్ కార్డులు, కాపు రుణాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విన్నకోట పూర్ణ శంకరరావు, ఎంపీటీసీ విన్నకోట సుబ్రహ్మణ్యం, రాష్ట్ర టిడిపి నాయకులు బోయపాటి వెంకట రమణ, సర్పంచ్ తుళ్లూరు నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ విశ్వేశ్వరరావు, జిల్లా పార్టీ నాయకులు దరిసి భాస్కరరావు, వలివేటి మురళికృష్ణ, పలువురు దేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లేమల్లెలో...

అమరావతి, జనవరి 5 : రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేస్తున్న చంద్రన్న బీమా పథకం బాధిత కుటుంబాలకు భరోసాను కల్పిస్తుందని శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ పాలక మండలి సభ్యురాలు కోవూరి ప్రభావతి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని లేమల్లె గ్రామంలో జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ప్రభావతి పాల్గొని గ్రామస్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఇంటిలో కుటుంబ సభ్యులు మరణించినపుడు ప్రభుత్వం చంద్రన్న బీమా ద్వారా అందించే సాయం ఆసరాగా నిలుస్తుందని అన్నారు. కార్యక్రమానికి తహసీల్దార్ భాస్కరరావు అధ్యక్షత వహించారు. మండల విద్యాశాఖ అధికారి ఓవి రామిరెడ్డి మాట్లాడుతూ బడి వయస్సు వచ్చిన పిల్లలను బడికి పంపించేలా తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలన్నారు. సిఐ కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ వాహనాలు నడిపే వారు భద్రతా చర్యలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ శివరామయ్య, సర్పంచ్ మేకల చినచెంచు, ఎంపీటీసీ వై.శేషగిరిమ్మ, ఏఓ లావణ్య, ఏపీఎం రమాదేవి, హౌసింగ్ ఏఈ రమాకాంత్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. నరుకుళ్లపాడులో జరిగిన జన్మభూమిలో గ్రౌండ్ వాటర్ డీడీ రాంప్రసాద్, ఎంపీడీవో రాజగోపాల్, డిప్యూటీ తహసీల్దార్, సర్పంచ్ ఎం.లక్ష్మీ తులసీ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. రెండు గ్రామాలలో గర్భిణులకు శ్రీమంతం నిర్వహించారు. డ్వాక్రా మహిళలకు, పాఠశాల విద్యార్ధులకు, అంగనవాడీ చిన్నారులకు ఆటలపోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.



సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్



జన్మభూమి సభలో మాట్లాడుతున్న ఎంపీపీ పద్మలత

ఉద్దండ్రాయునిపాలెంలో...

తుళ్లూరు, జనవరి 5 : సమస్యలు లేకుండా చేయటమే జన్మభూమి కార్యక్రమాల ఉద్దేశమని ఎంపీపీ పద్మలత, జడ్పీటీసీ బెజవాడ నరేంద్రబాబు అన్నారు. రాయపూడి జన్మభూమిలో ఎంపీపీ పాల్గొనగా, ఉద్దండ్రాయునిపాలెంలో జడ్పీటీసీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముగ్గులు పోటీలు నిర్వహించారు. లంక భూముల విస్తీర్ణ సమస్యలున్నాయని ఉద్దండ్రాయునిపాలెం కార్యక్రమంలో రైతులు అధికారులకు తెలిపారు. వెంటనే పరిష్కారించాలని కోరారు. కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులను లబ్ధిదారులకు అందజేసారు. జడ్పీటీసీ, ఎంపీపీలు మాట్లాడుతూ, పేద ప్రజలకు టీడీపీ ప్రభుత్వంలోనే న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమాలలో రాయపూడి, ఉద్దండ్రాయునిపాలెం సర్పంచ్‌లు నాగమణెమ్మ, బత్తుల కోటేశ్వరావు, ఎంపీడీవో మెహన్‌రావు, తహసీల్దార్ పూర్ణచందరావు, ఇవోపీఆర్‌డీ ఏ.నాగేశ్వరరావు, మాజీ జడ్పీటీసీ దామినేని శ్రీనివాసరావు, టీడీపీ మండల అధ్యక్షుడు ధనేకుల సుబ్బారావు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు అనుమోలు సత్యనారాయణ, ఏఎంసీ చైర్మన్ బి.నరసింహరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. శనివారం మండల పరిధిలోని హరిశ్చంద్రపురం, బోరుపాలెం, అబ్బరాజుపాలెం గ్రామాలలో శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు జన్మభూమి మా ఊరు కార్యక్రమాలు జరుగుతాయని అధికారులు తెలిపారు.

పాలవాగుని పూడ్చటం తగదు : మల్లెల

ప్రత్యామ్నాయ మార్గం చూపకుండానే పాల వాగును పూడ్చటమేమిటని మాజీ ఎంపీపీ, రాయపూడి సొసైటీ అధ్యక్షుడు మల్లెల హరేంద్రనాథ్ చౌదరి, గ్రామస్థులు కొంత మంది శుక్రవారం రాయపూడిలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ప్రశ్నించారు. ఇక్కడ భౌగోళిక పరిస్థితులు తెలుసుకోకుండా సీఆర్‌డీఏ అధికారులు పాలవాగును పూడ్చటాన్ని మల్లెల తప్పుపట్టారు. స్పెషాలాఫీసర్ నాగేంద్రకుమార్, ఎంపీడీవో మోహన్‌రావుకు సీఆర్‌డీఏ డిప్యూటీ కలెక్టర్ ఉమారాణి దృష్టికి వాగు సమస్యను మల్లెల తీసుకొచ్చారు. వర్షాలకు వాగు వెళ్ళే మార్గం లేక గ్రామంలోకి వరద నీరు చేరుతుందని ఆందోళన వ్యక్తం చేసారు. అప్పట్లో మాజీ మంత్రి దివంగత దూళిపాళ్ళ వీరయ్య చౌదరి చొరవ తీసుకొని పాలవాగును ప్రక్షాళన చేసి పంటలను కాపాడి రైతులకు, గ్రామ ప్రజలకు మేలు చేసారన్నారు. దీనిపై సీఆర్‌డీఏ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని జన్మభూమిలో ఫిర్యాదు పత్రాన్ని మల్లెల అందజేసారు. సీఆర్‌డీఏ ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్ళి పరిష్కారిస్తామని అధికారులు హామినిచ్చారు.



వివిధ రకాల జలాలతో మహారుద్రాభిషేక పూజలు నిర్వహిస్తున్న చిత్రం

వైభవంగా మహారుద్రాభిషేకం

పెదకాకాని, జనవరి 5 : తక్కెళ్లపాడులో చంద్రశేఖర స్వామి వార్షిక ఆర్ద్రా మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ నెల 2 నుంచి ఉత్సవాలను ప్రారంభించి నిత్యం వివిధ రకాల పూజలను నిర్వహిస్తున్నారు. శుక్రవారం లోక కళ్యాణార్థం మూడు అడుగుల మట్టి శివలింగానికి మహారుద్రాభిషేకాన్ని జరిపించారు. వివిధ రకాల జలాలతో శివునికి అభిషేకాలు నిర్వహించారు. పెదకాకాని, తక్కెళ్లపాడు, ఉప్పలపాడు, రామచంద్రపాలెం, గుంటూరు నగరం నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కూరెళ్ల వెంకట చంద్రశేఖర్ ప్రసాద్, నిర్వహణ కమిటీ సభ్యులు పాములపాటి భవాని ప్రసాద్, నందిపాటి నాగేశ్వరరావు, నందిపాటి చౌడేశ్వరరావు, మున్నంగి పాములు, లోకవరపు అప్పారావు, కారంపూడి నారాయణరావు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 6,8,9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఆరోగ్యం మెరుగవుతుంది. ఆస్పత్రులు, ఫార్మా, రెస్టారెంట్లు, రిక్రియేషన్ రంగాల వారు పై అధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి ప్రోత్సాహకరం. విందు, వినోదాల్లో ఉల్లాసంగా పాల్గొంటారు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): పొదుపు పథకాలు లాభిస్తాయి. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతములకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. బంధుమిత్రులతో సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు.



మిథునరాశి: (మే21-జూన్21): సమీక్షలకు అనుకూలం. గృహావసరాల కోసం అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల సహకారం లభిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకర సమయం.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వేడుకల్లో పాల్గొంటారు. శుభవార్త అందుకుంటారు. బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. జన సంబంధాలు విస్తరిస్తాయి. స్టేషనరీ, ప్రింటింగ్, కమ్యూనికేషన్ల రంగాల వారికి శుభప్రదం. ప్రియతములతో ఉల్లాసంగా గడుపుతారు.



సింహరాశి: (జూలై24-ఆగస్టు23): అదనపు ఆదాయం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అనుకూలం. సహోద్యోగుల ఆర్థిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, చిట్‌ఫండ్‌లలో పనిచేసే వారికి ప్రోత్సాహకరం.



కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): సంతతి విషయాల్లో శుభప్రదం. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. చిట్‌ఫండ్‌లు, పొదుపు పథకాలు లాభిస్తాయి. చిన్నారుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు. దూరంలోఉన్న ప్రియతములు ఇల్లు చేరుతారు. వేడుకలు, బృంద కార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తారు. రాజకీయ, సినీ రంగాల వారు కీలక పదవులు అందుకుంటారు.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): కొత్త స్నేహాలు చిగురిస్తాయి బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రముఖుల్ని కలుసుకుంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. లక్ష్యం నెరవేరుతుంది. ప్రమోషన్లకు అనుకూలం.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ప్రత్యర్థులపై విజయం సాధిస్తారు. కొత్త వ్యూహాలు అమలు చేసి సత్ఫలితాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రవాణా రంగాల వారికి అనుకూలం. నూతన ప్రాజెక్టులను విజయవంతంగా చేపడతారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సంస్కరణలు, ఆధ్యాత్మిక సమావేశాల్లో పాల్గొంటారు. పూర్వ మిత్రులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. యోగ, ధ్యానాలపై దృష్టి పెడతారు.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): బృంద కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

గన్నవరం విమాన సమాచారం

ఎయిర్ పోర్టు ఫోన్ నెంబర్ : 0866- 2846729

- **హైదరాబాద్** : ఉదయం 9:35, సాయంత్రం 5:20, 5:35, రాత్రి 9:55 (ప్రతి రోజు), మధ్యాహ్నం 1:20 (బుధవారం మినహా)
- **విశాఖపట్నం** : ఉదయం 10:55 (బుధవారం మినహా), మధ్యాహ్నం 3:35 (బుధవారం మాత్రమే)
- **బెంగళూరు** : ఉదయం 7:45, రాత్రి 8:00 (ప్రతిరోజు), మధ్యాహ్నం 2:00 (మంగళవారం మినహా)
- **ఢిల్లీ** : ఉదయం 9:05, సాయంత్రం 5:20 (హైదరాబాద్ మీదుగా), రాత్రి 8:40 (ప్రతిరోజు)
- **చెన్నై** : ఉదయం 7:55, సాయంత్రం 5:20 (ప్రతిరోజు)
- **తిరుపతి** : ఉదయం 7:55 (బుధవారం మినహా)

దుర్గగుడిలో ఆర్జిత సేవలు



- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలార్చన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 - 9గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయినీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 6- 6.30 గంటల మధ్య పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవల వివరాలు (సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం) టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...
ప్రత్యేక దర్శనం : జనవరి 29, 30 తేదీలు , ఫిబ్రవరి1 నుంచి మార్చి 31 వరకు ఖాళీలు ఉన్నాయి.
ఆర్జిత సేవలు: కల్యాణం, ఊంజల్ సేవ, వసంతోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకరణ, విశేషపూజ సేవలకు సంబంధించి మార్చి 7వ తేదీకి శనివారం జారీ చేస్తారు.
కాటేజీలు: ఫిబ్రవరి 27 నుంచి మార్చి 31వరకు ఖాళీలు ఉన్నాయి.
రూ.300 ప్రత్యేక దర్శనం టిక్కెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవాటిక్కెట్లు ఇద్దరికే జారీచేస్తారు. టిక్కెట్ల కోసం వెళ్లే భక్తులు ఆధార్‌కార్డు, టిక్కెట్లు ఎవరికి తీసుకుంటున్నారో వారి ఆధార్ కార్డులను తీసుకువెళ్లాలి. సేవా టిక్కెట్లు 60 రోజుల ముందుగా, ప్రత్యేక దర్శనం టిక్కెట్లు, కాటేజీలు 120 రోజుల ముందు జారీచేస్తారు.
ఈదర్శన్ కౌంటర్లు పనిచేయు వేళలు : సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, తిరిగి సాయంత్రం 3 గంటల నుంచి 6 గంటల వరకు, ఆదివారం సాయంత్రం 7 గంటల వరకు కేంద్రం పనిచేస్తుంది. ప్రతి మంగళవారం సెలవు.

- చిలకలూరిపేట టౌన్

'పోలవరం బాధ్యతను కేంద్రమే తీసుకోవాలి'



మహా పాదయాత్ర పోస్టర్లు విడుదల చేస్తున్న కాంగ్రెస్ నేతలు

గుంటూరు, జనవరి 5: నవ్యాంధ్రప్రదేశ్ వరప్రదాయిని పోలవరం ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతను కేంద్ర ప్రభుత్వమే తీసుకోవాలని పీసీసీ ఉపాధ్యక్షుడు తులసిరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం గుంటూరు రాజీవ్‌గాంధీ భవన్‌కు విచ్చేసిన ఆయన ఈనెల 7, 8, 9 తేదీల్లో తూర్పు గోదావరి జిల్లా ధవళేశ్వరం నుంచి పోలవరం వరకు జరిగే 'పోలవరం కోసం కాంగ్రెస్ మహాపాదయాత్ర' కార్యక్రమానికి జిల్లా నుంచి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ పోలవరం నిర్వాసితులకు పూర్తి న్యాయం చేయాలన్నారు. ప్రాజెక్టు పనులన్నీ మరో ఏడాదిలోపు పూర్తి చేయాలన్న డిమాండ్లతో ఈనెల 10న పోలవరంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో సామూహిక సత్యా గ్రహం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు మక్కెన మల్లికార్జునరావు, మాజీ ఎమ్మెల్యేలు లింగంశెట్టి ఈశ్వరరావు, షేక్ మస్తాన్‌వలి, పీసీసీ నాయకులు వణుకూరి శ్రీనివాసరెడ్డి, ఈది రాజశేఖర్, వహీద్, రాధాకృష్ణ, వెంకటేశ్వరరావు, రోహిత్, శ్రీకాంత్, రమేష్ పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి

బ్రాయిలర్ బర్డ్	89.00, 96.00, 106.00
చికెన్ విత్ స్కిన్	172.00
చికెన్ స్కిన్‌లెస్	182.00

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్

రైతు ధర	86.00
రిటైల్ లైవ్	108.00
విత్‌స్కిన్	157.00
స్కిన్‌లెస్	178.00

జిల్లాలో నేటి వాతావరణం



గుంటూరు, జనవరి 5: జిల్లాలో శనివారం ఉష్ణోగ్రతలు ఈ విధంగా ఉండవచ్చు. గుంటూరులో పగలు అత్యధికంగా 31 డిగ్రీల సెల్సియస్, రాత్రి అత్యల్పంగా 15 డిగ్రీల సెల్సియస్. జిల్లాలో కొన్ని ముఖ్య ప్రాంతాల్లో గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు. జంగమహేశ్వరపురం 32-15, తెనాలి 31-16, మాచర్ల 32-15, బాపట్ల 31-18, నరసరావుపేట 32-14 డిగ్రీల సెల్సియస్ ఉండవచ్చు.

ఆర్టీసీ సమాచారం

గుంటూరు, జనవరి 5: స్థానిక ఎన్‌టీఆర్ బస్టాండ్ నుంచి శనివారం రాత్రి బయల్దేరు దూరప్రాంత సర్వీసుల సీట్ల ఖాళీల వివరాలను ఆర్ఎం జ్ఞానంగారి శ్రీహరి తెలిపారు. రిజర్వేషన్ కోసం సెల్ నం: 99590 61597కు సంప్రదించాలని కోరారు. రాత్రి 11.00- గుంటూరు- కేపీహెచ్‌బీ-గరుడ(ఏసీ)-46, రాత్రి 10.50-గుంటూరు- కేపీహెచ్‌బీ- అమరావతి (ఏసీ)-40, రాత్రి 10.15-గుంటూరు- కేపీహెచ్‌బీ-ఇంద్ర (ఏసీ)-39, రాత్రి 9.45- గుంటూరు-కేపీహెచ్ బీ-ఇంద్ర (ఏసీ)-39, రాత్రి 8.30-గుంటూరు-చెన్నై-సూపర్ లగ్జరీ-32 అని తెలిపారు.

సాగర్‌లో 539.00 అడుగుల నీటిమట్టం

విజయపురిసౌత్, జనవరి 5 : నాగార్జునసాగర్ నీటిమట్టం శుక్రవారం నాటికి 539.00 అడుగులు ఉంది. ఇది 186.24 టీఎంసీలకు సమానం. ఎస్ఎల్‌బీసీ ద్వారా 2146 క్యూసెక్కులు, కుడికాలువ ద్వారా 9394 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 7299 క్యూసెక్కులు, డైవర్షన్ టర్నల్ ద్వారా 10 క్యూసెక్కులు, రివర్స్‌బుల్ పంపు ద్వారా 257, లాసెస్ ద్వారా 121 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 18970 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నీటిమట్టం 869.40 అడుగులుంది. ఇది 139.29 టీఎంసీలకు సమానం.

పులిచింతలలో 5.10 టీఎంసీల నీటి నిల్వ

అచ్చంపేట, జనవరి 5: పులిచింతల ప్రాజెక్టులో శుక్రవారం 5.10 టీఎంసీల నీటినిల్వ ఉన్నట్లు పులిచింతల ప్రాజెక్టు ఏఈ జీవీవీ ప్రసాద్ తెలిపారు. ఎగువ నుంచి 613 క్యూసెక్కుల నీరు పులిచింతల ప్రాజెక్టుకు చేరుతుందన్నారు. పులిచింతల వద్ద 2 వేల 018 క్యూసెక్కుల నీటిని దిగువ కృష్ణకు స్లూయిజ్‌ల ద్వారా విడుదల చేస్తున్నామన్నారు.

పశ్చిమ డెల్టాకు 1,016 క్యూసెక్కుల నీరు

దుగ్గిరాల, జనవరి 5: కృష్ణాపశ్చిమడెల్టాకు విజయవాడ ప్రకాశం బ్యారేజీ నుంచి 1016 క్యూసెక్కుల నీరు శుక్రవారం విడుదల చేసినట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. బ్యారేజీ వద్ద 11.2 అడుగుల నీటిమట్టం ఉంది. దుగ్గిరాల సబ్‌డివిజన్ నుంచి కొమ్మమూరు కాల్వకు 523 క్యూసెక్కుల నీరు, రేపల్లె కాల్వకు 100 క్యూసెక్కుల నీరు, నిజాంపట్నం కాల్వకు 41 క్యూసెక్కుల నీరు, తూర్పుకాల్వకు 45 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు.

45,309 టిక్కీల మిర్చి విక్రయం

గుంటూరు, జనవరి 5: గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీకి శుక్రవారం 44,585 మిర్చి టిక్కీలను రైతులు విక్రయానికి తీసుకొచ్చినట్లు యార్డు ఉన్నతశ్రేణి కార్యదర్శి ఎన్ శ్రీనివాసరావు తెలిపారు. యార్డులో నిల్వవున్న వాటితో కలుపుకొని 45,309 టిక్కీలు విక్రయం జరగగా, ఇంకా 3,427 టిక్కీలు నిల్వ ఉన్నట్లు వెల్లడించారు. యార్డులో శుక్రవారం నాన్ ఏసీ కామన్ వెరైటీలైన నెంబర్. 334కి క్వింటాల్ ధర కనిష్ఠంగా రూ. 2,000, గరిష్ఠంగా రూ. 8,400, నెంబర్. 5కు రూ.4,000, రూ.8,500, నెంబర్. 273కి రూ.5,200, రూ.9,500, నెంబర్ 341కి రూ. 3,000, రూ.9,800, సూపర్ 10కి రూ.5,100, రూ.6,100 ధర లభించింది. నాన్ ఏసీ స్పెషల్ వెరైటీలైన తేజకు రూ.3,400, రూ.11,200, బ్యాడిగికి రూ.4,000, రూ.12,500, దేవనూరు డీలక్స్‌కి రూ.4,000, రూ.10,300, తెల్లకాయలు రూ.500, రూ.5,000 ధర లభించింది. ఏసీ కామన్ వెరైటీలైన నెంబర్ 334కి రూ.3,000, రూ.9,500, నెంబర్.5కి రూ. ,800, రూ.8,700, నెంబర్. 273కి రూ.7,000,రూ.7,300, నెంబర్ 341కి రూ.3,400, రూ.9,000, సూపర్ 10కి రూ. 4,500, రూ.6,600 ధర లభించింది. ఏసీ స్పెషల్ వెరైటీలైన తేజకు రూ.3,000, రూ.9,000, బ్యాడిగికి రూ.3,500, రూ.13,000, దేవనూరు డీలక్స్‌కి రూ. 6,500, రూ. 9,700, తెల్లకాయలకు రూ.1,600, రూ.4,000 ధర లభించినట్లు తెలిపారు.

395 బస్తాల పసుపు విక్రయం

దుగ్గిరాల, జనవరి 5: స్థానిక పసుపుమార్కెట్ యార్డులో శుక్రవారం ఈ-నామ్ ద్వారా జరిగిన కొనుగోళ్లలో రైతులు 395 బస్తాల పసుపును వ్యాపారులకు విక్రయించారు. కొమ్ముల క్వింటాల్‌కు కనిష్ఠధర రూ.1111, గరిష్ఠధర రూ. 6785, మోడల్‌ధర రూ. 6785 పలికాయి. కాయ క్వింటాల్‌కు కనిష్ఠధర రూ.3621, గరిష్ఠధర రూ. 6785, మోడల్‌ధర రూ. 6785 పలికాయి. పలికాయి.

రాయపూడి నిమ్మ మార్కెట్ ధరలు

తుళ్లూరు, జనవరి 5: రాయపూడి నిమ్మకాయల మార్కెట్ శుక్రవారం జరిగిన లావాదేవీలు ఈ విధంగా ఉన్నాయి. పచ్చికాయ, లావురకం టిక్కీ రూ.450నుంచి 500 వరకు ఉంది. పండు కాయ, సన్నరకం రూ.300 నుంచి 400 వరకు ధరలు పలికాయి.

నాటక రంగంతో సమాజంలో గుర్తింపు

పురస్కార గ్రహీత పాటిబండ్ల ఆనందరావు

గుంటూరు (సాంస్కృతికం), జనవరి 5 : సమాజంలో నాటకరంగంపై మంచి గుర్తింపు వచ్చిందని నాటక రచయిత, నటుడు, దర్శకుడు, గాయకుడు పాటిబండ్ల ఆనందరావు అన్నారు. గుంటూరు శ్రీ వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో అజో విభో కందాళం ఫౌండేషన్, సంస్కృతి సంగీత సాహిత్య నృత్య, నాటకసంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఫౌండేషన్ రజతోత్సవాల సందర్భంగా శుక్రవారం పాటిబండ్ల ఆనందరావు పురస్కార సభ జరిగింది. సభకు రాష్ట్ర ప్రణాళికాసంఘ సభ్యుడు డాక్టర్ పెద్ది రామారావు అధ్యక్షత వహించారు. పురస్కార గ్రహీత ఆనందరావు మాట్లాడుతూ నేడు నాటకరంగ అభివృద్ధి చెందే దశలో ఉందని, తన పడమటి గాలి వంటి నాటకాలు నిరూపించాయన్నారు. సంస్కృత నాటకాలు చదవడం వల్ల నాటక లక్షణాలు తెలుసుకునే అవకాశం కలిగిందన్నారు. నాటక రంగం ద్వారా అనేక ప్రాంతాల్లో ఎందరో ఆప్తులను సంపాదించుకున్న ధనవంతుడినని ఆయన అన్నారు.



పాటిబండ్ల ఆనందరావును సత్కరిస్తున్న ఆచార్య అప్పాజోస్యుల, సర్రాజు బాలచందర్ తదితరులు

సభలో అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సాకం నాగరాజు, డాక్టర్ భాస్కర్ హనుమత్ కోంపల్లె, ఫౌండేషన్ అధ్యక్షులు ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణ, సంస్కృతి వ్యవస్థాపకులు సర్రాజు బాలచందర్ తదితరులు పాటిబండ్ల ఆనందరావును 'సరిలేరు నీకెవ్వరు' విశిష్ట రంగస్థల పురస్కారం, రూ. 25వేల నగదుతో ఘనంగా సత్కరించారు. ప్రముఖ రంగస్థల నటుడు ఉప్పలపాటి సైదులును రూ. 10 వేల నగదుతో రంగస్థల సేవామూర్తి జీవితకాల సాధన పురస్కారంతో సన్మానించారు.

ఆకట్టుకున్న నాటక ప్రదర్శనలు

అనంతరం ప్రదర్శించిన నాటికలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తొలుత శ్రీకళానికేతన్ హైదరాబాద్ వారి మనసు చెక్కిన శిల్పం నాటికకు మూలకథ, నాటకీకరణ, రావుల పుల్లాచారి చేయగా వెంకట్ గోవాడ దర్శకత్వం వహించారు. రెండో ప్రదర్శనగా జనశ్రేణి విజయవాడ వారి 'గుర్తుతెలియని శవం' నాటిక ప్రదర్శించారు. ఏఎన్ జగన్నాథశర్మ మూల కథకు యల్లాప్రగడ భాస్కరరావు నాటకీకరణ చేశారు. వైఎస్ కృష్ణేశ్వరరావు దర్శకత్వం వహించారు. మూడో ప్రదర్శగా మణికంఠ ఆర్ట్స్ కొండెవరం వారి 'బంధాల బరువెంత' ప్రదర్శించారు. జాస్తి రమాదేవి మూల కథకు, నాటకీకరణ, దర్శకత్వం చెలికాని వెంకటరావు వహించారు. కార్యక్రమానికి సాహితీవేత్త దాసరి చంద్రశేఖర్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న బలరామయ్య, డాక్టర్ కందిమళ్ల, ఆచార్య అప్పాజోస్యుల తదితరులు

బహుముఖ ప్రజ్ఞాశాలి పాటిబండ్ల

నాటక రచయితగా, నటుడుగా, దర్శకుడిగా, గాయకుడిగా తన ప్రతిభా పాటవాలను ప్రదర్శించిన బహుముఖ ప్రజ్ఞాశాలి పాటిబండ్ల అనందరావు అని సాహితీ సదస్సులో పాల్గొన్న వక్తలు పేర్కొన్నారు. ఉదయం విజ్ఞాన మందిరంలో పాటిబండ్ల అనందరావు రంగస్థల కృషి, సమాలోచన సదస్సుకు ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ ఉపాధ్యక్షుడు, సాహితీవేత్త డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న విశ్రాంత ఐఏఎస్ అధికారి గుమ్మళ్ల బలరామయ్య మాట్లాడుతూ ఆనందరావు రచించిన పడ మటి గాలి నాటకం గురించి ఎంతమంది ఎన్ని చెప్పినా ఇంకా చెప్పాల్సింది మిగిలే ఉంటుందన్నారు. ఊహించలేని, సమీక్షించలేని అద్భుత సృష్టి పడమటి గాలి నాటకమని అన్నారు. కన్యాశుల్కం తరువాత పోటీ పడిన నాటకం పడమటి గాలే నంటే అతిశయోక్తి కాదన్నారు. సినీనటుడు నల్లూరి వెంకటేశ్వర్లు (అన్న) మాట్లాడుతూ తెలుగునాటక రంగంలో చరిత్ర సృష్టించిన సాంఘిక నాటకం పడమటి గాలి అని, నాలుగున్నర గంటలపాటు ప్రేక్షకులను కట్టిపడేసిన విధానం ఆనందరావు సామాజిక స్పృహను తెలియజేస్తుందన్నారు. కేంద్రీయ విశ్వవిద్యాలయం డాక్టర్ శ్రీపతి రాముడు మాట్లాడుతూ పాటిబండ్ల ఆనందరావు పడమటి గాలి నాటకంలో ప్రపంచీకరణ వలన రాబోయే ప్రమాదాలను 1998లోనే ఊహించిన విధానం ఆయన భావనా స్పృహకు నిదర్శనమన్నారు. మానవ సంబంధాలు గ్రామాలను ఎలా ఛిద్రం చేస్తాయనే విషయాన్ని మనసుకు హత్తుకునేలా ఉన్నాయన్నారు. సభలో ఫౌండేషన్ అధ్యక్షులు ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణ, ఆచార్య కందాళం రామానుజాచారి, వాసవి తదితరులు డాక్టర్ హనుమత్ కొంపల్లె రచించిన అశ్వఘోష విరచిత బుద్ధ చరితం టీకా తాత్పర్య సహిత పుస్తకాన్ని ఆవిష్కరించారు.



మనసు చెక్కిన శిల్పం నాటికలో ఓ సన్నివేశం

అంతర్‌జిల్లాల దొంగల అరెస్టు

రూ.2.5 లక్షల సొత్తు స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న రూరల్ సీసీఎస్ అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు

గుంటూరు, జనవరి 5: ఇద్దరు అంతర్ జిల్లాల దొంగలను రూరల్ సీసీఎస్ పోలీసులు అరెస్టు చేశారు. యడ్లపాడు మండలం బోయపాలేనికి చెందిన బత్తుల సాంబశివరావు, ప్రకాశం జిల్లా ఉలవపాడు మండలం కృష్ణాపురానికి చెందిన తమ్మిశెట్టి మధులను అరెస్టు చేసి వారి నుంచి రూ.రెండున్నర లక్షల విలువైన 12.5 సవర్ల బంగారు ఆభరణాలు, 700 గ్రాముల వెండిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రూరల్ సీసీఎస్ అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు నిందితుల వివరాలు వెల్లడించారు. సాంబశివరావు 2009 నుంచి దొంగతనానికి పాల్పడుతున్నాడు. పల్లపు సాంబయ్య, కర్రి కిరణ్, వాడపల్లి శ్రీను, దేవరకొండ శివరామకృష్ణ, ఏల్చూరి రాఘవ, దాసు, శాంతి స్వరూప్ ముఠాగా ఏర్పడి చోరీలకు పాల్పడుతున్నారు. ఈ ముఠాపై 13 కేసులు ఉండగా అనేక సార్లు జైలుకు వెళ్ళి వచ్చారు.

ఎంటెక్ చదివి...

పట్టుబడిన తమ్మిశెట్టి మధు ఎంటెక్ పూర్తి చేశాడు. సాంబశివరావుతో పరిచయం పెంచుకుని నేరాల బాట పట్టాడు. సాంబశివరావును ద్విచక్ర వాహనంపై ఎక్కించుకుని దొంగతనం చేసే ప్రదేశానికి తీసుకెళ్ళి అక్కడ బయట కాపలాగా ఉంటాడు. ఎవరైనా వస్తుంటే సమాచారం అందిస్తుంటాడు. మధు ఓ కేసులో మాత్రమే నిందితుడికి సహకరించినట్లు పోలీసులు తెలిపారు.

అధికారులు, సిబ్బందికి రివార్డులు

ఇద్దరు దొంగలను అరెస్టు చేసిన పోలీసులకు రివార్డులు ఇవ్వనున్నట్లు రూరల్ సీసీఎస్ అదనపు ఎస్పీ తెలిపారు. నరసరావుపేట రూరల్ ఎస్ఐ ఏవీ బ్రహ్మం, క్రైం సీఐ ఎ.శ్రీనివాసరాజు, ఎస్ఐ బి.నాగభూషణరావు, ఏఎస్ఐ ప్రభాకరరావు, హెడ్‌కానిస్టేబుళ్ళు పోతురాజు, రమేష్, కిషోర్, కానిస్టేబుళ్ళు ఆజం, దరియా సాహెబ్, నారాయణరెడ్డి, రామకృష్ణ, కల్యాణ్, పి.శ్రీనివాసరావు, పరస శ్రీనివాసరావు, ఐటి కోర్ హెడ్ కానిస్టేబుల్ రాజకిశోర్, ఫింగర్ ప్రింట్స్ సిబ్బందిని అభినందించారు.

రహాడర్‌లు


అధ్వానంగా ఉన్న కరాలపాడు రోడ్డు

(ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్)

అడుగుకో గుంతతో రాళ్లు తేలి గ్రామీణ రోడ్లు అధ్వానంగా ఉంటున్నాయి. జిల్లా, పట్టణ కేంద్రాల నుంచి సమీప గ్రామాలకు వెళ్లే రహదారులు భారీ గోతులతో ప్రమాద కరంగా ఉన్నాయి. ఇక తండాలు, మారు మూల పల్లెలకు వెళ్లే మార్గాల పరిస్థితి అయితే చెప్పనలవికాదు. జాతీయ, ఆర్‌అండ్‌ బీ రోడ్లను అద్దంలా తీర్చిదిద్దుతున్న పాల కులు గ్రామీణ రోడ్ల గురించి పట్టించుకోవ డంలేదు. ముఖ్యులు ఎవరైనా వస్తున్నారంటే వారి వాహనాలు వెళ్లేందుకు అనువుగా పైపై మరమ్మతులు చేస్తున్నారు. ఇలా తరచూ మరమ్మతుల పేరిట రూ.లక్షల్లో వెచ్చిస్తు న్నారు. శాశ్వతంగా సమస్య పరిష్కరిస్తే పల్లె నుంచి పనిమీద పట్టణం, సమీప ముఖ్య కేంద్రానికి వెళ్లేందుకు వెళ్లాలంటే తీవ్రంగా ఇబ్బంది పడుతున్నామని పల్లె ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధ్వాన్న రోడ్ల కారణంగా తరుచూ ప్రమాదాలు జరుగుతూ పలువురు మృతి చెందుతుండగా, పలువురు గాయాల పాలవుతున్నారు. ఈ రహదారులు ఏళ్ళ తరబడి మరమ్మతులకు నోచుకోవటం లేదు. అనారోగ్యంతో ఈ రోడ్లపై రోగిని తీసు కెళ్తే వారి ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయని వాపోతున్నారు. రోడ్లు అధ్వానంగా ఉండటం తో ఆర్టీసీ బస్సులు కూడా తమ పల్లెల వైపు చూడటంలేదంటున్నారు.అధికారులకు, ప్రజా ప్రతినిధులకు రోడ్ల బాగు గురించి ఎన్నిమా ర్లు విన్నవించుకున్నా ఎవరూ ఆలకించడంలే దంటున్నారు. జిల్లాలో పబ్లిక్ వర్క్స్ డిపార్టు మెంట్ల రోడ్ల పొడవు 3,995 కిలోమీటర్లు ఉండగా, పంచాయతీ రోడ్ల 7,445 కిలో మీటర్లు ఉన్నాయి. అయితే వీటిలో ఎక్కువగా అధ్వానంగా ఉన్నాయి.

- చిలకలూరిపేట మండలంలో రాజా పేట-మురికి పూడి రహదారి అధ్వానం గా ఉంది. మూడేళ్ల క్రితం నిర్మించిన రోడ్డు పూర్తిగా దెబ్బతిని గోతులతో నిండి ఉంది. నాదెండ్ల మండలంలో గణపవరం-లింగంగుంట్ల రహదారి గత ఏడాది కుప్పగంజి వరదల కార ణంగా దెబ్బతిన్నది.రహదారి అంచులు కోతకు గురై ప్రమాదాన్ని తలపిస్తోంది. యడ్లపాడు మండలంలో జాలాది-గుత్తా వారిపాలెం రోడ్డు అధ్వానంగా ఉంది. ఏడాది న్నర కాలం క్రితం ఏర్పాటు చేసిన లింగారా వుపాలెం-మైదవోలు మధ్య రహదారి కొంత మేర దెబ్బతింది. లింగారావుపాలెం-నాదెండ్ల రహదారి అక్కడక్కడా దెబ్బతిన్నది.


అధ్వానంగా ఉన్న నాదెండ్ల మంలం గణపవరం - లింగంగుంట్ల రహదారి

- నరసరావుపేట నియోజక వర్గంలోని వివిధ గ్రామాల రహదారులు అధ్వానంగా ఉన్నాయి. రొంపిచర్ల మండలంలోని ఓల్డ్ మద్రాసు రోడ్డు, కుంకలగుంట - సంతగుడి పాడు రహదారి అధ్వాన్నంగా మారింది. నరసరావుపేట మండలంలోని కోటప్పకొండ, కొత్తపాలెం రోడ్డు గోతులమయంగా మారింది. గుంటూరు రోడ్డు నుంచి సత్తెనపల్లి రోడ్డు వరకు ఉన్న బైపాస్ రోడ్డు పై భారీ గోతులు ఏర్పడ్డాయి. రావిపాడు నుంచి తురకపాలెం రహదారి ప్రమాదకరంగా మారింది.
- పిడుగురాళ్ల నియోజకవర్గ పరిధిలోని కోనంకి వెళ్లే రహదారి గుంతల మయంగా మారింది. బ్రాహ్మణపల్లి హైస్కూల్ నుంచి కరాలపాడు గ్రామం వరకు ఉన్న జిల్లాపరిషత్ రోడ్డు నడి చేందుకు వీలుకాని విధంగా రాళ్లు మొనతేలి ఉన్నాయి. చిన్నఅగ్రహారం నుంచి పందిటివా రిపాలెం, జూలకల్లు వెళ్లే రహదారి పరిస్థితి కూడా అలాగే ఉంది. అనుపాలెం నుంచి పెద నెమలిపురి వరకు ఉన్న తొమ్మిది కిలోమీటర్ల రహదారి ఏడేళ్లుగా మరమ్మత్తులకు నోచు కోలేదు. దీంతో నాలుగు గ్రామాలకు చెందిన ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. దాచేపల్లి మండలంలోని తంగెడ, భట్రుపాలెం వెళ్లే రహదారులు కొంతమేర పాడైపో యాయి. రాజుపాలెం మండలంలోని అనుపాలెం నుంచి అంచులవారి పాలెం వెళ్లే రహదారి గోతుల మయంగా తయారైంది.
- ఏళ్ళ తరబడి పొన్నూరు మండ లంలోని తారురోడ్లు అధ్వానంగా మారాయి. ఏడేళ్ళ క్రితం అభివృద్ధి చేసిన గ్రామీణ ప్రాంత రోడ్లు అస్తవ్య స్తంగా మారాయి. మండలంలోని నండూరు-బోడిపాలెం, కట్టెంపూడి-తాళ్ళ పాలెం మీదగా ఆలూరు, కట్టెంపూడి-దండ మూడి మీదగా మామిళ్ళపల్లి, కోమలి-జడ వల్లి రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. రోడ్లను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.
- సత్తెనపల్లి, క్రోసూరు, ముప్పాళ్ళ, అచ్చంపేట, పెదకూరపాడు మండలాల్లోని పలు గ్రామాలకు వెళ్ళే రహదారులు అధ్వా నంగా ఉన్నాయి. క్రోసూరు మండలంలో యర్రబాలెం నుంచి 88 తాళ్ళూరు, 88 తాళ్ళూ రు నుంచి గుడిపాడు, గాదెవారిపాలెం నుంచి హసానాబాద్ వెళ్ళే రహదారులు రాళ్ళులేచి ప్రమాదకరంగా ఉన్నాయి. సత్తెనపల్లి మండ లంలో అబ్బూరు నుంచి ఫణిదం, ఫణిదం నుంచి దీపాలదిన్నెపాలెం గ్రామాలకు వెళ్ళే రహదారులు అధ్వానంగా ఉన్నాయి. పెదకూ రపాడు మండలంలో బుచ్చయ్యపాలెం, హుస్సేన్‌నగరం, పాటిబండ్ల, లగడపాడుకు వెళ్ళే రహదారులు అధ్వానంగా ఉన్నాయి. ముప్పాళ్ళ మండలం పలుదేవర్లపాడు రోడ్డు గోతులమయమైంది. అచ్చంపేట మండ లంలో కోనూరు అడ్డరోడ్డు నుంచి ఊటుకూరు వరకు, అంబడిపూడి నుంచి కోనూరు వరకు, పెదపాలెం నుంచి కొండూరు వరకు ఉన్న రహదారులు గోతులతో నిండి ఉన్నాయి.
- తెనాలి మండలంలోని తేలప్రోలు గ్రామం లో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.12 లక్షలు వి డుదల చేసి ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్ర ప్ర సాద్ గత ఏడాది అక్టోబర్‌లో శిలాఫలాకాన్ని ఆవిష్కరించారు.అయినా ఇప్పటికీ ఆ పనులు పూర్తి కాలేదు. కారణం గ్రామంలో ప్రజాప్రతి నిధుల మధ్య అంతర్గత కుమ్ములాట, ఆధిప త్య పోరువెరసి గ్రామంలో రోడ్ల దుస్థితి దారు ణంగా పరిణమించింది. షాదిఖానాకు వెళ్లే రహదారి, షేక్ గౌస్ ఇంటి నుంచి షేక్ ఉమర్ ఇంటి వరకు రోడ్లు అధ్వానంగా ఉన్నాయి.
- తాడేపల్లి ప్రాంతంలో అధ్వాన రోడ్లతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఉండవల్లి దళితవాడ నుంచి పోలకంపాడు వ రకూ ఉన్న రహదారి ద్విచక్రవాహన రహ దారి సైతం వెళ్ళేందుకు కూడా అవకాశం లేకుండా ఉంది. రాత్రి సమయాల్లో ఈ మార్గా న ప్రయాణించే ద్వి చక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. తాడేపల్లి 1వ వార్డు పరిధిలోని కనకదుర్గమ్మ వారధి వి జయవాడ క్లబ్ మార్గంలోని కృష్ణా కుడికట్ట రహదారి నిర్మాణం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన నిలిచిపోయింది. దీంతో ఈ రహదారి మార్గంలో వెళ్ళే వాహనాల వల్ల దుమ్మూ, ధూళి, ఎర్రమట్టి నిండిపోతుంది. ఈ మార్గంలో ప్రయాణించే వారు, ఇళ్లలోని వారు అనారోగ్య సమస్యలతో అల్లాడుతున్నారు.



గోతులమయమైన ఫణిదం రహదారి, గులకరాళ్ళు లేచి అధ్వానంగా మారిన దీపాలదిన్నెపాలెం వెళ్ళే రహదారి


తాడేపల్లి విజయవాడ క్లబ్ మార్గంలో ఎర్రమట్టితో ఇబ్బంది పెడుతున్న రహదారి

తూలుతూ.. తోలొచ్చు

- మద్యం తాగే డ్రైవర్లపై ఆర్టీసీ కరుణ
- బ్రీత్ ఎనలైజర్‌లో 29 పాయింట్లున్నా ఓకేనట
- మారిన నిబంధనలతో మందుబాబులకు ఊతం
- యాజమాన్యం నిర్ణయంపై ప్రయాణికుల్లో ఆందోళన

గుంటూరు, జనవరి 5: ఇకపై ఆర్టీసీ డ్రైవర్లు మద్యం తాగి బస్సు నడపొచ్చు. ఇదేం నిబంధన అని అనుకుంటే పొరపాటే. బ్రీత్ ఎనలైజర్‌లో 29 పాయింట్లు వచ్చినా డ్రైవర్‌లపై ఎటువంటి చర్యా ఉండదు. మద్యం తాగే డ్రైవర్‌లపై ఆర్టీసీ చూపించిన కరుణ ఇది. గతంలో ఐదు శాతం ఉన్నా సస్పెన్షన్ లాంటి కఠిన చర్యలు తీసుకునే ఆర్టీసీ యాజమాన్యం తాజాగా సవరించిన నిబంధనలతో సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నిర్ణయంపై ఆర్టీసీ ప్రయాణికుల్లో ఆందోళన రేకెత్తితుంది. సాధారణంగా డిపో గ్యారేజ్‌ల నుంచి ఆర్టీసీ బస్సును తీసే సమయంలో డ్రైవర్‌కు బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షలు నిర్వహిస్తారు. మద్యం తాగినట్లు కనీసం ఒకటి నుంచి ఐదు పాయింట్లు చూపితే వెనువెంటనే సస్పెన్షన్ చేస్తారు. మరోసారి అదే డ్రైవర్ అలానే పట్టుపడితే ఉద్యోగం నుంచి సైతం తొలగించే కఠినమైన నిబందనలు ఉన్నాయి. కొన్ని కార్మిక సంఘాల నాయకుల కారణంగా గతనెలాఖరును ఆర్టీసీ యాజమాన్యం మద్యం తాగేడ్రైవర్‌లపై అవ్యాజ్యమైన ప్రేమ చూపుతూ నిబంధనలను సడలించింది. డ్రైవర్‌కు బ్రీత్‌ఎనలైజర్ పరీక్షల్లో 29 శాతం చూపినా ఎటువంటి చర్యలు తీసుకోవ ద్దంటూ ఆదేశాలు జారీ చేసింది. 30 పాయింట్లు మించితే మూడు రోజుల పాటు విధుల నుంచి తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. నాలుగో రోజున డిపో మేనేజర్లతో కౌన్సెలింగ్ ఇప్పించి విధులకు పంపాలని సూచించారు. అదే డ్రైవర్ రెండో సారి పట్టుపడితే దూర ప్రాంత డిపోలకు బదిలీ చేయటం, ఏడాది పాటు తిరిగి వచ్చే పరిస్థితి ఉండదన్నారు. మూడో సారి పట్టుబడితే చార్జిషీటు నమోదు చేసి, ఇంక్రిమెంట్ నిలిపివేయటం జరుగుతుందని తెలిపారు. అలాగే నాలుగోసారి పట్టుబడితే సస్పెండ్ చేసి విచారణ జరిపి విధుల నుంచి తొలగించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అదే మంటే హైకోర్టు సైతం 30 పాయింట్‌లు లోపు చూపినా ఎటువంటి చర్యలు తీసుకోవాల్సిన అవసరం లేదని ఓ తీర్పులో పేర్కొనటాన్ని యాజమాన్యం వైపు నుంచి కొందరు చెబుతున్నారు. మొత్తానికి ఆర్టీసీ యాజమాన్యం సవరించిన నిబంధనలపై ప్రయాణికులు, పలువురు అధికార వర్గాల నుంచి కూడా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అసలు మద్యం తాగి బస్సు నడపటమే నేరమయితే అందులో 29 పాయింట్‌లు, 50 పాయింట్లు ఏంటని ప్రశ్నిస్తున్నారు. మద్యం తాగి వాహనం నడపటమే ప్రమాదమని, అందులో 20 పాయింట్లు, 30 పాయింట్లు ఏంటని 2016లోనే సర్వోన్నత న్యాయస్థానం ప్రశ్నిం చిందని గుర్తుచేస్తున్నారు. మద్యం తాగినట్లు ఐదు పాయింట్లు చూపినా చర్య లు తీసుకోవాల్సిందేనని సుప్రీంకోర్టు ఓ కేసులో వ్యాఖ్యానించిందని ఉదహరిస్తున్నారు.

రీజియన్‌లో కఠిన చర్యలే...

యాజమాన్యం ఒక వైపు ఉత్తర్వులు జారీ చేసినా గుంటూరు రీజియన్‌లో మాత్రం మద్యం బాబులపై కఠినంగా వ్యవహరిస్తున్నారు. నెల రోజుల వ్యవధిలోనే గుంటూరు-1లో ఒకరు, పొన్నూరు, మాచర్ల, తెనాలి ఇలా అనేక డిపోల్లో 20పాయింట్లు, 15 పాయింట్లలో చూపినా డ్రైవర్‌లపై చర్యలు తీసుకుం టున్నారు. ముందుగా వారి నుంచి మరో సారి చేయకుండా ఉంటామంటూ లిఖి తపూర్వకంగా రాయించుకుంటున్నారు. ఆర్‌ఎం కార్యాలయానికి పిలిపించుకొని స్వయంగా కౌన్సెలింగ్ ఇస్తున్నారు.

14, 15 తేదీల్లో పౌరాణిక నాటక ప్రదర్శన

గుంటూరు(సాంస్కృతికం) జనవరి 5 : స్థానిక అమరావతి రోడ్డు అన్నదాన సమాజం ఆడిటోరియంలో భారతి సాంస్కృతిక సంగీత కళావేదిక ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల సందర్భంగా ఈ నెల 14, 15ల్లో పౌరాణిక నాటక ప్రదర్శన ఉంటుందని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మిరియాల ప్రసాదరావు తెలిపారు. 14న సత్యహరిశ్చంద్ర పూర్తి నాటకం, 15న శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మం గారి చరిత్ర పూర్తి నాటకం ప్రదర్శిస్తారని తెలిపారు.

సంక్షిప్తం

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఐజీ గోపాలరావు, సముద్రాల

గుంటూరు, జనవరి 5: సముద్రాల స్టూడెంట్స్ ఫర్ పూర్ పీపుల్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండ ర్‌ను డీఐజీ కేవీవీ గోపాలరావు శుక్రవారం ఆవిష్కరించారు. ఐజీ బంగ్లాలో జరిగిన కా ర్యక్రమంలో డీఐజీ గోపాలరావు మాట్లా డుతూ ప్రతి ఒక్కరూ మానవతా విలువ లతో కలిసి జీవించాలని తెలిపారు. స ముద్రాల చినకోటేశ్వరరావు మాట్లాడుతూ అందరూ మానవ సేవే మాధవ సేవ అనే స్ఫూర్తితో మెలగాలన్నారు. కమిటీ సభ్యు లు ప్రభాకరరెడ్డి, శ్రీమన్నారాయణ చౌదరి, సువర్ణరాజు, చిలకా డెవిడ్ పాల్గొన్నారు.

చినపలకలూరులో జన్మభూమి



సీమంతం కార్యక్రమంలో పాల్గొన్న లక్ష్మీకుమారి

గుంటూరు, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : గుంటూరు రూరల్ మండలం చినపలక లూరులో శుక్రవారం ఐదో విడత జన్మ భూమి కార్యక్రమం జరిగింది. కార్యక్ర మంలో మండలాధ్యక్షురాలు తోట లక్ష్మీ కు మారి, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస రావు, మండల రూరల్ అధ్యక్షుడు వేముగ పాలరావు, మిర్చి యార్డు డైరెక్టర్ పసుపులేటి శ్రీనివాసరావు, సర్పంచ్ వసం తరావు, నాగరాజు పాల్గొన్నారు. గర్భిణు లకు సామూహిక సీమంతం కార్యక్రమం నిర్వహించారు.

పేదలకు నిత్యావసరాల పంపిణీ

గుంటూరు(సాంస్కృతికం) జనవరి 5: స్థానిక కొత్తపేటలో వాసవి క్లబ్ గుంటూరు, లయన్స్ క్లబ్ ఆఫ్ గుంటూరు ఈస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం పేదలకు బియ్యం పంపిణీ చేశారు. క్లబ్ రీజనల్ కార్యదర్శి జుజ్జూరి శ్రీనివాసరావు తన కుమారుడు మణి కంఠ నాలుగో వర్ధంతి సందర్భంగా పంపిణీ నిర్వహించారు. చాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా అధ్యక్షుడు ఆతుకూరి ఆంజనేయులు, లయన్స్ క్లబ్ గవర్నర్ బాలశౌరి, నీలి శ్రీరామమూర్తి, వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ లక్ష్మీకుమారి, ఇంట ర్నేషనల్ డైరెక్టర్ రమణ రవి బాబు, ఆకుల మురళి, వసుంధర, వేమూరి నాగ అనిల్‌కు మార్, కొప్పురావూరి రజని, గౌరీశంకర్, వీరాంజ నేయులు పాల్గొని పేదలకు పెన్షన్లు, స్టీలు పాత్రలు, నిత్యావసరాలు, వెట్ గ్రైండర్లు, కుట్టు మిషన్లు, పేద విద్యార్థికి సైకిల్ పంపిణీ చేశారు.



బియ్యం, ఇతర నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న క్లబ్ సభ్యులు

రెటినోపతి వైద్యశిబిరం రేపు

గుంటూరు (మెడికల్) జనవరి 5: ఎస్‌హెచ్‌వో హైపర్‌టెన్షన్, డయాబెటిస్ క్లబ్ ఆధ్వర్యంలో బ్రాడీపేట 2/1లోని సర్వీ స్ హెల్త్ ఆర్గనైజేషన్ కార్యాలయంలో ఆది వారం ఉదయం రెటినోపతి ఉచిత వైద్యశి బిరం నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు డాక్టర్ టీ సేవకుమార్ తెలిపారు. ఆదివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే శిబిరంలో నేత్ర వైద్య శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ పేరం కోటేశ్వరరావు వైద్య పరీక్షలు నిర్వహిస్తా రని వివరించారు.

9న హనుమాన్ చాలీసా పారాయణం

గుంటూరు(సాంస్కృతికం) జనవరి 5 : బృందావన్ గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఈ నెల 9న ఉదయం 9 నుంచి రాత్రి 9 గంటల వరకు సామూహిక హనుమాన్‌చాలీసా పారా యణం జరుగుతుందని భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ అధ్యక్షుడు బొల్లేపల్లి సత్యనారాయణ తెలిపారు.

ఆలయ కమిటీ, భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ ఎలైట్ సర్కిల్, సాహితీ సమాఖ్య, హనుమాన్ చాలీసా పారాయణ సంఘం తాడికొండ, తుళ్లూరు పంచముఖ ఆంజేయ స్వామి ఆలయ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో పారాయణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పీఠాధిపతులు, మఠాధిపతులు, వేద పండితులు పాల్గొంటారన్నారు. పాల్గొనదల్చిన వారు జూపిటర్ ప్రసాదరావును 98850 57678 నంబరులో సంప్రదించాలని కోరారు.

క్రీడాకారులకు ప్రభుత్వ ప్రోత్సాహం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న లాల్ వజీర్ తదితరులు

గుంటూరు(క్రీడలు), జనవరి 5: రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను బాగా ప్రోత్సహి స్తోందని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి షేక్ లాల్ వజీర్ అన్నారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో స్థానిక బీఆర్ స్టేడి యంలో జిల్లా స్థాయి అండర్ - 10, 12 అథ్లె టిక్స్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా షేక్ లాల్ వజీర్ హాజరై మాట్లాడుతూ క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రణాళికలతో ప్రోత్సహి స్తోందన్నారు. గ్రామీణ క్రీడాకారుల అభివృద్ధి కోసం గ్రామీణ ప్రాంతాల్లో స్టేడియంలు నిర్మి స్తోందన్నారు. నవ్యాంధ్ర రాజధానిలో క్రీడ లకు పెద్ద పీట వేస్తోందన్నారు. ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణిం చాలన్నారు.

అథ్లెటిక్స్ సంఘ కార్యదర్శి శేషయ్య మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుంచి దాదాపు 200 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారన్నారు. పోటీలతో క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీయొచ్చన్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీ లను ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకుడు ఎన్ తిరుపతయ్య, వ్యాయామో పాధ్యాయులు అశోక్, జీవీ ప్రసాద్ తదిత రులు పాల్గొన్నారు.

'ప్రజల్ని మోసగించేందుకే జన్మభూమి సభలు'

గుంటూరు, జనవరి 5: ప్రజల్ని మరోసారి మోసపు మాటలతో వంచించేందుకే తెలుగుదేశం ప్రభుత్వం జన్మభూమి సభలు నిర్వహిస్తోందని వైసీపీ గుంటూరు లోక్‌సభ నియోజకవర్గ అధ్యక్షుడు రావి వెంకటరమణ విమర్శిం చారు. అరండల్‌పేటలోని పార్టీ కార్యాల యంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత నాలుగేళ్లుగా సీఎం చంద్రబాబు నరకాసు రుడిగా ప్రజలకు నరకాన్ని చూపుతున్నారని ధ్వజమెత్తారు. నాలుగేళ్లలో జన్మభూమి సభల్లో పూర్తిచేసిన పనులు, ప్రస్తుత సభల్లో ఇస్తున్న హామీలపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తాత్కాలిక రుణమాఫీ కింద రూ.13,176 కోట్లు కావాల్సి ఉంటే కేవలం రూ.3600 కోట్లు, డ్వాక్రా సంఘాల వడ్డీలేని రుణాలకు రూ.3,420 కోట్లు అవసరమైతే ఇచ్చింది రూ.110 కోట్లు మాత్రమేనని పేర్కొన్నారు. వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిలారి వెంకటరోశయ్య మాట్లాడుతూ ప్రస్తుత జన్మభూమి సభల్లో రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించి జిల్లాలోనే 70 వేలకు పైగా దరఖాస్తులు అందాయన్నారు. దీన్ని బట్టే ప్రభుత్వ పనితీరు తేటతెల్లమవుతోందని ఆయన విమర్శించారు.

ట్రాన్స్‌కో ఫోన్ నెంబర్లు

ప్రాంతాలు	- ఏఈ -	కార్యాలయం
పొన్నూరురోడ్డు	9490618805	2119346
లిబర్టీ ఏరియా	9440812284	2221810
బస్టాండ్‌ఏరియా	9440812285	2224414
నెహ్రూనగర్	9440812292	2221760

రక్త నిధి కేంద్రాలు

ప్రభుత్వాస్పత్రి	: 98854 98345
ఇండియన్ రెడ్‌క్రాస్	: 0863 2215656
ఎన్టీఆర్ ట్రస్ట్	: 2338444, 2339444
నీడ్స్ బ్లడ్ బ్యాంక్	: 92464 48899
లయన్స్ విజన్	: 98859 09188
సెయింట్ జోసెఫ్స్	: 2322700
పద్మావతి హాస్పిటల్	: 93941 10333

ఫైర్ స్టేషన్

● తూర్పు:
రామకృష్ణ (ఎస్ఐ) - 9963731857
పశ్చిమ:
వినయ్‌కుమార్(ఎస్ఐ) - 9963731643

రైల్వే సమాచారం

● ఎంక్వైరీ : 139
టోల్‌ఫ్రీ- (లాండ్‌లైన్ నుంచి మాత్రమే) :0863-2268959

రిపబ్లిక్ డే పెరేడ్‌కు కాటూరి విద్యార్థుల ఎంపిక

గుంటూరు(సాంస్కృతికం), జనవరి 5: లాలుపురం కాటూరి పబ్లిక్ స్కూల్ విద్యా ర్థులు కె శ్రీనాథ్, కె పవన్‌కల్యాణ్‌లు గణ తంత్ర దినోత్సవాలకు రాష్ట్ర స్థాయిలో జరిగే పెరేడ్‌లో పాల్గొనడానికి ఎంపికైనట్లు పాఠ శాల డైరెక్టర్ కాటూరి వెంకటేశ్వరరావు తెలి పారు. ఇటీవల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేష న్ నిర్వహించిన మీట్‌లో టి పవన్‌కుమార్ బాలుర వ్యక్తిగత విభాగంలో ఓవరాల్ చాంపియన్ సాధించాడని, సంస్కృత భారతి నిర్వహిస్తున్న వివిధ పోటీల్లో ప్రథమ, ద్వితీయ బహుమతులను తమ విద్యార్థులు 10 మంది కైవసం చేసుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను డైరె క్టర్ కాటూరి వెంకటేశ్వరరావు, ఉపాధ్యా యులు అభినందించారు.



కె.శ్రీనాథ్, కె.పవన్‌కల్యాణ్

ఎన్ఎస్ఎస్ విద్యార్థినుల అవగాహన శిబిరం



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థినులు

గుంటూరు, జనవరి 5: గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థినులు జన్మభూమి- మన ఊరు కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ పాతిమారాణి ఆధ్వర్యంలో క్యాంపును నిర్వహించారు. సంక్షేమం, ఆరోగ్యం, స్వచ్ఛ భారత్, విద్య తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.



క్లిక్.. పోస్ట్
Click.. Post

మీ దృష్టికి వచ్చిన, మీ ప్రాంతంలోని సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్యకు సంబంధించి క్లుప్తంగా వివరాలు, పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి. నెంబర్ : 9985411212

అధ్వానంగా.. ముప్పీ బజారు





ముప్పీ బజారు ప్రభుత్వ ఉర్దూ పాఠశాల వద్ద పరిసరాలు అధ్వానంగా ఉన్నాయి. కాల్వలను సక్రమంగా శుభ్రం చేయడంలేదు. దీంతో కాల్వలు చెత్తతో నిండి ఉంటున్నాయి. రోడ్లు చెత్తాచెదారాలతో అపరిశుభ్రంగా ఉంది. మ్యాన్ హోల్స్ పగిలిపోయి ఉన్నా ఎవరూ పట్టించుకోవడంలేదు.
(ఆర్ నజీరుద్దీన్)

సమాజంలో బ్యాంకింగ్ పాత్ర కీలకం

కలెక్టర్ కోన శశిధర్

గుంటూరు(పాతగుంటూరు), జనవరి 5: బ్యాంకింగ్ వ్యవస్థ సమాజంలో కీలక పాత్ర పోషిస్తుందని కలెక్టర్ కోన శశిధర్ తెలిపారు. కృష్ణనగర్‌లోని ఆధునికీకరించిన చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు శాఖను శుక్రవారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలంతో పాటు ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రతి బ్యాంక్ డిజిటల్ ట్రాన్స్‌ట్రాక్‌న్‌పై అడుగులు వేయాల్సిన అవసరం ఉందన్నారు. బ్యాంక్ చైర్మన్ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ గుంటూరు, ఉభయ గోదావరి జిల్లాల్లో నిర్వహిస్తున్న చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు 204 శాఖలు ఉన్నాయన్నారు. అనంతరం బ్యాంక్ ఆవరణలో కలెక్టర్ మొక్కను నాటారు. కార్యక్రమంలో జీఎం ఫణికుమార్, ఆర్ఎం శ్రీబాలాజీ, బ్రాంచ్ మేనేజర్ ఆనందకుమార్ పాల్గొన్నారు.


చైతన్య గోదావరి బ్యాంక్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ శశిధర్



స్వచ్ఛ వాహనాన్ని ప్రారంభించిన కలెక్టర్

గుంటూరు(కార్పొరేషన్), జనవరి 5: స్వచ్ఛ సర్వేక్షన్‌పై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్, నగరపాలక సంస్థ ప్రత్యేకాధికారి కోన శశిధర్ తెలిపారు. శుక్రవారం కార్పొరేషన్‌లో స్వచ్ఛ సర్వేక్షన్-2018పై ప్రజలను చైతన్య పరిచేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశుభ్రతకు నగర ప్రజలు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ చల్లా అనురాధ, డిప్యూటీ కమిషనర్ ఏసుదాసు, ఇన్‌చార్జ్ ఎంహెచ్‌వో శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణదేవరాయనగర్‌లో వ్యక్తి ఆత్మహత్య

గుంటూరు, జనవరి 5: తురకపాలెంరోడ్డులోని శ్రీకృష్ణదేవరాయనగర్‌లో పురుగుమందు తాగి రాజేష్(40) శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పురుగు మందు తాగడంతో వెంటనే జీజీహెచ్‌కు తరలించారు. అయితే అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. భార్యాభర్తల మధ్య వివాదమే ఆత్మహత్యకు కారణమని పోలీసులు భావిస్తున్నారు.

డేటా ఎంట్రీ పేరుతో మోసం

డేటా ఎంట్రీ పేరుతో మోసం చేస్తున్నారని శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు అరండల్‌పేటలో దవళేశ్వరానికి చెందిన నల్లపిల్లి రాజుపై కేసు నమోదైంది. రాజు అనే వ్యక్తి అరండల్‌పేట 4/2లో కార్యాలయంలో డేటా ఎంట్రీ ఉందని ఓ పత్రికలో ప్రకటన ఇచ్చాడు. దీంతో చంద్రమౌళినగర్ 5వ లైనుకు చెందిన ఫ్రీలాన్స్ ప్రోగ్రామర్ శీలం శ్రీనివాసరావు వెళ్ళాడు. రూ.650 అకౌంట్‌లో జమ చేయాలని చెప్పడంతో శ్రీనివాసరావు అరండల్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సరిగా చూడని కొడుకుపై కేసు నమోదు

తనను సరిగా చూడకుండా కుమారుడు వేధిస్తున్నాడని వెంగళరావునగర్ 5వ లైన్‌కు చెందిన చౌడగిరి సుబ్బారావు (76) అరండల్‌పేటలో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కుమారుడు శోభన్‌బాబుపై అరండల్‌పేట పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విశ్రాంత డీఎస్పీ మృతికి సంతాపం


జగదీశ్వరరెడ్డి

గుంటూరు, జనవరి 5: క్యాన్సర్ వ్యాధితో హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న వి శ్రాంత డీఎస్పీ జగదీశ్వర రెడ్డి(59) మృతికి శుక్రవారం పలువురు నివాళులర్పించారు. హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న ఆయన గురువారం మృతి చెందగా గుంటూరులో అంత్యక్రియలు జరిగాయి. 1989లో ఎస్ఐగా పోలీసుశాఖలో చేరారు. ఆయన ఈ ఏడాది ఏప్రిల్‌లో ఉద్యోగోన్నతి పొందాల్సి ఉన్నా రెండేళ్ళ క్రితమే స్వచ్ఛంద ఉద్యోగ విరమణ ఇచ్చారు. ఆయనకు కుమారుడు, కుమార్తె ఉన్నారు.

వడ్డెరల అభివృద్ధికి సంక్షేమ పథకాల అమలు

హౌసింగ్‌బోర్డు కాలనీ, జనవరి 5: రాష్ట్రంలో వడ్డెరల అభివృద్ధికి సీఎం చంద్రబాబు పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తోన్నారని ఏపీ వడ్డెర ఫెడరేషన్ చైర్మన్ దేవళ్ల మురళి తెలిపారు. శుక్రవారం హౌసింగ్‌బోర్డు కాలనీ లోని అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘ కార్యాలయంలో జయహో వడ్డెర 2018 క్యాలెండర్‌ని మురళి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డెర్ల ను సంచార జాతుల్లో చేర్చే విషయంపై సీఎంతో మాట్లాడేందుకు అపాయింట్‌మెంట్ తీసుకుంటున్నామన్నారు. సమావేశంలో సంఘ అధ్యక్షుడు వల్లెపు నాగేశ్వరరావు, కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మల్లె ఈశ్వరరావు, మహిళా అధ్యక్షురాలు మల్లె విజయ, యువజన అధ్యక్షుడు తన్నీరు సుబ్బారావు పాల్గొన్నారు.

రేపల్లె పోలీసు స్టేషన్లో యువకుడి ఆత్మహత్య

రేపల్లె, జనవరి 5: పోలీసులు నచ్చజెప్పడంతో ప్రేమించి పెళ్లి చేసుకున్న బాలిక తల్లిదండ్రులతో ఇంటికి వెళ్లిపోవడంతో తన కుటుంబసభ్యులను పోలీసులు ఏమైనా చేస్తారేమోనని భయపడిన ఓ యువకుడు గురువారం అర్ధరాత్రి రేపల్లె పట్టణ పోలీసుస్టేషన్‌లో ఆత్మహత్య చేసుకున్నాడు. ఇందుకు సంబంధించి బాపట్ల డీఎస్పీ గంగాధర్ తెలిపిన సమాచారం ప్రకారం.. గుడ్డికాయలంకకు చెందిన యరగళ్ళ శ్రీనివాసరావు(21) పట్టణంలోని 16వ వార్డుకు చెందిన బాలికను ప్రేమించాడు. పెద్దలను ఎదిరించి గత డిసెంబరు 30న పెళ్లి చేసుకున్నాడు. బాలిక తల్లిదండ్రులు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పట్టణ సీఐ పెంచలరెడ్డి ఇరువర్గాల పెద్దలను జనవరి 3న పిలిపించి బాలికను ఆమె తల్లిదండ్రులకు అప్పగించారు. శ్రీనివాసరావు భయపడి పోలీసు స్టేషనుకు రాలేదు. గురువారం సాయంత్రం గ్రామపెద్దలను తీసుకుని పోలీసుస్టేషన్‌కు వచ్చాడు. సీఐ, ఎస్ఐలు లేకపోవడంతో సెంట్రీ వారికి చెప్పాడు. అయితే పోలీసులు తనను, తల్లిదండ్రులను ఇబ్బంది పెడతారేమోనని శ్రీనివాసరావు భయపడ్డాడు. బాత్రూమ్ వస్తున్నదంటూ స్టేషన్ ఆవరణలోని బాత్రూమ్‌కు వెళ్ళాడు. ఎంతసేపటికీ రాకపోవడంతో బంధువులు బయటకు వెళ్ళాడేమోనని పరిసర ప్రాంతాలు పరిశీలించారు. ఎక్కడా కనపడకపోవటంతో స్టేషన్ ఆవరణలోని బాత్రూమ్‌లో పరిశీలించగా తాడుతో ఉరి వేసుకుని కొనఊపిరితో ఉన్నాడు. బంధువులు, పోలీసుల సహాయంతో వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడికి తల్లి, తండ్రి, అన్న, చెల్లెలు ఉన్నారు. రూరల్ ఎస్పీ అప్పలనాయుడు, తెనాలి ఆర్డీవో నరసింహ లు సంఘటనా స్థలాన్ని పరిశీలించి పంచనామా నిర్వహించారు. సోదరుడు యరగళ్ళ గోపీకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ గంగాధర్ తెలిపారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ప్రభుత్వ వైద్యశాలకు వచ్చి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

స్వీయ నియంత్రణ పాటిస్తాం

- సీఎం ఆదేశాలను శిరసా వహిస్తాం
- బ్లాస్టింగ్‌లపై స్పష్టం చేసిన క్వారీ యాజమానులు

మేడికొండూరు, జనవరి 5: బ్లాస్టింగ్‌లకు సంబంధించి స్వీయ నియంత్రణ పాటిస్తామని, ముఖ్యమంత్రి ఆదేశాలను శిరసా క్వారీ యాజమానుల సంఘం జిల్లా అధ్యక్షుడు లావు వీరయ్య తెలిపారు. శుక్రవారం పేరేచర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్వారీల, క్రషర్ల నుంచి దుమ్ము, ధూళి రాకుండా స్వీయ నియంత్రణ పాటిస్తామన్నారు. పేరేచర్ల ప్రాంతంలోని 94 హెక్టార్ల క్వారీలకు సంబంధించి ప్రభుత్వ అనుమతులతో పాటు పర్యావరణ అనుమతులు కూడా పొందామన్నారు. క్వారీ యాజమానులు ఇటీవల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అనేక జాగ్రత్తలు తీసుకుంటున్నారని తెలిపారు. బ్లాస్టింగ్‌లు కూడా క్రమపద్ధతిలో నిబంధనలకు అనుగుణంగా చేస్తున్నామని తెలిపారు. ప్రతి క్వారీలో మైన్స్ సేఫ్టీ మేనేజర్లు పర్యవేక్షణలో బ్లాస్టింగ్‌లు నిర్వహిస్తున్నామన్నారు. క్వారీ పరిసరాల్లో సుమారు 6వేల మొక్కలు నాటేందుకు చర్యలు చేపట్టామని చెప్పారు. క్వారీల క్రషర్ల పరిసర ప్రాంతంలోని రహదారులపై నిత్యం నీటిని వెదజల్లే విధానం కొనసాగిస్తామన్నారు. దీంతో దుమ్ము బయటకు వచ్చే అవకాశం ఉండదని చెప్పారు. ఇక్కడ తయారయ్యే మెటల్‌లో 80 శాతం ప్రభుత్వ పనులకు ఉపయోగిస్తున్నందునే బిల్లులు చెల్లింపు సమయంలోనే ట్యాక్స్ ప్రభుత్వానికి జమ అవుతుందన్నారు. క్వారీలలో కార్మికుల భద్రతకు అనేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. క్వారీలపై ఆధారపడి ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మంది కార్మికులు జీవనోపాధి పొందుతున్నారన్నారు. ఈ సమావేశంలో సంఘం కోశాధికారి ద్రాక్షారం రవికుమార్, నాయకులు పాములపాటి వంద్రయ్య, కర్లపూడి రామకృష్ణ, నూతి నాగేశ్వరరావు, బండలపాటి ఇంద్ర పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న క్వారీ యాజమానుల సంఘ నాయకులు

కార్పొరేషన్ హెల్ప్ లైన్

అదనపు కమిషనర్(రెవెన్యూ, ఎడ్యుకేషన్)	9849908386	ఎంహెచ్‌వో -2(పశ్చిమ)-	9177001865
డిప్యూటీ కమిషనర్(శానిటేషన్, ఉపాసెల్)	9849908364	బయాలజిస్ట్ -	9849908366
సూపరింటెండెంట్ ఇంజనీర్	9849908400	మేనేజర్ -	9849908374
సిటీ ప్లానర్	9959666914	ఫిర్యాదుల విభాగం -	
ఎంహెచ్‌వో-1(తూర్పు)	9849908398		0863 - 2345103

సంక్షిప్తం

ఆర్ఎస్ఐ సూర్యనారాయణకు ఉద్యోగోన్నతి


అర్బన్ ఎస్పీ విజయరావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సూర్యనారాయణ

గుంటూరు, జనవరి 5: ఆర్ఎస్ఐ సూర్యనారాయణకు ఆర్ఐగా ఉద్యోగోన్నతి లభించింది. ఆయన్ను హైదరాబాద్‌లోని ఆక్టోపస్‌కు బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. 2009 బ్యాచ్‌కు చెందిన ఆర్ఎస్ఐ డి.సూర్యనారాయణ రెండున్నరేళ్ళపాటు హోంగార్డ్స్ ఆర్ఎస్ఐగా విధులు నిర్వహించారు. ఏడాది పాటు వెస్ట్ ట్రాఫిక్ ఆర్ఎస్ఐగా, తదుపని మూడేళ్ళ పాటు ఈస్ట్ ట్రాఫిక్ ఆర్ఎస్ఐగా విధులు నిర్వహించారు. ప్రస్తుతం ఆయన ఈస్ట్ ట్రాఫిక్‌లో పని చేస్తున్నారు. శుక్రవారం అర్బన్ ఎస్పీ విజయరావును మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి రిలీవ్ అయ్యా రు. అలాగే ఆర్ఎస్ఐ చంద్రశేఖర్‌కు కూడా ఆర్ఐగా ఉద్యోగోన్నతి లభించింది. ఆయన్ను గుంటూరు అర్బన్‌కు నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు.

మిర్చి ఎగుమతులకు ప్రోత్సాహం -యార్డు చైర్మన్ మన్నవ


సమావేశంలో ప్రసంగిస్తున్న మన్నవ

గుంటూరు, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): మిర్చి ఎగుమతులకు అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని మిర్చియార్డు చైర్మన్ మన్నవ సుబ్బారావు తెలిపారు. శుక్రవారం యార్డులో స్పైసెస్ బోర్డు మిర్చి రైతులకు నాణ్యతపై ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాన్ని, ఆన్‌లైన్ వాణిజ్య వేదికను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో ఉత్పత్తి అవుతోన్న మొత్తం మిర్చిలో 20 శాతం పైగా రాష్ట్రంలోనే పండుతోందన్నారు. రైతులే స్వయంగా మిర్చిని గ్రేడింగ్ చేసి తీసుకొస్తే మంచి ధర లభిస్తుందన్నారు. రైతులు నాణ్యమైన మిర్చిని పండించేందుకు సేంద్రియ విధానాలను అవలం భించాలన్నారు. స్పైసెస్ బోర్డు అధికారి తంపి మాట్లాడుతూ మిర్చిని దేశంలో గుంటూరు నుంచే ఎక్కువగా ఎగుమతి అవుతోందన్నారు. ఎన్ఆర్‌టీ డైరెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ ఆర్గానిక్ పద్ధతిలో పండించే పంటలకు ఇతర దేశాల్లో మంచి ఆదరణ ఉంటుం దన్నారు. సమావేశంలో జాతీయ మిర్చి ఎగుమతి సంఘం అధ్యక్షుడు వెలగ పూడి సాంబశివరావు, యార్డు కార్యదర్శి ఎన్ శ్రీనివాసరావు, వైస్‌చైర్మన్ కొత్తూరి వెంకట్, డైరెక్టర్లు మన్నవ వెంకటేశ్వర్లు, బాణావత్ రాజీ, జంపని శ్రీనివాసరావు, తాతిరెడ్డి లక్ష్మారెడ్డి, దర్శి వెంకటేశ్వర్లు, ఎగుమతి వ్యాపారులు పాల్గొన్నారు.

విద్యతో అసమానతలు దూరం

ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వర ప్రసాద్


చెక్కు పంపిణీ చేస్తున్న కలెక్టర్ శశిధర్, కమిషనర్ అనురాధ, మాణిక్య వరప్రసాద్, మద్దాళి గిరి తదితరులు

గుంటూరు (కార్పొరేషన్), జనవరి 5 : విద్యతోనే ఆర్థిక, సామాజిక అసమానతలు తొలగుతాయని ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వర ప్రసాద్ తెలిపారు. శుక్రవారం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నాలుగో వార్డు ఆర్య వైశ్య కళ్యాణ మండపం, 17వ వార్డు చుట్టుగుంట పోలేరమ్మ గుడి, 57వ వార్డు బొడ్డురాయి సెంటర్ గోరంట్ల వద్ద జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా అనురాధ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ విద్య ద్వారా సమ సమాజ నిర్మాణం జరగాలన్నదే భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయమన్నారు. మానవళి మనుగడకు దిక్సూచి విద్య అని పేర్కొన్నారు. కలెక్టర్ శశిధర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను ఉత్తమ పాఠశాలలుగా తీర్చిదిద్దేందుకు జిల్లా యంత్రాంగ కృషి చేస్తుందని తెలిపారు. మద్దాళి గిరి మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయలను ప్రభుత్వం కల్పిస్తోందని చెప్పారు. ఈ సందర్భంగా మహిళలు వేసిన ముగ్గులను, వైద్య శిబిరాన్ని, ఆధార్ కేంద్రాన్ని పరిశీలించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. గర్భిణులకు సీమంతం నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ అధ్యక్షుడు హిదాయత్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దాసరి మాస్టరు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వల్లూరివారితోట జన్మభూమిలో రసాభాస

- మోదీ బొమ్మ పెట్టాలని బీజేపీ కార్యకర్తల హడావుడి
- ప్రత్యేక హోదా సంగతి తేల్చాలన్న టీడీపీ నాయకులు

గుంటూరు నగరంలోని వల్లూరివారితోటలో జరిగిన జన్మభూమి- మా ఊరు సభ రసాభాసగా మారింది. బీజేపీ నాయకులు సభను అడ్డుకున్నారు. సభలో ప్రధాన మంత్రి మోదీ బొమ్మను పెట్టాలని, ఫ్లెక్సీలపై మోదీ బొమ్మలు ఏర్పాటు చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. దీంతో టీడీపీ నాయకుడు మహంకాళి నరసింహారావు నాయకత్వంలో కార్యకర్తలు బీజేపీ నాయకులను అడ్డుకున్నారు. ప్రత్యేక హోదా సంగతి చెప్పాలని ఎదురు తిరిగారు. దీంతో రెండు వర్గాల మధ్య వాదోపవాదనలు జరిగి సభలో గందరగోళం నెలకొంది. ఈసందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ నగరానికి యూజీడీ కింద రూ.903 కోట్లు, పెన్షన్‌లు, హౌసింగ్ ప్రాజెక్టులు ప్రధాని మోదీ మంజూరు చేశారని, అయితే ఆయన ఫొటోను జన్మభూమి సభలో ఏర్పాటు చేయకపోవడం బాధాకరమని ఆరోపించారు. ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాల రెడ్డి జోక్యం చేసుకొని ఇకపై ఫ్లెక్సీలపై మోదీ బొమ్మను కూడా ప్రచురిస్తామని తెలిపారు. దీంతో వివాదం సద్దుమణిగింది.

దాడిచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

- గొట్టిపాడు దాడిపై దళిత సంఘాలు డిమాండ్


ధర్నాలో పాల్గొన్న మస్తాన్‌వలి, దళిత నాయకులు

గుంటూరు(పాత గుంటూరు), జనవరి 5 : ప్రత్తిపాడు మండలం గొట్టిపాడు గ్రామంలోని దళితులపై నూతన సంవత్సరం రోజున దాడి చేసిన అగ్రవర్ణాలకు చెందిన నిందితులను కఠినంగా శిక్షించాలని దళిత సంఘాలు నాయకులు డిమాండ్ చేశారు. శుక్ర వారం కలెక్టరేట్ ఎదురుగా దళిత సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. పలు ప్రజా సంఘాలు, రాజకీయ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే షేక్ మస్తాన్‌వలి మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంలో దళితులపై దాడులు విపరీతంగా పెరిగినట్లు పేర్కొన్నారు. అందుకు నిదర్శనం గొట్టిపాడు ఘటనే అన్నారు. జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉండి, అదే నియోజకవర్గానికి చెందిన ఎమ్యెల్యే దళితుడై ఉండి నిందితులపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం బాధా కరమన్నారు. భాధితులను పరామర్శించడాని కూడా దళిత నాయకులు గ్రామంలోకి వెళ్లడానికి పోలీసులు అనుమతి ఇవ్వకపోవడం దారు ణమన్నారు. తక్షణమే నిందితులను అరెస్ట్ చేయాలని కోరారు. దళిత బహుజన ఫ్రంట్ ప్రధాన కార్యదర్శి మేళం భాగ్యారావు మాట్లాడుతూ రాజధాని జిల్లా కేంద్రంలో దళితులపై అగ్రవర్ణాలు మూకుమ్మడిగా దాడిచేస్తే ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం అన్యాయమన్నారు. దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలన్నారు. నిందితులను అరెస్టుచేయకుంటే జిల్లా బంద్‌కు పిలుపునిస్తామన్నారు. కార్యక్రమంలో పాగళ్ళ ప్రకాశ్, కృష్ణమోహన్, జొన్నలగడ్డ శ్రీకాంత్, వరప్రసాద్ యాదవ్, న్యాయవాధి శాంతకుమార్, అరుణ, షేక్ ఖాజావలీ, చంద్రశేఖర్, కె వెంకటేశ్వర్లు, రాజశేఖర్ పాల్గొన్నారు.

నగరంలో నేడు

- ఉదయం 6.30 బీఆర్ స్టేడియంలో పెయిన్ ఫ్రీ లైఫ్‌పై అవగాహన కార్యక్రమం
- 9.30కు లక్ష్మీపురం శ్రీత్యాగరాజ కళా వేదికపై త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు ప్రారంభం.
- 10కి రింగ్ రోడ్డులోని బొమ్మిడాల కళ్యాణ మండపంలో చేనేత వస్త్ర ప్రదర్శన
- ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వార్షికోత్సవంలో పాల్గొంటున్న సినీ రచయిత జొన్నవిత్తుల.
- వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో అజో విభో కందాళం ఫౌండేషన్, సంస్కృతి ఆధ్వర్యంలో డాక్టర్ వేదగిరి రాంబాబు సాహిత్య కృషి సమాలోచన సదస్సు, సాయంత్రం నాటిక పోటీలు
- రాత్రి 7 గంటలకు బృందావన్ గార్డెన్స్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నాగార్జున సాంస్కృతి కేంద్రం ఆధ్వర్యంలో జలతరంగిణి కచేరీ

రేపు విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల పోరుబాట



మాట్లాడుతున్న జాన్‌కుమార్

గుంటూరు(పాతగుంటూరు), జనవరి 5: విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు వివక్షకు గురవుతున్నారని, నైపుణ్యం లేని మున్సిపల్ కార్మికుడికన్నా నైపుణ్యం కలిగిన కాంట్రాక్ట్ విద్యుత్ కార్మికుడి జీతం తక్కువని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల ఐక్యవేదిక చైర్మన్ ఎస్ జాన్‌కుమార్ అన్నారు. పాతగుంటూరులోని సీఐటీయూ కార్యాలయంలో శుక్రవారం జరిగిన విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల ఐక్య వేదికలో జాన్ బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికులను సంస్థలో విలీనం చేసి టైమ్ స్కేలు ఇచ్చిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో అలా చేయడానికి కనీసం చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఈ నేపథ్యంలో ఈనెల 7న సమ్మె చేయాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. 9న రాష్ట్ర ఐక్యవేదిక ఆధ్వర్యంలో మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నిరసనలు, 20 నుంచి కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి షేక్ ఖాసింపీరా, కో కన్వీనర్‌లు కె సురేష్‌బాబు, జల్లెడ రాజశేఖర్ పాల్గొన్నారు.

మిల్లులో కార్మికుల భాగస్వామ్యంపై స్పష్టత ఇవ్వాలి

- జూట్‌మిల్లు పరిరక్షణ సమితి అధ్యక్షుడు అప్పిరెడ్డి


మంత్రి పితానితో చర్చిస్తున్న అప్పిరెడ్డి, లక్ష్మణరావు తదితరులు

గుంటూరు, జనవరి 5: భజరంగ్ జూట్‌మిల్లులో కార్మికులకు సంబంధించిన 40 శాతం వాటా ఉందో లేదో ప్రకటనలతో కాదని లిఖితపూర్వకంగా ప్రభుత్వం స్పష్టం చేయాలని పరిరక్షణ సమితి అధ్యక్షు డు లేళ్ళ అప్పిరెడ్డి డిమాండ్ చేశారు. పరిరక్షణ సమితి నాయకులతో కలిసి ఆయన శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లా కొమ్ముచిక్కాల గ్రామంలో కార్మికశాఖ మంత్రి పితాని సత్యనారాయణ సమక్షంలో మిల్లు యాజమాన్యం, కార్మికశాఖ అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పిరెడ్డి మాట్లాడుతూ దశబ్దాలపైబడి వేలాది మంది కార్మిక కుటుంబాలు జూట్‌మిల్లును నమ్ముకొని జీవనోపాదిని పొందుతున్నాయన్నారు. బీఐఎఫ్ఆర్ ఒప్పందం ప్రకారం ప్రస్తుత యాజమాన్యం మిల్లును నడిపేందుకు 40శాతం, 60 శాతం వాటాతో కుదుర్చుక్కు ఒప్పందంపై స్పష్టత ఇవ్వాలన్నారు. అసలు మిల్లులో కార్మికుల వాటాపై ఎందుకు తేల్చటం లేదని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ నవ్యాంధ్ర రాజధాని అమరావతి ఏర్పడిన తరువాత పరిశ్రమలు మూతపడటం మరింత పెరిగాయన్నారు. అందుకు నిలువెత్తు నిదర్శనం జూట్ మిల్లేనన్నారు. జూట్‌మిల్లు అక్రమ లాకౌట్‌పై యాజమాన్యంపై తాము ఆధారాలతో సహాయ చూపినా చర్య లు తీసుకోవటంలో ప్రభుత్వం తాత్సారం చేయటం విచారకరమన్నారు. దీనిపై మంత్రి పితాని స్పందిస్తూ నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారం త్వరలోనే అధికారులతో చర్చించి ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకుంటామని చెప్పినట్లు అప్పిరెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏసీఎల్ సూర్యప్రకాష్‌రావు, జేసీఎల్ లక్ష్మీనారాయణ, యాజమాన్యం బ్రిజ్ గోపాల్ లునాని, కార్మిక సంఘాల నాయకులు సుబ్బారావు, పాండు, సాంబ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

14, 15 తేదీల్లో పౌరాణిక నాటక ప్రదర్శన

గుంటూరు(సాంస్కృతికం) జనవరి 5 : స్థానిక అమరావతి రోడ్డు అన్నదాన సమాజం ఆడిటోరియంలో భారతి సాంస్కృతిక సంగీత కళావేదిక ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల సందర్భంగా ఈ నెల 14, 15ల్లో పౌరాణిక నాటక ప్రదర్శన ఉంటుందని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మిరియాల ప్రసాదరావు తెలిపారు. 14న సత్యహరిశ్చంద్ర పూర్తి నాటకం, 15న శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మం గారి చరిత్ర పూర్తి నాటకం ప్రదర్శిస్తారని తెలిపారు.

ప్రభుత్వానికి ఉపయోగపడితేనే చదువుకు సార్థకం

ఎమ్మెల్యే మోదుగుల



ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎమ్మెల్యే మోదుగుల, వేదికపై కమిషనర్ అనురాధ, కృష్ణచైతన్య తదితరులు

గుంటూరు(కార్పొరేషన్), జనవరి 5: ప్రభుత్వానికి, కుటుంబానికి ఉపయోగపడినప్పుడే చదువు సార్థకమవుతుందని పశ్చిమ ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాలరెడ్డి అన్నారు. పశ్చిమ నియోజకవర్గంలోని 15, 23, 45 వార్డుల్లో శుక్రవారం జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఉపాధ్యాయులు క్రమశిక్షణతో మెలిగితేనే విద్యార్థులకు క్రమశిక్షణ అలవడుతుందన్నారు. అందుకే బయోమెట్రిక్ హాజరు విధానాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా ఉపాధ్యాయులకు 43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చిందన్నారు. కమిషనర్ అనురాధ మాట్లాడుతూ మహిళలు విద్యావంతులైతే అందరినీ ప్రగతి పథంలో నడపగలదన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో నగరం మంచి ర్యాంకు సాధించడానికి అందరూ తమ వంతు సహకారం అందించాలని సూచించారు. పశ్చిమ నియోజకవర్గ జన్మభూమి ప్రత్యేకాధికారి కృష్ణచైతన్య మాట్లాడుతూ గతంతో పోలిస్తే ప్రస్తుతం జరుగుతున్న జన్మభూమి భిన్నమైందన్నారు. పెన్షన్లు రాని వారు కౌంటర్లలో తెలియజేస్తే పరిశీలించి మంజూరు చేస్తామన్నారు. మార్కెట్ యార్డు చైర్మన్ మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ శుక్రవారం జన్మభూమి కార్యక్రమంలో శుక్రవారం విద్య, వికాసం అంశానికి ప్రాధాన్యత ఇచ్చినట్టు తెలిపారు. అనంతరం నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు, లబ్ధిదారులకు చంద్రన్న బీమా పాలసీలు అందజేశారు. తొలుత పశ్చిమ ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాలరెడ్డి జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో నోడల్ అధికారులు ఎస్ఈ డి మరియన్న, డీసీ ఎం యేసుదాసు, సీపీ చక్రపాణి, సీఎస్‌వో చిట్టిబాబు, నగరపాలక సంస్థ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

గుంటూరు, జనవరి 5: కన్నావారితోటలో శుక్రవారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మోదుగుల, నగరపాలక సంస్థ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త సవరం రోహిత్, పార్టీ నాయకులు ఊరుబండి శ్రీకాంత్ తదితరులు 23వ డివిజన్‌లో ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, పారిశుధ్య సమస్యలను పరిష్కరించాలని కోరారు. నాగరాజు, దొంతా సురేష్, నాగ, పర్వీన్‌బేగం, షకీరా, పూర్ణ, రమేష్, సాంబయ్య పలువురు నాయకులున్నారు. అలాగే యూత్ కాంగ్రెస్ నగర వర్కింగ్ ప్రెసిడెంట్ గంటా కిరణ్ ఆధ్వర్యంలో డివిజన్‌లో సమస్యలపై ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాల్‌రెడ్డికి మరో వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సందీప్, బత్తుల విజయ్‌ప్రకాష్, సింగం రమేష్, బాలకృష్ణ, రాజా, బాబు, బాజి, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఐజీ గోపాలరావు, సముద్రాల

గుంటూరు, జనవరి 5: సముద్రాల స్టూడెంట్స్ ఫర్ పూర్ పీపుల్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను డీఐజీ కేవీవీ గోపాలరావు శుక్రవారం ఆవిష్కరించారు. ఐజీ బంగ్లాలో జరిగిన కార్యక్రమంలో డీఐజీ గోపాలరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మానవతా విలువలతో కలిసి జీవించాలని తెలిపారు. సముద్రాల చినకోటేశ్వరరావు మాట్లాడుతూ అందరూ మానవసేవే మాధవ సేవ స్ఫూర్తితో మెలగాలన్నారు. కమిటీ సభ్యులు ప్రభాకరరెడ్డి, శ్రీమన్నారాయణ చౌదరి, సువర్ణరాజు, చిలకా డెవిడ్ పాల్గొన్నారు.

చినపలకలూరులో జన్మభూమి



సీమంతం కార్యక్రమంలో పాల్గొన్న లక్ష్మీకుమారి

గుంటూరు, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : గుంటూరు రూరల్ మండలం చినపలకలూరులో శుక్రవారం జన్మభూమి కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో మండలాధ్యక్షురాలు తోట లక్ష్మీకుమారి, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, మండల రూరల్ అధ్యక్షుడు వేణుగోపాలరావు, మిర్చి యార్డు డైరెక్టర్ పసుపులేటి శ్రీనివాసరావు, సర్పంచ్ వసంతరావు, నాగరాజు పాల్గొన్నారు. గర్భిణులకు సామూహిక సీమంతం కార్యక్రమం నిర్వహించారు.

జాతీయ తైక్వాండో పోటీలకు జిల్లా క్రీడాకారులు



పోటీలకు ఎంపికైన క్రీడాకారులతో శ్రీనివాసరావు, చైతన్యకుమార్

గుంటూరు(క్రీడలు), జనవరి 5: కలకత్తాలో ఈ నెల 8, 9, 10 తేదీల్లో జరిగే 37వ ఆహ్వాన తైక్వాండో పోటీలకు ఎంపికైన క్రీడాకారుల వివరాలను ఏపీ తైక్వాండో అకాడమీ కార్యదర్శి శ్రీచైతన్య కుమార్ శుక్రవారం వెల్లడించారు. పోటీలకు జిల్లా నుంచి 30 మంది క్రీడాకారులు ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన వారిలో ఎస్ వెంకటసాయి పవన్, ఎల్ మంజునాథరెడ్డి, మస్తాన్‌రావు, ఎస్ ఆర్య, ఎస్ సాయి నరహరి, రుక్మతేజ, కె అనూష, రాణి, జీ సాయినాగజీవని, నవ్యభారతి, కె జాగృతి, లక్ష్మీ అజయ్, లక్ష్మి విజయ్, ఎంఎల్ శ్రీకాంతరెడ్డి, పి మనోహర్, టి వెంకట దుర్గ గోపాల్, సాహిత్య, అన్వేష్, చరణ్, పివి సూర్యప్రభాత్, ఎ అభిషేక్, పి వెంకట్ తరుణ్, పిఎస్ గౌతమ్, కనిష్కకుమార్, మెహ్రా సుల్తాన్, పి శ్రీకర్ కుమార్, అరుణ ఉన్నట్లు తెలిపారు.

'ప్రజల్ని మోసగించేందుకే జన్మభూమి సభలు'



సమావేశంలో మాట్లాడుతున్న రావి వెంకటరమణ, రోశయ్య తదితరులు

గుంటూరు: ప్రజల్ని మరోసారి మోసపుమాటలతో వంచించేందుకే తెలుగుదేశం ప్రభుత్వం జన్మభూమి సభలు నిర్వహిస్తోందని వైసీపీ గుంటూరు లోక్‌సభ నియోజకవర్గం పార్టీ అధ్యక్షుడు రావి వెంకటరమణ విమర్శించారు. అరండల్‌పేటలోని ఆ పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత నాలుగేళ్ళుగా సిఎం చంద్రబాబు నరకాసురుడిగా ప్రజలకు నరకాన్ని చూపుతున్నారని ధ్వజమెత్తారు. గత నాలుగేళ్ళలో జన్మభూమి సభల్లో పూర్తిచేసిన పనులు, ప్రస్తుత సభల్లో ఇస్తోన్న హామీలపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిలారి వెంకటరోశయ్య మాట్లాడుతూ నాలుగు రోజులుగా జరుగుతోన్న జన్మభూమి సభల్లో రేషన్ కార్డులు, పెన్షన్‌లు, ఇళ్ళు నిర్మాణాలకు సంబంధించి జిల్లాలోనే 70వేలకు పైగా దరఖాస్తులు అందాయన్నారు. దీన్ని బట్టే ప్రభుత్వ పనితీరు తేటతెల్లమవుతోందని విమర్శించారు. ఇప్పటికైనా మోసపూరిత మాటలు మాని ప్రజాపయోగపనులు చేయాలని, లేకుంటే టీడీపీకి చావుదెబ్బతప్పదని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో వైసీపీ నాయకులు మందపాటి శేషగిరిరావు, కిషోర్, జిలాని, బండారు సాయిబాబు, వంశీ, రామకృష్ణారెడ్డి, ప్రేమ్‌కుమార్ తదితరులున్నారు.

ఎన్ఎస్ఎస్ విద్యార్థినుల అవగాహన శిబిరం



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థినులు

గుంటూరు, జనవరి 5: గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థినులు జన్మభూమి- మనఊరు కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ ఫాతిమారాణి ఆధ్వర్యంలో క్యాంపును నిర్వహించారు. సంక్షేమం, ఆరోగ్యం, స్వచ్ఛ భారత్, విద్య తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

రేపు రెటినోపతి వైద్యశిబిరం

గుంటూరు (మెడికల్) జనవరి 5: ఎస్‌హెచ్‌వో హైపర్‌టెన్షన్, డయాబెటిస్ క్లబ్ ఆధ్వర్యంలో బ్రాడీపేట 2/1లోని సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ కార్యాలయంలో ఆదివారం ఉదయం రెటినోపతి ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు డాక్టర్ టీ సేవకుమార్ తెలిపారు. ఆదివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే శిబిరంలో నేత్ర వైద్య శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ పేరం కోటేశ్వరరావు వైద్య పరీక్షలు నిర్వహిస్తారని వివరించారు.

9న హనుమాన్ చాలీసా పారాయణం

గుంటూరు(సాంస్కృతికం) జనవరి 5 : బృందావన్ గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఈ నెల 9న ఉదయం 9 నుంచి రాత్రి 9 గంటల వరకు సామూహిక హనుమాన్‌చాలీసా పారాయణం జరుగుతుందని భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ అధ్యక్షుడు బొల్లేపల్లి సత్యనారాయణ తెలిపారు. ఆలయ కమిటీ, భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ ఎలైట్ సర్కిల్, సాహితీ సమాఖ్య, హనుమాన్ చాలీసా పారాయణ సంఘం తాడికొండ, తుళ్లూరు పంచముఖ ఆంజేయ స్వామి ఆలయ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో పారాయణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పీఠాధిపతులు, మఠాధిపతులు, వేద పండితులు పాల్గొంటారన్నారు. పాల్గొనదల్చిన వారు జూపిటర్ ప్రసాదరావు, 9885 057678లో సంప్రదించాలని కోరారు.

ట్రాన్స్‌కో ఫోన్ నెంబర్లు

ప్రాంతాలు	- ఏఈ -	కార్యాలయం
బ్రాడీపేట	9440812287	- 2221760
గుజ్జనగుండ్ల	9440812288	- 2231151
కృష్ణనగర్	9440812291	- 2256506
గోరంట్ల	9440812290	- 2331200
వికాస్‌నగర్	8330938792	- 2221151
నగరంపాలెం	9440812289	- 2235447
చుట్టుగుంట	7382623147	- 2254065
నల్లచెరువు	9440812283	- 2324708

రక్త నిధి కేంద్రాలు

ప్రభుత్వాస్పత్రి	: 98854 98345
ఇండియన్ రెడ్‌క్రాస్	: 0863 2215656
ఎన్టీఆర్ ట్రస్ట్	: 2338444, 2339444
నీడ్స్ బ్లడ్ బ్యాంక్	: 92464 48899
లయన్స్ విజన్	: 98859 09188
సెయింట్ జోసఫ్స్	: 2322700
పద్మావతి హాస్పిటల్	: 93941 10333

రైల్వే సమాచారం

- ఎంక్వైరీ : 139
  టోల్‌ఫ్రీ- (లాండ్‌లైన్ నుంచి మాత్రమే) :0863-2268959

ఫైర్ స్టేషన్

- పశ్చిమ:
  వినయ్‌కుమార్(ఎస్ఐ) - 9963731643
  తూర్పు:
  రామకృష్ణ (ఎస్ఐ) - 9963731857

క్లిక్.. పోస్ట్
Click.. Post

మీ దృష్టికి వచ్చిన, మీ ప్రాంతంలోని సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్యకు సంబంధించి క్లుప్తంగా వివరాలు, పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి. నెంబర్ : 9985411212

అధ్వానంగా.. ముస్లీ బజారు





ముస్లీ బజారు ప్రభుత్వ ఉర్దూ పాఠశాల వద్ద పరిసరాలు అధ్వానంగా ఉన్నాయి. కాల్వలను సక్రమంగా శుభ్రం చేయడంలేదు. దీంతో కాల్వలు చెత్తతో నిండి ఉంటున్నాయి. రోడ్లు చెత్తాచెదారాలతో అపరిశుభ్రంగా ఉంది. మ్యాన్ హోల్స్ పగిలిపోయి ఉన్నా ఎవరూ పట్టించుకోవడంలేదు.
(ఆర్ నజీరుద్దీన్)

రేపల్లె పోలీసు స్టేషన్లో యువకుడి ఆత్మహత్య

రేపల్లె, జనవరి 5: పోలీసులు నచ్చజెప్పడంతో ప్రేమించి పెళ్లి చేసుకున్న బాలిక తల్లిదండ్రులతో ఇంటికి వెళ్లిపోవడంతో తన కుటుంబసభ్యులను పోలీసులు ఏమైనా చేస్తారేమోనని భయపడిన ఓ యువకుడు గురువారం అర్ధరాత్రి రేపల్లె పట్టణ పోలీసుస్టేషన్‌లో ఆత్మహత్య చేసుకున్నాడు. ఇందుకు సంబంధించి బాపట్ల డీఎస్పీ గంగాధర్ తెలిపిన సమాచారం ప్రకారం.. గుడ్డికాయలంకకు చెందిన యరగళ్ళ శ్రీనివాసరావు(21) పట్టణంలోని 16వ వార్డుకు చెందిన బాలికను ప్రేమించాడు. పెద్దలను ఎదిరించి గత డిసెంబరు 30న పెళ్లి చేసుకున్నాడు. బాలిక తల్లిదండ్రులు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పట్టణ సీఐ పెంచలరెడ్డి ఇరువర్గాల పెద్దలను జనవరి 3న పిలిపించి బాలికను ఆమె తల్లిదండ్రులకు అప్పగించారు. శ్రీనివాసరావు భయపడి పోలీసు స్టేషనుకు రాలేదు. గురువారం సాయంత్రం గ్రామపెద్దలను తీసుకుని పోలీసుస్టేషన్‌కు వచ్చాడు. సీఐ, ఎస్ఐలు లేకపోవడంతో సెంట్రీ వారికి చెప్పాడు. అయితే పోలీసులు తనను, తల్లిదండ్రులను ఇబ్బంది పెడతారేమోనని శ్రీనివాసరావు భయపడ్డాడు. బాత్రూమ్ వస్తున్నదంటూ స్టేషన్ ఆవరణలోని బాత్రూమ్‌కు వెళ్ళాడు. ఎంతసేపటికీ రాకపోవడంతో బంధువులు బయటకు వెళ్లాడేమోనని పరిసర ప్రాంతాలు పరిశీలించారు. ఎక్కడా కనపడకపోవటంతో స్టేషన్ ఆవరణలోని బాత్రూమ్‌లో పరిశీలించగా తాడుతో ఉరి వేసుకుని కొనఊపిరితో ఉన్నాడు. బంధువులు, పోలీసుల సహాయంతో వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడికి తల్లి, తండ్రి, అన్న, చెల్లెలు ఉన్నారు. రూరల్ ఎస్పీ అప్పలనాయుడు, తెనాలి ఆర్డీవో నరసింహ లు సంఘటనా స్థలాన్ని పరిశీలించి పంచనామా నిర్వహించారు. సోదరుడు యరగళ్ళ గోపీకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ గంగాధర్ తెలిపారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ప్రభుత్వ వైద్యశాలకు వచ్చి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

సమాజంలో బ్యాంకింగ్ పాత్ర కీలకం

కలెక్టర్ కోన శశిధర్

గుంటూరు(పాతగుంటూరు), జనవరి 5: బ్యాంకింగ్ వ్యవస్థ సమాజంలో కీలక పాత్ర పోషిస్తుందని కలెక్టర్ కోన శశిధర్ తెలిపారు. కృష్ణనగర్‌లోని ఆధునికీకరించిన చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు శాఖను శుక్రవారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలంతో పాటు ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రతి బ్యాంక్ డిజిటల్ ట్రాన్స్‌ట్రాక్‌పై అడుగులు వేయాల్సిన అవసరం ఉందన్నారు. బ్యాంక్ చైర్మన్ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ గుంటూరు, ఉభయ గోదావరి జిల్లాల్లో నిర్వహిస్తున్న చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు 204 శాఖలు ఉన్నాయన్నారు. అనంతరం బ్యాంక్ ఆవరణలో కలెక్టర్ మొక్కను నాటారు. కార్యక్రమంలో జీఎం ఫణికుమార్, ఆర్ఎం శ్రీబాలాజీ, బ్రాంచ్ మేనేజర్ ఆనందకుమార్ పాల్గొన్నారు.



చైతన్య గోదావరి బ్యాంక్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ శశిధర్



స్వచ్ఛ వాహనాన్ని ప్రారంభించిన కలెక్టర్

గుంటూరు(కార్పొరేషన్), జనవరి 5: స్వచ్ఛ సర్వేక్షన్‌పై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్, నగరపాలక సంస్థ ప్రత్యేకాధికారి కోన శశిధర్ తెలిపారు. శుక్రవారం కార్పొరేషన్‌లో స్వచ్ఛ సర్వేక్షన్-2018పై ప్రజలను చైతన్య పరిచేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశుభ్రతకు నగర ప్రజలు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ చల్లా అనురాధ, డిప్యూటీ కమిషనర్ ఏసుదాసు, ఇన్‌చార్జ్ ఎంహెచ్‌వో శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణదేవరాయనగర్‌లో వ్యక్తి ఆత్మహత్య

గుంటూరు, జనవరి 5: తురకపాలెంరోడ్డులోని శ్రీకృష్ణదేవరాయనగర్‌లో పురుగుమందు తాగి రాజేష్(40) శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పురుగు మందు తాగడంతో వెంటనే జీజీహెచ్‌కు తరలించారు. అయితే అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. భార్యాభర్తల మధ్య వివాదమే ఆత్మహత్యకు కారణమని పోలీసులు భావిస్తున్నారు.

డేటా ఎంట్రీ పేరుతో మోసం

డేటా ఎంట్రీ పేరుతో మోసం చేస్తున్నారని శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు అరండల్‌పేటలో దవళేశ్వరానికి చెందిన నల్లపిల్లి రాజుపై కేసు నమోదైంది. రాజు అనే వ్యక్తి అరండల్‌పేట 4/2లో కార్యాలయంలో డేటా ఎంట్రీ ఉందని ఓ పత్రికలో ప్రకటన ఇచ్చాడు. దీంతో చంద్రమౌళినగర్ 5వ లైనుకు చెందిన ఫ్రీలాన్స్ ప్రోగ్రామర్ శీలం శ్రీనివాసరావు వెళ్ళాడు. రూ.650 అకౌంట్‌లో జమ చేయాలని చెప్పడంతో శ్రీనివాసరావు అరండల్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సరిగా చూడని కొడుకుపై కేసు నమోదు

తనను సరిగా చూడకుండా కుమారుడు వేధిస్తున్నాడని వెంగళరావునగర్ 5వ లైన్‌కు చెందిన చౌడగిరి సుబ్బారావు (76) అరండల్‌పేటలో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కుమారుడు శోభన్‌బాబుపై అరండల్‌పేట పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విశ్రాంత డీఎస్పీ మృతికి సంతాపం



జగదీశ్వరరెడ్డి

గుంటూరు, జనవరి 5: క్యాన్సర్ వ్యాధితో హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న వి శ్రాంత డీఎస్పీ జగదీశ్వర రెడ్డి(59) మృతికి శుక్రవారం పలువురు నివాళులర్పించారు. హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న ఆయన గురువారం మృతి చెందగా గుంటూరులో అంత్యక్రియలు జరిగాయి. 1989లో ఎస్ఐగా పోలీసుశాఖలో చేరారు. ఆయన ఈ ఏడాది ఏప్రిల్‌లో ఉద్యోగోన్నతి పొందాల్సి ఉన్నా రెండేళ్ళ క్రితమే స్వచ్ఛంద ఉద్యోగ విరమణ ఇచ్చారు. ఆయనకు కుమారుడు, కుమార్తె ఉన్నారు.

వడ్డెరల అభివృద్ధికి సంక్షేమ పథకాల అమలు

హౌసింగ్‌బోర్డు కాలనీ, జనవరి 5: రాష్ట్రంలో వడ్డెరల అభివృద్ధికి సీఎం చంద్రబాబు పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తున్నారని ఏపీ వడ్డెర పెడరేషన్ చైర్మన్ దేవళ్ల మురళి తెలిపారు. శుక్రవారం హౌసింగ్‌బోర్డు కాలనీ లోని అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం కార్యాలయంలో జయహో వడ్డెర 2018 క్యాలెండర్‌ని మురళి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డెర్ల ను సంచార జాతుల్లో చేర్చే విషయంపై సీఎంతో మాట్లాడేందుకు అపాయింట్‌మెంట్ తీసుకుంటున్నామన్నారు. సమావేశంలో సంఘ అధ్యక్షుడు వల్లెపు నాగేశ్వరరావు, కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మల్లె ఈశ్వరరావు, మహిళా అధ్యక్షురాలు మల్లె విజయ, యువజన అధ్యక్షుడు తన్నీరు సుబ్బారావు పాల్గొన్నారు.

స్వీయ నియంత్రణ పాటిస్తాం

- సీఎం ఆదేశాలను శిరసా వహిస్తాం
- బ్లాస్టింగ్‌లపై స్పష్టం చేసిన క్వారీ యాజమానులు

మేడికొండూరు, జనవరి 5: బ్లాస్టింగ్‌లకు సంబంధించి స్వీయ నియంత్రణ పాటిస్తామని, ముఖ్యమంత్రి ఆదేశాలను శిరసావహిస్తామని క్వారీ యాజమానుల సంఘం జిల్లా అధ్యక్షుడు లావు వీరయ్య తెలిపారు. శుక్రవారం పేరేచర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్వారీల, క్రషర్ల నుంచి దుమ్ము, ధూళి రాకుండా స్వీయ నియంత్రణ పాటిస్తామన్నారు. పేరేచర్ల ప్రాంతంలోని 94 హెక్టార్ల క్వారీలకు సంబంధించి ప్రభుత్వ అనుమతులతో పాటు పర్యావరణ అనుమతులు కూడా పొందామన్నారు. క్వారీ యాజమానులు ఇటీవల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అనేక జాగ్రత్తలు తీసుకుంటున్నారని తెలిపారు. బ్లాస్టింగ్‌లు కూడా క్రమపద్ధతిలో నిబంధనలకు అనుగుణంగా చేస్తున్నామని తెలిపారు. ప్రతి క్వారీలో మైన్స్ సేఫ్టీ మేనేజర్ల పర్యవేక్షణలో బ్లాస్టింగ్‌లు నిర్వహిస్తున్నామన్నారు. క్వారీ పరిసరాల్లో సుమారు 6వేల మొక్కలు నాటేందుకు చర్యలు చేపట్టామని చెప్పారు. క్వారీల క్రషర్ల పరిసర ప్రాంతంలోని రహదారులపై నిత్యం నీటిని వెదజల్లే విధానం కొనసాగిస్తామన్నారు. దీంతో దుమ్ము బయటకు వచ్చే అవకాశం ఉండదని చెప్పారు. ఇక్కడ తయారయ్యే మెటల్‌లో 80 శాతం ప్రభుత్వ పనులకు ఉపయోగిస్తున్నందునే బిల్లులు చెల్లింపు సమయంలోనే ట్యాక్స్ ప్రభుత్వానికి జమ అవుతుందన్నారు. క్వారీలలో కార్మికుల భద్రతకు అనేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. క్వారీలపై ఆధారపడి ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మంది కార్మికులు జీవనోపాధి పొందుతున్నారన్నారు. ఈ సమావేశంలో సంఘం కోశాధికారి ద్రాక్షారం రవికుమార్, నాయకులు పాములపాటి వంద్రయ్య, కర్లపూడి రామకృష్ణ, నూతి నాగేశ్వరరావు, బండలపాటి ఇంద్ర పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న క్వారీ యాజమానుల సంఘం నాయకులు